



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

ఆదివారం | 26 అక్టోబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 5

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, బహుళ పక్షం, కార్తీక మాసం పంచమి రా.12.46 వరకు, జ్యేష్ఠ ఉ.8.20, వర్జ్యం సా.5.03 నుంచి 5.47 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.10 నుంచి 4.57 వరకు

### త్వరలో అయోధ్య రామ మందిరంపై

# జెండా ప్రతిష్ఠ

● పూర్తి స్థాయిలో ఆలయ పనులు పూర్తి ● ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా జెండా ఆవిష్కరించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ● ప్రపంచంలోనే అతిపెద్ద స్కాట్ అండ్ గైడ్ జాంబోరీకి ప్రత్యేక ఆహ్వానం



6 లో

ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యలో రామాలయం నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చింది. మొదటి విడత పనులు పూర్తయిన తర్వాత ట్రస్ట్ నిర్వాహకులు ప్రధాని మోడీ చేతుల మీదుగా బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అయోధ్యలో భక్తులకు దర్శనం కోసం అవకాశం కల్పించారు. అయితే ఇటీవల అయోధ్య నిర్మాణం పూర్తి స్థాయిలో కంప్లీట్ అయింది. ఆలయానికి చివరి మెరుగులు దిద్దుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ సంవత్సరం ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అయోధ్యలోని రామాలయం పైన జెండాను ప్రతిష్టించనున్నట్లు తెలుస్తుంది. ఈ కార్యక్రమం అయోధ్య ఆయలయంలోని బాల రాముని ప్రాణ ప్రతిష్ఠను గుర్తుచేసే వేడుకలో భాగంగా నిర్వహించనున్నారు. దీనిపై నవంబర్ 25న, అయోధ్యలో జరిగే కార్యక్రమానికి సీనియర్ బీజేపీ నాయకులతో పెద్ద సమావేశం నిర్వహించనున్నారు. ఇది పార్టీ కొత్త ప్రచారానికి నాంది కానున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు.

### అభివృద్ధా? ఆటవిక పాలనా?

# ఏది కావాలో తేల్చుకోండి

● బీహార్ ఓటర్లకు అమిత్ షా సూచన ● ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' వ్యతిరేకించిన 'ఇండియా' కూటమి ● చొరబాటుదారులను కాపాడేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ యాత్రలు ● ఎన్ని యాత్రలు ఎవరు చేసినా చొరబాటు దారులను గుర్తించి అరెస్టు చేస్తాం ● ఖగడియా జిల్లాలో హెూంమంత్రి ఎన్నికల ప్రచారం



6 లో

### డీసీసీ అధ్యక్షుల నియామకంపై

# నేషనల్ అబ్జర్వర్లతో వన్ టు వన్ మీటింగ్

● సీఎం ఢిల్లీ పర్యటనలో ఇదే హాట్ టాపిక్ ● సామాజిక వర్గాల పరంగా జాబితా రూపకల్పన ● కింది స్థాయి నుండి సమాచారం తెలుసుకుంటున్న అధిష్టానం

జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షుల నియామకాలపై అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) నాయకత్వంతో తుది రౌండ్ చర్చలు జరపడానికి ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) ఉన్నతాధికారుల బృందం శనివారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు.



2 లో

## భారత ప్రజాస్వామ్యం - ప్రపంచానికి ఆదర్శం

● భారత్‌పై నోబెల్ గ్రహీత మరియా కొరినా మచాడో ప్రశంసలు ● త్వరలో స్వేచ్ఛాయుత వెనిజులాకు మోడీని ఆహ్వానిస్తా ● తప్పక రావాలంటూ ప్రధానికి మచాడో ప్రత్యేక విజ్ఞప్తి!



6 లో

## సరిహద్దుల్లో భారత ఆర్మీ యుద్ధ విన్యాసాలు

● అత్యాధునిక ఆయుధాలతో ఎడారిలో డ్రిల్ ● నోటమ్ జారీ చేసిన పాకిస్థాన్ ● రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్



6 లో

# మహిళా సంక్షేమానికి పెద్దపీట

● ఎన్నో సవాళ్లు ఉన్నా ఆకాశాన్ని చీల్చుకొని అంతరిక్షం వరకు మహిళలు ● ఐసీడీఎస్ సేవలకు ప్రాణం పోసిన దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ● గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లుగా నియమితులైన అభ్యర్థులకు నియామక పత్రాలు ● త్వరలో 14 వేల అంగన్వాడీ టీచర్ల హెల్పర్ల నియామకాన్ని చేపట్టబోతున్నాం ● మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ, సీతక్క పేర్కొన్నారు. త్వరలో 14వేల అంగన్వాడీ టీచర్ల హెల్పర్ల నియామకాన్ని చేపట్టబోతున్నామని స్పష్టం చేశారు. మహిళా శిశు సంక్షేమాన్ని తమ ప్రభుత్వం ప్రాధాన్యతగా ఎంచుకుందని తెలిపారు. ఎన్నో సవాళ్లు ఉన్నా ఆకాశాన్ని చీల్చుకొని అంతరిక్షం వరకు మహిళలు చేరుకుంటున్నారని ఉద్ఘాటించారు. ఐసీడీఎస్ సేవలకు భారతదేశంలో దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ప్రాణం పోశారని పేర్కొన్నారు.



2 లో

### కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో

## మహిళల ఆర్థిక భద్రతకు తోడ్పాటు

● పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమం కోసం రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం కృషి ● మంత్రి దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి



3 లో

### అమరవీరులకు

## అన్యాయం చేశా

● ఉద్యమకారుల కోసం నేను కొట్లాడలేకపోయా ● వారి కుటుంబాలకు బహిరంగ క్షమాపణ చెపుతున్నా ● గన్ పార్క్ వద్ద అమరవీరులకు నివాళులు ● జనం బాట యాత్ర ప్రారంభం ● తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



3 లో

### కన్నుల పండువలా కార్తీక

# దీపోత్సవం

● ప్రతి దేవాలయం దీపాలతో అలకరించాలి ● ఎండోమెంట్ అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశం ● రాష్ట్రంలోని అన్ని ఆలయాల ఈవోలతో వీడియో కాన్ఫరెన్స్

కార్తీక దీపోత్సవాన్ని కన్నుల పండగలా నిర్వహించాలని రాష్ట్రంలోని ప్రతి దేవాలయం దీపాలతో అలకరించాలని ఎండోమెంటు ఉన్నతాధికారులను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. ఈ సంవత్సరం కార్తీక దీపోత్సవం అక్టోబర్ 22 నుండి నవంబర్ 19 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో ఎండోమెంటు ఉన్నతాధికారులు శైలజ రామయ్యర్, హరీష్, డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంటు కమిషనర్లు, ఈవోలతో శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రివ్యూ సమావేశం నిర్వహించారు.



2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### ఫిబ్రవరి 25 నుంచి

## ఇంటర్ పరీక్షలు



● తెలంగాణలో ఇంటర్ పరీక్షల తేదీలు ఖరారు ● ఇంటర్ మొదటి సంవత్సరంలో కూడా ల్యాబ్స్, ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ● ఇంటర్ సిలబస్‌లోనూ మార్పులు ● ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య

వివరాలు-2లో

### ఇంకెంత కాలం

# అణచివేత

● బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు దక్కాలి ● రాజకీయ పార్టీల భిన్నవైఖరి సరికాదు ● పట్టుమని పదిశాతం లేని అగ్రకులాలు ● 10% ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను మేము అడ్డుకోలే ● జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే ● బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్. కృష్ణయ్య

బీసీల సహనాన్ని పరీక్షించవద్దని, రాజ్యాంగబద్ధమైన హక్కుల కోసం ఇక ఉపేక్షించేది లేదని, తెగించి పోరాటం చేస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు.



2 లో

# అభివృద్ధికే పట్టంకట్టాలి

● సెంటిమెంట్ కాదు... ● కేసీఆర్ మాటలు నవీన్ యాదవ్‌కు ఆశీర్వాదాలు ● కిషన్ రెడ్డి డమ్మీ అభ్యర్థిని పెట్టీ బీఆర్ఎస్‌కి ఇండైరెక్ట్‌గా మద్దతు ● జూబ్లీహిల్స్‌లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే.. నవీన్ యాదవ్ భారీ మెజార్టీ ఖాయం ● మంత్రి పొన్నం ప్రభాకర్

మాజీ సీఎం కేసీఆర్ మాటలు నవీన్ యాదవ్ కు ఆశీర్వాదాలు, గత ఎమ్మెల్యే జూబ్లీహిల్స్ ప్రజలకు మాగంటి గోపినాథ్ అంటేనే భయం ఉండేది. ఎన్ని క్రిమినల్ కేసులు పెట్టించారో ప్రజలకు తెలుసు.. విధ్వంసం చేసి ఇల్లు కూలకొట్టిన చరిత్ర వారిది అని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.



2 లో

## తెలంగాణకు భారీ వర్ష సూచన

● తెలంగాణలో ఐదు రోజుల పాటు వర్షాలు ● ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30-40 కి.మీ వేగంతో గాలులు ● నేడు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు



2 లో



"సృజనాత్మకత అనేది అద్భుతమైనదాన్ని కనుగొనడానికి లౌకికతను కుట్టడం."
- బిల్ మోయర్స్



"భవిష్యత్తును అంచనా వేయడానికి ఉత్తమ మార్గం దానిని సృష్టించడం."
- పీటర్ డ్రక్కర్



"మీరు తీరాన్ని కోల్పోయే ధైర్యం లేకపోతే మీరు కొత్త మహాసముద్రాలను కనుగొనలేరు."
- ఆండ్రీ గైడ్

### సజ్జనార్ ఫొటోలతో

# సైబర్ నేరగాళ్ల మోసాలు

- స్పందించొద్దన్న హైదరాబాద్ సీపీ
- నకిలీ వాట్సప్ ఖాతాల గురించి 1930కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి



హైదరాబాద్ : హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఫొటోలతో నేరగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు. వాట్సప్‌లో సజ్జనార్ ఫొటోను డీపీగా పెట్టుకొని రకరకాల సందేశాలు పంపుతున్నారు. ఈ విషయం ఆయన దృష్టికి వెళ్లడంతో ఆయన స్పందించారు. ముఖం చూసి నేరగాళ్ల చేతిలో మోసపోవద్దంటూ జాగ్రత్తలు చెప్పారు. వాట్సప్‌లో డీపీగా తన ఫొటో పెట్టి, తెలిసిన వాళ్లకు సందేశాలు పంపుతున్నారని, అవి పూర్తిగా నకిలీ ఖాతాలు, పూర్తిగా మోసపూరితమైనవని వివరించారు. ఇలాంటి సందేశాలకు ఎవరూ స్పందించవద్దని చెప్పారు. ఆ నెంబర్లను బ్లాక్ చేసి వెంటనే రిపోర్టు చేయాలని, సైబర్ నేరగాళ్లకు మీ వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని తెలిపారు. డబ్బులు అడిగితే ఎట్టి పరిస్థితుల్లో పంపొద్దని సజ్జనార్ పేర్కొన్నారు. నకిలీ వాట్సప్ ఖాతాల గురించి 1930కు ఫోన్ చేసి వేగంగా సమాచారం ఇవ్వాలని సూచించారు.

# డీసీసీ అధ్యక్షుల నియామకంపై నేషనల్ అబ్జర్వర్లతో వన్ టు వన్ మీటింగ్

- సీఎం ఢిల్లీ పర్యటనలో ఇదే హాట్ టాపిక్
- సామాజిక వర్గాల పరంగా జాబితా రూపకల్పన
- కింది స్థాయి నుండి సమాచారం తెలుసుకుంటున్న అధిష్టానం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షుల నియామకాలపై అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఎఐసిసి) నాయకత్వంతో తుది రౌండ్ చర్చలు జరపడానికి ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) ఉన్నతాధికారుల బృందం శనివారం సాయంత్రం ఢిల్లీ కి చేరుకున్నారు. ఈ మేరకు ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో జరగనున్న ఈ ఉన్నత స్థాయి సమావేశంలో తెలంగాణ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు బి మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా పాల్గొననున్నారు. ముఖ్యంగా అన్ని జిల్లాల్లో కొత్త డిసిసి చీఫ్‌ల జాబితాను ఖరారు చేయడంపై చర్చలు జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు . దీంతో ఈ ప్రక్రియ పార్టీ శ్రేణులలో తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఇటీవలి కాలంగా అభ్యర్థులపై అట్టడుగు స్థాయి అభిప్రాయాన్ని సేకరించడానికి ఎఐసిసి వివిధ జిల్లాలకు పరిశీలకులను పంపించి సమాచారం తెలుసుకుంటోంది. ఇందులో డీసీసీ పదవుల కోసం పోటీ తీవ్రంగా ఉందని, కొన్ని జిల్లాలకు 50కి పైగా దరఖాస్తులు వచ్చాయని పార్టీ ఆంతరంగిన వర్గాల భోగట్టా. డీసీసీ అధ్యక్షులుగా ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసిన నాయకులు కొత్తవారికి మార్గం సుగమం చేయాల్సి ఉంటుందని, ప్రస్తుత ఆఫీస్ బేరర్ల బంధువులు పోటీ లో ఉండకుండా చూసుకోవాలని పార్టీ ఉన్నత వర్గాలు చెప్పినట్లు తెలుస్తోంది. ఇందులో కాంగ్రెస్ సామాజిక న్యాయం ఎజెండాకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని, కొత్త నియామకాలు యువత, మహిళలు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు , మైనారిటీ వర్గాల ప్రతినిధులకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుందని అంటున్నారు. తదుపరి ఎన్నికల నాటికి పార్టీ ని మరింత బలోపేతం చేయగల నాయకులు, ముఖ్యంగా స్థానికంగా ప్రభావవంతమైన నాయకులపై ఏఐసీసీ నాయకత్వం దృష్టి సారించినట్లు చెబుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో డీసీసీల పునర్వ్యవస్థీకరణ ఇప్పటికే జరుగుతున్న క్రమంలో మరింత ముందుకు వెళ్లాలని భావిస్తున్నారు. ఇలా పార్టీ పరిశీలకుల నివేదికలు ఇప్పుడు.ఏఐసీసీ నాయకత్వం ముందుకు వెళ్తుండడంతో ఇది తుది జాబితాకు మార్గం సుగమం చేస్తున్నారంటున్నారు. ఇందులో నగరాన్ని మూడు జోన్‌లుగా విభజించి ఖైరతాబాద్, సికింద్రాబాద్, హైదరాబాద్ గాను త్వరలో కొత్త పేర్లు ప్రకటించే అవకాశం ఉందని అంటున్నారు. అలాగే రంగారెడ్డి, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్‌లలో కూడా ఇలాంటి కసరత్తులు జరుగుతున్నాయని పార్టీ అగ్రనాయకులకు రాష్ట్ర పార్టీ వర్గాలు చెబుతున్నాయని అంటున్నారు. ఇతర జిల్లాలలో కూడా అనేక మంది ప్రముఖులు పోటీ పడుతున్నట్లు సమాచారం . ఈ నేపథ్యంలోనే టీపీసీసీ ప్రతినిధి బృందం కాంగ్రెస్ హైకమాండ్‌తో సంప్రదింపులు ముగించిన వెంటనే కొత్త డీసీసీ అధ్యక్షుల అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని అంటున్నారు.



# కన్నుల పండువలా.. కార్తీక దీపోత్సవం

- ప్రతి దేవాలయం దీపాలతో అలకరించాలి
- ఎండోమెంట్ అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశం
- రాష్ట్రంలోని అన్ని ఆలయాల ఈవోలతో వీడియో కాన్ఫరెన్స్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కార్తీక దీపోత్సవాన్ని కన్నుల పండగలా నిర్వహించాలని%”% రాష్ట్రంలోని ప్రతి దేవాలయం దీపాలతో అలకరించాలని ఎండోమెంటు ఉన్నతాధికారులను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. ఈ సంవత్సరం కార్తీక దీపోత్సవం అక్టోబర్ 22 నుండి నవంబర్ 19 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో ఎండోమెంటు ఉన్నతాధికారులు శైలజ రామయ్యర్, హరీష్, డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంటు కమిషనర్లు, ఈవోలతో శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని దేవాలయాల ఈవోలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... కార్తీక మాసం హిందూ సాంప్రదాయంలో అత్యంత పవిత్రమైనదని గుర్తు చేశారు. ఈ కార్తీక మాసంలో దీపాలను వెలిగించడం చాలా శుభప్రదంగా ఉంటుందని అన్నారు. సామూహిక కార్తీక దీపోత్సవం అంటే అందరూ కలిసి దేవాలయ ప్రాంగణములో దీపాలను వెలిగించి భక్తి భావంతో పూజలు చేయాలని గుర్తు చేశారు. గతంలో నిర్వహించినట్లుగా ఈ సంవత్సరం కూడా సామూహిక కార్తీక దీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించుటకు దేవాదాయ శాఖ చేసే ఏర్పాట్లను మంత్రికి అధికారులు వివరించారు. ప్రతిరోజు సామూహిక కార్తీక దీపోత్సవం సాయంత్రం 6.00 గంటల నుండి జరపాల్సి ఉంటుందని... ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు మట్టి ప్రమిదలు, వత్తులు, నూనెతో పాటుగా పసుపు కుంకుమ తాంబూలాలను మహిళా భక్తులకు అందచేస్తున్నట్టు వివరించారు. కార్తీక సోమవారం నాడు సామూహిక కార్తీక దీపోత్సవంలో పాల్గొనే భక్తులకు పైన పేర్కొన్న వస్తువులతో పాటు కుంకుమ, పసుపు, ఆకులు, వక్కలు, ఏదైనా పండు, కనుము ప్రధాన దేవాలయలలో భక్తులకు ఇస్తున్నట్టు తెలిపారు. సామూహిక కార్తీక దీపోత్సవంలో భక్తులు దీపాలు ఒదలటానికి అవసరమైనచోట తాత్కాలిక వాటర్ పాండ్స్ కూడా ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. నదీ పరివాహక ప్రాంతాలలోని దేవాలయాలలో నది హారతి నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సంవత్సరం సామూహిక కార్తీక దీపోత్సవంలో భాగంగా భక్తుల కొరకై బ్రహ్మశ్రీ నాగఫణిశర్మ, శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గార్లచే ప్రముఖ దేవాలయములలో ప్రవచనాలతో పాటుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని నివేదించారు. కాగా, ఎక్కడైతే ఎక్కువ సంఖ్యలో భక్తులు వస్తారో... అక్కడ స్థానికంగా రెవెన్యూ, పోలీసు, ట్రాఫిక్ విభాగాల సాయంతో చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ ఆదేశించారు. మహిళలు, ఇతర భక్తులకు మంచి నీటి వసతి నిర్వహించాలన్నారు. శానిటేషన్ వర్కర్స్ సేవలు వినియోగించుకోని ఆలయ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. గత సంవత్సరం బాగా చేశారని మంత్రి ఎండోమెంటు శాఖ ఉన్నతాధికారులు, ఈవోలకు కితాబు ఇచ్చారు. అయితే, చిన్న చిన్న ఇబ్బందులు జరిగాయని, ఈసారి అవి జరగకుండా చూసుకోవాలన్నారు. గత అనుభవాల ఆధారంగా ముందుకు వెళ్ళాలన్నారు. ఈ దఫా కుంకుమ అర్చన కార్యక్రమం మంచిగా నిర్వహించాలన్నారు. మహిళలకు ఇదొక సెంటిమెంటుంగా ఉంటుందని మంత్రి వివరించారు. అందుకే పసుపు, కుంకుమ నిర్వహణ ప్రతి టెంపుల్లో నిర్వహించాలన్నారు. తక్కువ టైం ఉన్నందున... అందరూ చాలా అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలకు ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. ఎక్కువ మంది హాజరు అయ్యేలా... ఎంత ఎక్కువ మంది వచ్చినా ఏర్పాటు సమగ్రంగా ఉండాలని... అందుకు తగిన ప్రచారం చేయాలని సూచన చేశారు. నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న ఆలయాల్లో నదీ హారతి నిర్వహించాలన్నారు. కార్తీక దీపం ఎప్పుడు ముట్టించాలో... కొన్ని సాంప్రదాయాలున్నాయని... వాటి ప్రకారం మందుకు వెళ్ళాలని సూచించారు. దీపాలు ముట్టించడంలో ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి టెంపుల్లో లైటింగ్ పక్కాగా ఉండాలన్నారు. ప్రవచనాలు చెప్పేటప్పుడు... కూడా ఏర్పాట్లు చూడాలన్నారు. భజనమండలి, సాంప్రదాయ నాట్య మండలి సంఘాలను ఉపయోగించుకోవాలన్నారు. ఆధ్యాత్మిక కోణంలో ఈ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. టూరిజం డిపార్టుమెంటు సహకారంతో కల్చరల్ కార్యక్రమాలు ఘనంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు కూడా ఏదో ఒక రోజు పాల్గొనే విధంగా ఆదేశాలు ఇవ్వాలని మంత్రి ఎండోమెంటు అధికారులను ఆదేశించారు. గత కంటే ఇంకా చాలా ఘనంగా చేయాలని సూచించారు. వయనాలు ఇచ్చి కార్యక్రమాన్ని నిర్వర్తించాలని సూచించారు. స్లోకాలను చిన్న చిన్న బుక్ లెట్ గా చేసి భక్తులకు ఇవ్వాలని సూచించారు. దేవుడి ముందు కూర్చొని చదవడం... లేదా దైవచింతన చేసేందుకు ఉపయోగపడుతుందని చెప్పారు. ఏర్పాట్లపై ఈవోల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏవైనా ఇబ్బంది ఉంటే... తమను సంప్రదించాలని మంత్రి సురేఖ సూచించారు. ఏర్పాట్ల సంబంధించిన అంశంలో జోగులాంబ టెంపుల్ ఈవో దీప్తి చేసిన చర్యలకు మంత్రి సురేఖ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరెక్టర్ హరీష్, అడిషనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, సూపరిడెంట్ పాల్గొన్నారు.

# సెంటిమెంటు కాదు..అభివృద్ధికి పట్టంకట్టాలి

- కేసీఆర్ మాటలు నవీన్ యాదవ్‌కు ఆశీర్వాదాలు
- కిషన్ రెడ్డి డమ్మీ అభ్యర్థిని పెట్టి బీఆర్ఎస్‌కి ఇండైరెక్ట్‌గా మద్దతు
- జూబ్లీహిల్స్‌లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే .. నవీన్ యాదవ్ భారీ మెజార్టీ ఖాయం
- మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మాజీ సీఎం కేసీఆర్ మాటలు నవీన్ యాదవ్ కు ఆశీర్వాదాలు, గత ఎమ్మెల్యే జూబ్లీహిల్స్ ప్రజలకు మాగంటి గోపినాథ్ అంటేనే భయం ఉండేది. ఎన్ని క్రిమినల్ కేసులు పెట్టించారో ప్రజలకు తెలుసు.. విధ్వంసం చేసి ఇల్లు కూలకొట్టిన చరిత్ర వారిది అని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా యూసుఫ్ గూడా డివిజన్ కృష్ణ నగర్ బ్లాక్ 3 లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు గా డోర్ టూ డోర్ ప్రచారం చేసిన మంత్రి పొన్నం. ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకరయ్య, సాట్ చైర్మన్ శివసేన రెడ్డి ఇతర ముఖ్య నేతలు.ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న పథకాలు మహిళలు,వృద్ధులు ఓటర్లకు వివరించారు.

ప్రచార ర్యాలీ లో భారీగా పాల్గొన్న కార్యకర్తలు. మహిళలను,వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ ఓటు అడుగుతున్న మంత్రి. అనంతరం మీడియాతో మాట్లాడారు. గత 10 సంవత్సరాలుగా జూబ్లీహిల్స్ నిర్లక్ష్యానికి గురైందని, జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని జూబ్లీహిల్స్ లో రోడ్లు, నాళాలు,మంచి నీటి సౌకర్యాలు అంత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే వచ్చాయని తెలిపారు. గత ప్రభుత్వం ఒక డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు.. మాగంటి గోపినాథ్ మూడు సార్లు ఎమ్మెల్యే గా ఉన్న ఇక్కడ తాగు నీటి సమస్య ఉంది. మళ్ళీ సెంటిమెంట్ తో ఓటు అడుగుతున్నారు..ప్రజలు అన్ని గమనిస్తున్నారు..మేము రాగానే డ్రైనేజీ సమస్య పరిష్కారం చేశాం..10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు.. మేము రేషన్ కార్డులు ఇచ్చాం..సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం.. ఉద్యోగాల భర్తీ చేశాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్..500 కి గ్యాస్ అందిస్తున్నాం..ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీ లో కూర్చోలేని మీరు ఇప్పుడు మాట్లాడుతున్నారా. యువకుడు నవీన్ యాదవ్ పార్టీ నాయకత్వం మొత్తం ఉందికిషన్ రెడ్డి డమ్మీ కాండిడేట్ ను పెట్టీ బీఆర్ఎస్ కి ఇండైరెక్ట్ గా మద్దతు తెలిపారు ... ఇద్దరి కలిసి పని చేస్తున్నారు..మేము మా నాయకత్వం జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి కోసం పని చేస్తున్నాం. జూబ్లీహిల్స్ లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే .. నవీన్ యాదవ్ భారీ మెజార్టీ తో గెలుస్తున్నారు.. నవీన్ యాదవ్ పక్కా లోకల్..ప్రజల్లో ఉండే మనిషి నవీన్ యాదవ్ కు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించండి అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.



# మహిళా శిశు సంక్షేమానికి పెద్దపీట

- ఎన్నో సవాళ్లు ఉన్నా ఆకాశాన్ని చీల్చుకొని అంతరిక్షం వరకు మహిళలు
- ఐసీడీఎస్ సేవలకు ప్రాణం పోసిన దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ
- గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లుగా నియమితులైన అభ్యర్థులకు నియామక పత్రాలు
- త్వరలో 14వేల అంగన్వాడీ టీచర్ల హెల్పర్ల నియామకాన్ని చేపట్టబోతున్నాం
- మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ, సీతక్క పేర్కొన్నారు. త్వరలో 14వేల అంగన్వాడీ టీచర్ల హెల్పర్ల నియామకాన్ని చేపట్టబోతున్నామని స్పష్టం చేశారు. మహిళా శిశు సంక్షేమాన్ని తమ ప్రభుత్వం ప్రాధాన్యతగా ఎంచుకుందని తెలిపారు. ఎన్నో సవాళ్లు ఉన్నా ఆకాశాన్ని చీల్చుకొని అంతరిక్షం వరకు మహిళలు చేరుకుంటున్నారని ఉద్ఘాటించారు. ఐసీడీఎస్ సేవలకు భారతదేశంలో దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ప్రాణం పోశారని పేర్కొన్నారు మహిళా శిశు సంక్షేమ శాఖలో గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లుగా నియమితులైన అభ్యర్థులకు నియామక పత్రాలని శనివారం మంత్రి సీతక్క అందజేశారు. ఈ సందర్భంగా గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లుగా నియమితులైన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈరోజు 181 మంది సూపర్‌వైజర్లుగా నియామక పత్రాలు అందుకున్నారని చెప్పారు. వేల మందితో పోటీ పడి మీరు ఈ కొలువులు సాధించారని తెలిపారు. మీ నిరీక్షణలు ఫలించాయని అన్నారు. మీ ఉద్యోగ కలలను సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందని తెలిపారు. ప్రజల ఆశలు, అవసరాల మేరకు మీ వృత్తి ధర్మం ఉండాలని సూచించారు. ఉక్కు మహిళ ఇందిరాగాంధీ ప్రతి మహిళకు గౌరవం, ప్రతి చిన్నారికి సంరక్షణ ఉండాలనే లక్ష్యంతో ఐసీడీఎస్ సేవలను, అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించారని గుర్తుచేశారు.

అంగన్వాడీ కేంద్రాలకు తెలంగాణలోనే మొదటిసారిగా ప్రారంభించారని వివరించారు. 1970లో మహబూబ్‌గర్ జిల్లాలో ప్రయోగాత్మకంగా అంగన్వాడీ సేవలను ప్రారంభించారని తెలిపారు. అక్కడ సక్సెస్ కావడంతో దేశవ్యాప్తంగా అంగన్వాడీ సేవలను ఇందిరా గాంధీ విస్తరించారని పేర్కొన్నారు. 'అంగన్వాడీ హెల్పర్ నుంచి మహిళా శాఖ సెక్రెటరీ వరకు ఈరోజు కొలువులు ఉన్నాయంటే అదంతా ఇందిరాగాంధీ చలువే.

అందుకే ప్రతి ఒక్క మహిళ ఇందిరా గాంధీకి రుణపడి ఉండాలి. మన రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలను పటిష్ట పరుస్తున్నాం. పౌష్టికాహారానికే అంగన్వాడీ కేంద్రాలను పరిమితం చేయకుండా.. ప్రాథమిక విద్యను సైతం చిన్నారులకు అందజేస్తున్నాం. అమ్మ ఆప్యాయతకు నిలయాలుగా అంగన్వాడీ కేంద్రాలు మారుతున్నాయి. అంగన్వాడీ చిన్నారులకు 57 రకాల ఆట వస్తువులు, యూనిఫామ్‌లు ఇస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ. మన దేశ భవిష్యత్తు అంగన్వాడీ కేంద్రాల్లోనే ఉంది. అందుకే ప్రతి ఒక్క సూపర్‌వైజర్ తన వృత్తి ధర్మాన్ని నిక్కచ్చిగా పాటించాలి' అని సూచించారు. మంత్రి సీతక్క. 'ఒక్కో సూపర్‌వైజర్ కింద 25 అంగన్వాడీ కేంద్రాలు ఉంటాయి. అంగన్వాడీ కేంద్రాల్లో ఎక్కడా చిన్న లోపం లేకుండా పర్యవేక్షించాల్సిన బాధ్యత మీదే. నియామక పత్రాలు అందుకొని ఈరోజు నుంచి మీరు మహిళా శిశు సంక్షేమ శాఖలో సూపర్‌వైజర్లుగా పనిచేస్తున్నారు.

మీ ఉద్యోగ బాధ్యతల్లో ఇది ప్రాథమిక దశ... ఎలాంటి తప్పటడుగులు వేయొద్దు. పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది. తెలంగాణలో పోషకాహార లోపాన్ని నిర్మూలించడంలో సూపర్‌వైజర్లు కీలక పాత్ర పోషించాలి. మెరుగైన, బలమైన తెలంగాణ నిర్మాణంలో మీరంతా భాగస్వాములు కావాలి. అంగన్వాడీ చిన్నారులపై కేవలం సానుభూతి ఉంటే సరిపోదు. అంగన్వాడీ సిబ్బందికి ఎన్నో రకాల ప్రయోజనాలు కల్పిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ పథకాలతో మహిళల ఆర్థిక భద్రతకు తోడ్పాటు

- మంత్రి దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి
- పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమం కోసం రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం కృషి

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి తోడ్పాటు అందిస్తాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.సంగారెడ్డి పట్టణంలోని పి.ఎస్.ఆర్. గార్డెన్‌లో శనివారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన 341 మంది అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భద్రత కోసం చేపట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు మహిళల జీవితాల్లో వెలుగు నింపుతున్నాయి అన్నారు. ఈ పథకాల ద్వారా పేద కుటుంబాల కుమార్తెల వివాహాలకు ఆర్థిక సహాయం అందిస్తూ ప్రభుత్వం సామాజిక న్యాయం, సమానత్వం స్థాపించేందుకు కృషి చేస్తోంది అని తెలిపారు. ప్రతి లబ్ధిదారుని దగ్గరికి ప్రభుత్వ పథకాల ఫలితం చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ఈ సందర్భంగా సంగారెడ్డి నియోజక వర్గం లోని కంది మండలం లో - 41 మంది , కొండాపూర్ మండలం - 83, సదాశివా పేట - 46, సంగారెడ్డి మండలం లోని - 171 మంది ,మొత్తం 341 మంది లబ్దిదారులకు 3కోట్ల 41



లక్షల 39 వేల 556 రూపాయల కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను టీజీఐసీసి ఛైర్పర్సన్ శ్రీమతి నిర్మలా జగ్గారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ లతో కలసి పంపిణీ చేశారు . చింతా ప్రభాకర్ లతో కలిసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ , సంగారెడ్డి ఆర్డీవో రాజేందర్ , ఇతర ప్రజా ప్రతినిధులు , అధికారులు పాల్గొన్నారు .

### 'రైజింగ్ తెలంగాణ'లో

# భాగస్వామ్యం అవ్వండి...

- పెట్టుబడులతో రాష్ట్ర పురోగతిలో పాలు పంచుకోండి
- 'ఇండియన్' సీఈవోలకు మంత్రి శ్రీధర్ బాబు పిలుపు
- ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ప్రత్యేక భేటీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : 'రైజింగ్ తెలంగాణ' లక్ష్య సాధనలో భాగస్వామ్యం కావాలని ఆస్ట్రేలియాలోని పలు కంపెనీల 'ఇండియన్' సీఈవోలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. పెట్టుబడులు పెట్టి రాష్ట్ర పురోగతిలో పాలు పంచుకోవాలని కోరారు. ఆ దేశ పర్యటనలో భాగంగా శనివారం సిడ్నీలో 'ది సెంటర్ ఫర్ ఆస్ట్రేలియా %-% ఇండియా రిలేషన్స్' ఆధ్వర్యంలో నిర్వహించిన బిజినెస్ కాంక్లేవ్ లో వారితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో "తెలంగాణ" ముందు వరుసలో ఉందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. తక్కువ సమయంలో పటిష్ఠమైన ఆర్థిక వ్యవస్థ, స్థిరమైన పాలన, సమర్థవంతమైన నాయకత్వం కారణంగా రాష్ట్రం అంతర్జాతీయ పెట్టుబడులకు అత్యంత సురక్షితమైన గమ్యస్థానంగా మారిందన్నారు. తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి అనుకూలించే అంశాలు, పెట్టుబడి అవకాశాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రగతిశీల విధానాలు, ఎకో సిస్టం, సింగిల్ విండో అనుమతుల వ్యవస్థ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అంతర్జాతీయ, జాతీయ దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా 'ఇండస్ట్రీ రెడీ వర్క్ ఫోర్స్'ను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకుంటున్న చొరవను వివరించారు. ఏఐ, డేటా అనలిటిక్స్, మెషిన్ లెర్నింగ్, గేమింగ్, యానిమేషన్, వీఎఫ్ఎక్స్, సెమీకండక్టర్లు, ఏరోస్పేస్, డిఫెన్స్, అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్, గ్రీన్ ఎనర్జీ, ఈవీల తయారీ తదితర రంగాల్లో తెలంగాణ లో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో 'ది సెంటర్ ఫర్ ఆస్ట్రేలియా - ఇండియా రిలేషన్స్' ఛైర్ పర్సన్ స్వాతి దవే, 'ఆస్ట్రేలియా - ఇండియా' బిజినెస్ కౌన్సిల్ నేషనల్ అసోసియేట్ ఛైర్మన్ ఇర్ఫాన్ మాలిక్, ఈటీపీఎల్ డైరెక్టర్ సౌరవ్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి తుమ్మల చేతుల మీదుగా

# 'హైదరాబాద్ శారీ ఫెస్టివల్' ప్రారంభం

ఆకట్టుకుంటున్న సంప్రదాయ చీరల కలెక్షన్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారతీయ చేనేత కళా వైభవానికి హైదరాబాద్ మరోసారి వేదిక అయింది. రంగు రంగుల చేనేత చీరలతో నగరం కళకళలాడుతుంది. ఈ అద్భుత కళాత్మక ప్రదర్శన అయిన 'హైదరాబాద్ శారీ ఫెస్టివల్'ను చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు. ఈ ఫెస్టివల్ ఈనెల 30వ తేదీ వరకు అమీర్‌పేట్‌లోని కమ్మ సంఘం ప్రాంగణంలో జరగనుంది. ఈ ప్రారంభోత్సవానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ట్రస్ట్ బోర్డు సభ్యులు జీ భాను ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ వేడుక నేషనల్ డిజైన్ సెంటర్, డెవలప్‌మెంట్ కమిషనర్ (హ్యాండ్‌లూమ్స్), టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ మద్దతుతో నిర్వహిస్తున్నారు. వారం పాటు జరిగే ఈ ఉత్సవం ప్రతి రోజు ఉదయం 11 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ఈ ప్రదర్శనలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 62 మంది చేనేత కళాకారులు, 13 మంది హ్యాండీక్రాఫ్ట్ కళాకారులు తమ కళాత్మకతను ప్రదర్శించనున్నారు. ఈ ఉత్సవంలో దేశ నలుమూలల నుంచి తెచ్చిన సంప్రదాయ చీరల కలెక్షన్ ఆకట్టుకోనుంది. ఇది దేశంలోని ప్రాంతీయ చేనేత సంప్రదాయ వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఉత్తరప్రదేశ్ నుంచి బెనారస్ చీరలు, ఆంధ్రప్రదేశ్ నుంచి కాటన్ బుట్టా, కలంకారీ చీరలు, ఛత్తీస్‌గఢ్ నుంచి కోసా చీరలు, గుజరాత్ నుంచి పటోలా చీరలు, బిహార్ నుంచి భగల్పూర్ సిల్క్ చీరలు, తెలంగాణ నుంచి హ్యాండ్‌లూమ్ టీజీ సిల్క్ చీరలు, ఒడిశా నుంచి ఇకాట్ చీరలు, మధ్యప్రదేశ్ నుంచి చందేరీ చీరలు, మహారాష్ట్ర నుంచి పైఠాణీ చీరలు, ఝార?ండ్ నుంచి తుస్సర్ సిల్క్ చీరలు, రాజస్థాన్ నుంచి కోటా డోరియా చీరలు, తెలంగాణ నుంచి పోచంపల్లి ఇకాట్ కాటన్, సిల్క్ చీరలు ప్రదర్శనలో ఉంటాయి. ప్రతి చీర భారతీయ చేనేత వారసత్వంలోని కళాత్మకత, సంప్రదాయం, సాంస్కృతిక సంపదను ప్రతిబింబించనుంది. హైదరాబాద్ శారీ ఫెస్టివల్ కేవలం ప్రదర్శన మాత్రమే కాదు. ఇది ఒక సాంస్కృతిక పరస్పర మాధ్యమం. సందర్శకులు నేరుగా చేనేత కళాకారులతో మాట్లాడి, వీటి సౌందర్యాన్ని అర్థం చేసుకునే అవకాశం కలదు. సంప్రదాయ డిజైన్‌లు, సూక్ష్మ నేత పద్ధతులు, ప్రాంతీయ ప్రత్యేకతలు తెలుసుకోవచ్చు. చేనేత చీరలను ప్రోత్సహించడం, కళాకారులకు మార్కెట్ అవకాశాలు కల్పించడం, ఫ్యాషన్‌పై అవగాహన కల్పించడం ఈ ప్రదర్శన ప్రధాన లక్ష్యం అని నిర్వాహకులు తెలిపారు.

# బీసీ రిజర్వేషన్ల కేసు కోర్టులో ఉంది

- పార్లమెంట్‌లో తెలంగాణ బీసీ బిల్లు పెట్టి 9వ షెడ్యూల్‌లో పెట్టాలి
- ప్రభుత్వం రాజకీయ పక్షాల సమావేశం పెట్టి మాట్లాడాలి
- కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంతరావు స్పష్టం చేశారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బిసి లకు రిజర్వేషన్లు విషయంలో రాహుల్ గాంధీ పాదయాత్ర లో స్పష్టంగా ప్రకటించారు. రాష్ట్రంలో అధికారంలో కి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రకాలుగా బిసి రిజర్వేషన్లు గురించి పనులు చేశారు. ఇప్పుడు బిసి రిజర్వేషన్లు కేసు కోర్టులో పెండింగ్ ఉంది. పార్లమెంట్ లో తెలంగాణ బిసి బిల్లు పెట్టి 9వ షెడ్యూల్ లో పెట్టాలి. ప్రభుత్వం రాజకీయ పక్షాల సమావేశం పెట్టి ఈ విషయం మాట్లాడాలని కోరుతున్న. కేంద్రంలో ఐఐటీ, ఐఐఎం విషయం లో నేను గతంలో సోనియాగాంధీ ని కోరుతే అప్పుడు అమలు అయ్యింది. బీజేపీ నాయకులు, ఎంపీ.లు ప్రధానమంత్రి ని కోరి బిసి రిజర్వేషన్లు అమలు అయ్యేలా చూడాలి. ఇదే మంచి సమయం ఇప్పుడు కాకపోతే ఎప్పుడు కాదు. అగ్రవర్ణ నాయకులు రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి బిసి రిజర్వేషన్లు గురించి అనుకూలంగా ఉన్నారు. బిసి బిడ్డ అయిన పీఎం మోడీ కూడా అనుకూలంగా చేస్తే మనకు అన్ని రకాలుగా లబ్ది జరుగుతుంది. అన్ని రాజకీయ పార్టీలు బిసి రిజర్వేషన్ల విషయంలో సహకరించి అమలు అయ్యేలా చూడాలి. నేను ఓబీసీ ఎంపీ ల కన్వీనర్ గా అన్ని రాజకీయ పార్టీలను కోరుతున్నఅని వీహెచ్ పేర్కొన్నారు.



"ఊహ అనేది ఒక కండరం. దానిని వ్యాయామం చేయకపోతే, అది క్షీణిస్తుంది."
- నీల్ గైమాన్



"ప్రతిదీ ఎవరో ఒకరి పగటి కలలా మొదలవుతుంది."
- లారీ నివెన్



"సృజనాత్మక మనస్సు తాను ఇష్టపడే వస్తువులతో ఆడుకుంటుంది."
- కార్ల్ జంగ్



# మాది ఉద్యోగ నామ ప్రభుత్వం

- నిరుద్యోగుల పదేళ్ల నిరీక్షణకు ముగింపు పలికాం
- ఏడాదిన్నర కాలంలోనే 80 వేల కొలువులు ఇచ్చాం
- పదవులు పోయిన రాజకీయ నిరుద్యోగులే నిరుద్యోగ బాకీ కార్డుల పేరుతో డ్రామాలు
- రాజేంద్రనగర్‌లో డిపిఓ, ఎంపీడీవో శిక్షణ ముగింపు కార్యక్రమంలో మంత్రి సీతక్క
- చిట్టచివరి మనిషి సంక్షేమమే లక్ష్యంగా ఎంపీడీవోలు పనిచేయాలి
- దిశా నిర్దేశం చేసిన మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరోప్రతినిధిః మాది ఉద్యోగ నామ ప్రభుత్వం..నిరుద్యోగుల పదేళ్ల నిరీక్షణకు ముగింపు పలికాం. ఏడాదిన్నర కాలంలోనే 80 వేల కొలువులు ఇచ్చాం అని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. శనివారం రాజేంద్రనగర్‌లోని తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ ఆడిటోరియంలో డిపిఓ, ఎంపీడీవో శిక్షణ ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, డైరెక్టర్ సృజన, సీఈఓ నిఖిల పాల్గొన్నారు. గ్రూప్ వన్ పరీక్ష ద్వారా ఎంపికై రెండు వారాలపాటు శిక్షణ పూర్తి చేసుకున్న డిపిఓ, ఎంపీడీవో లకు మంత్రి సీతక్క ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి సీతక్క, "ఇంతకాలం మీరు విద్యార్థులు, నేటి నుంచి ఉన్నతాధికారులు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి గ్రూప్ వన్ బ్యాచ్ మీది, అందుకే తెలంగాణ చరిత్రలో మీకు ప్రత్యేక స్థానం ఉంది" అని అభినందించారు. "పదేళ్ల నిరీక్షణకు ఇప్పుడు ఫలితం దొరికింది. రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మీలాంటి ప్రతిభావంతులకి ఉద్యోగావకాశాలు కల్పించింది. ఏడాదిన్నర కాలంలోనే 80 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వగలిగాము. మాది ఉద్యోగ నామ ప్రభుత్వం . ప్రజా ప్రభుత్వమే ప్రభుత్వ ఉద్యోగాల ప్రభుత్వం" అని అన్నారు. తమ పదవులు కోల్పోయి నిరుద్యోగులుగా మారిన కొందరు రాజకీయ నాయకులు ఇప్పుడు నిరుద్యోగ కార్డులు అంటూ డ్రామాలు ఆడుతున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. నిరుద్యోగులను నిండా ముంచిన టిఆర్ఎస్ నాయకులను నిరుద్యోగులు నిలదీయాలన్నారు. గ్రామీణ అభివృద్ధిలో ఎంపీడీవోల పాత్ర ఎంతో కీలకమని, మండల స్థాయిలో అన్ని శాఖలను సమన్వయం చేస్తూ అభివృద్ధి దిశగా నడిపించాల్సిన బాధ్యత ఎంపీడీవోలదేనని వివరించారు. ప్రతి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పని చేయాలని, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ క్షేత్రస్థాయిలో పర్యటనలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. "ప్రజలను ముందుగా ప్రేమించగలగాలి, వారి బాధలను అర్థం చేసుకోవాలి. అప్పుడు మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది" అని ఆమె అన్నారు. మండల సమగ్ర స్వరూపం, శాఖల వారీగా పరిస్థితులు ఎంపీడీవోల చేతుల్లో ఉండాలని, ప్రగతి నివేదికలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని ఆమె సూచించారు. ఎంతో కష్టపడి లక్షలాది మందితో పోటీ పడి గ్రూప్ వన్ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు అదే పట్టుదలతో ఉద్యోగ విరమణ వరకు ప్రజాసేవలో నిలబెట్టుకోవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. మానవసేవే మాధవసేవ అని గుర్తుచేసిన మంత్రి సీతక్క, "మండలాభివృద్ధి ప్రదాతలు ఎంపీడీవోలు. చివరి మనిషికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరాలంటే మీరు ముందుండాలి. అసలైన అర్హులను గుర్తించి వారికి సహాయం చేయాలి. పేదలకు ప్రభుత్వం చుట్టం, ప్రభుత్వ ఉద్యోగులే చుట్టాలు. అందుకే వారి జీవన ప్రమాణాలను పెంచడం మీ ప్రధాన బాధ్యత" అని సూచించారు. చీకట్లో ఉన్న జీవితాలకి వెలుగులు నింపాలని, నిబద్ధతతో పనిచేస్తే ఎందరో జీవితాలను మార్చవచ్చని సూచించారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధులుగా అధికారులు వ్యవహరించాలంటూ ఆమె పిలుపునిచ్చారు. ఉద్యోగ బాధ్యత నెరవేర్చే క్రమంలో ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టాలని మంత్రి సీతక్క సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, శిక్షణ పొందిన అభ్యర్థులు మంత్రి సీతక్కను ఘనంగా సత్కరించారు. ప్రజా ప్రభుత్వానికి వారధులుగా ఎంపీడీవోలు నిలవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, డైరెక్టర్ సృజన మాట్లాడుతూ.. ఫ్లెక్సిబుల్ మైండ్ తో, నిబద్ధతతో ప్రజలకు సేవ చేయాలని కోరారు. రూల్ ఆఫ్ లా, చట్టాన్ని రాజ్యాంగాన్ని కాపాడుతూ విధులు నిర్వహించాలని సూచించారు.

# ఇక కొట్లాడుడే .. ఇంకెంత కాలం అణచివేత

- బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు దక్కాలి
- రాజకీయ పార్టీల భిన్నవైఖరి సరికాదు
- పట్టుమని పదిశాతం లేని అగ్రకులాలు
- 10% ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను మేము అడ్డుకోలే
- జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే
- బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీల సహనాన్ని పరీక్షించవద్దని, రాజ్యాంగబద్ధమైన హక్కుల కోసం ఇక ఉపేక్షించేది లేదని, తెగించి పోరాటం చేస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల రిజర్వేషన్లకు కల్పించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ సవరణ జరగాలని ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం బీసీ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శులు కుండా ప్రవీణ్ గౌడ్, బాణాల అజయ్ సంయుక్త ఆధ్వర్యంలో బీసీ నేత, ఎంపీ ఆర్ కృష్ణయ్య ను మర్యాద పూర్వకంగా కలిశారు. కె భాస్కర్, కె నరేందర్, రాజు, కర్ణాకర్ తదితర బీసీ నేతలు కాలిశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడారు ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయముకు రావాలని విజ్ఞప్తి చేశారు. రిజర్వేషన్ల సమస్యకు ప్రతిసారి వ్యతిరేక తీర్పులు వస్తున్నాయి. దీనికి రాజ్యాంగ బద్ధత కల్పించడమే శాశ్వత పరిష్కారమన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లు విషయంలో మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయి. కానీ ఆ రాష్ట్రాలలో బీసీలు తిరగబడలేదు. కానీ మన రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్ర బంద్ జరపడం గర్వించదగిందని అన్నారు. ఇది మన రాష్ట్రంలోని బీసీల చైతన్యానికి ప్రతీక అన్నారు. ఇప్పుడు స్థానిక సంస్థలలో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధ, చట్టబద్ధత, న్యాయబద్ధత ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డి-6 ప్రకారం రిజర్వేషన్లు నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. అలాగే అసెంబ్లీలో బీసీ బిల్లు చట్టం చేశారు. జనాభా లెక్కలు తీసి న్యాయ బద్ధం చేశారు.
గతంలో సుప్రీంకోర్టు అనేకసార్లు తీర్పులలో జనాభా లెక్కలు ఉంటే దాని ప్రకారం రిజర్వేషన్లు పెంచవచ్చని తీర్పు చెప్పారు. అన్ని కోణాలలో పెంపుదలకు మద్దతు ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డి6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే సుప్రీంకోర్టుకు ఏ కోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీల, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాతం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు అభిప్రాయం కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన - చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారన్నారు. కులగణన చేపట్టాలని ప్రధానమంత్రి మోడీ అంగీకరించడం ధైర్య - సహసాలలో కూడుకున్న అంశం. కులగణన వివరాలు వచ్చిన తర్వాత అన్ని రంగాలలో బీసీలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వాటా ఇవ్వడానికి సిద్ధపడే ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. బీసీలకు ఏమైనా జరగాలంటే మోడీ ద్వారానే సాధ్యమన్నారు. కేంద్రంలోని ప్రభుత్వం తొలిసారిగా జనగణనలో కులగణన చేపడుతుంది. ఇది దేశచరిత్రలో రికార్డు, 76 సంవత్సరాల చరిత్రలో ఈ పార్టీ కూడా కులగణన చేయలేదు. కులగణన తర్వాత బి.సి.లకు అన్ని రంగాలలో ముఖ్యంగా ఆర్థిక, రాజకీయ, సామజిక, విద్యా, ఉద్యోగ రంగాలలో జనాభా ప్రకారం వాటా లభిస్తుంది. అన్ని కోణాలలో కులగణన తర్వాత సమాజంలో విప్లవాత్మక మైన మార్పు వస్తుందని కృష్ణయ్య పేర్కొన్నారు.



# అమరవీరులకు అన్యాయం చేశా..

- ఉద్యమకారుల కోసం నేను కొట్లాడలేకపోయా
- వారి కుటుంబాలకు బహిరంగ క్షమాపణ చెపుతున్నా
- గన్ పార్క్ వద్ద అమరవీరులకు నివాళులు
- జనం బాట యాత్ర ప్రారంభం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ అమరులకు అన్యాయం చేశానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బహిరంగ క్షమాపణలు చెప్పారు.
ప్రజలంతా బాగుండాలన్న లక్ష్యంతో తెచ్చుకున్నప్రత్యేక రాష్ట్రంలో అమరవీరులు, ఉద్యమకారులు ఆశయాలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఆత్మగౌరవంతో కూడిన అందరి అభివృద్ధి కోసం.. సామాజిక తెలంగాణ సాధనకు జాగృతి పోరాడుతుందన్నారు. ఉద్యమకారుల కోసం తాను కొట్లాడలేకపోయినందుకు బహిరంగంగా క్షమాపణ చెప్పారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో 1200 మంది అమరుల ఆశయాలు నెరవేర్చడంలో వెనుకబడ్డామన్నారు. 580 మంది కుటుంబాలకు రూ.10లక్షలు, ఉద్యోగంతో సరిపెట్టిందన్నారు. కానీ ఇంకా అనేక కుటుంబాలు సహాయం కోసం ఎదురుచూస్తున్నాయని వివరించారు. మన రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన వారి కుటుంబాలు ఇంకా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయి. వారి పిల్లలకు విద్య, ఉపాధి, గౌరవం అందించడంలో మనం వెనుకబడ్డాం. ఇప్పటికీ ఉద్యమకారుల ఫోరంల పేరుతో ప్రతి మండలంలో ఇంకా ఆందోళన చేస్తున్నారని కవిత గుర్తు చేశారు. ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు పోరాడలేకపోయినందుకు విచారం వ్యక్తం చేశారు. అమరవీరుల కుటుంబాలకు కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమ సమయంలో వెన్నెముకగా నిలిచినవారే, రాష్ట్రం వచ్చిన తర్వాత పక్కన పడిపోయారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు కొంతమంది ఉద్యమకారులకే లభించాయి కానీ, సాధారణ ఉద్యమ సైనికులకు మాత్రం న్యాయం జరగలేదని తెలిపారు.
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బహిరంగంగా క్షమాపణలు చెప్పారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అమరవీరుల ఆశయాలను పూర్తిగా నెరవేర్చడంలో, ఉద్యమకారులకు అనుకున్న స్థాయిలో న్యాయం చేయించడంలో గట్టిగా కొట్లాడలేకపోయినందుకు తనను మనస్ఫూర్తిగా క్షమించమని కోరారు. 'జాగృతి జనం బాట' పేరుతో 33 జిల్లాలు, 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించేందుకు కవిత ఈ రోజు నిజామాబాద్ బయలుదేరారు. అంతకుముందు నాంపల్లిలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో సుమారు 1200 మంది అమరులయ్యారని గుర్తు చేసిన కవిత.. వారి కుటుంబాలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోయామన్నారు. 'కేవలం 500 మంది అమరవీరుల కుటుంబాలకు మాత్రమే ఉద్యోగాలు ఇచ్చాం. ఉద్యమకారులకు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ సీట్లు, కొన్ని చోట్ల ఎంపీపీ, జడ్పీటీసీ టిక్కెట్లు దక్కినప్పటికీ.. వారికి దక్కాల్సిన న్యాయం జరగలేదు. అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తాను మంత్రిగా లేకపోయినా, ఎంపీగా అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరగాలని పార్టీ అంతర్గత వేదికల్లో పదే పదే అడిగినట్లు చెప్పారు. అయినప్పటికీ, ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు కొట్లాడలేకపోయినందుకు నేను బహిరంగ క్షమాపణ చెబుతున్నానని కవిత ప్రకటించారు. అమరవీరుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ డిమాండ్‌ను నెరవేర్చకపోతే, వచ్చే ప్రభుత్వంతో తప్పక ఇప్పిస్తామని హామీ ఇచ్చారు ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ తల్లి చేతిలోని బతుకమ్మను తీసివేసిందని మండిపడ్డారు. తెలంగాణ తల్లి చేతిలో తిరిగి బతుకమ్మ ఉండే వరకు పోరాటం చేస్తామని, ఈ ప్రభుత్వంపై "జంగ్ సైరన్" మోగిద్దామని ఆమె పిలుపునిచ్చారు. సామాజిక తెలంగాణ సాధనే లక్ష్యంగా తాను ఈ పర్యటనకు బయలుదేరుతున్నానని కవిత స్పష్టం చేశారు. అందరి కోసం సామాజిక తెలంగాణ రావాలనేదే లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు రావాలని.. అగ్రవర్ణాల్లోనూ అన్ని కులాలకు రాజకీయ ప్రాతినిధ్యం లేదన్నారు. అన్ని వర్గాలు కలిసి ఉంటేనే తెలంగాణ బాగుంటుది కవిత స్పష్టం చేశారు. గతంలో జాగృతిలో పనిచేసిన వారంతా మనస్పర్థలను పక్కనపెట్టి మళ్లీ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆత్మగౌరవంతో కూడిన తెలంగాణ సాధన కోసం, జిల్లాల్లో ఎక్కడ అభివృద్ధి ఆగిపోయిందో అక్కడికి వెళ్లి పోరాటం చేస్తామని కవిత స్పష్టం చేశారు.

## హరీశ్‌రావు చొరవ.. జోర్డాన్ నుంచి తెలంగాణకు చేరుకున్న వలస కార్మికులు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఉపాధి నిమిత్తం జోర్డాన్ వెళ్లి వివిధ కారణాలతో అక్కడే చిక్కుకున్న 12 మంది వలస కార్మికులు ఎట్టకేలకు తెలంగాణకు చేరుకున్నారు. వారిని సొంతూళ్లకు చేర్చేందుకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కృషి చేశారు. కంపెనీకి చెల్లించాల్సిన పెనాల్టీ, విమాన ఛార్జీలు స్వయంగా చెల్లించారు. ఈక్రమంలో తెల్లవారుజామున హైదరాబాద్‌కు చేరుకున్న వలస కార్మికులు.. హరీశ్‌రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జోర్డాన్‌లో అనేక ఇబ్బందులు, కష్టాలు ఎదుర్కొన్న తమను ఆదుకొని, స్వదేశానికి తిరిగి వచ్చేలా చేశారని పేర్కొన్నారు. సరైన తిండి కూడా లేకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు చెబుతూ కన్నీరు పెట్టుకున్నారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని ఈ సందర్భంగా హరీశ్‌రావు వారికి భరోసా ఇచ్చారు. తెలంగాణలో ఉండి ఉపాధి, ఉద్యోగ మార్గాలపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో జగిత్యాల, నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, సిద్దిపేట జిల్లాల్లోని తమ సొంతూళ్లకు వలస కార్మికులు పయనమయ్యారు.

## ఆధార్ లింక్ లేకుంటే జీతం లేనట్టే

### ఉద్యోగుల జీతాలపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం




హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆధార్ లింక్ చేయని ఉద్యోగుల జీతాలు నిలిపివేసింది. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 25వ తేదీ లోపు తప్పనిసరిగా ఆధార్ అప్‌డేట్ చేయాలని ఆదేశించింది. అయినప్పటికీ కొందరు ఉద్యోగులు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు ప్రభుత్వం గుర్తించింది. కాగా, 'ప్రభుత్వంలో పనిచేస్తున్న ఉద్యోగులందరి ఆధార్, సెల్‌ఫోన్ నంబర్లు వివరాలు ఇవ్వనివారికి ఈ నెల జీతం రాదు' అని ఇప్పటికే ఆర్థికశాఖ అన్ని ప్రభుత్వశాఖల అధిపతులను హెచ్చరించింది. అన్ని శాఖల్లో కలిపి శాశ్వత, తాత్కాలిక ఉద్యోగులు మొత్తం 10.14 లక్షల మంది ఉన్నారు. వీరందరి పేర్లు, హోదా, ఆధార్, ఫోన్ నంబర్లు తదితర వివరాలన్నీ ప్రతి నెల 10 వరకు ఆర్థికశాఖ నిర్వహణ పోర్టల్ )లో నమోదు చేయాలని గత నెలలో ఉత్తర్వులు జారీ చేసింది. కానీ ఈ నెల 16 వరకు సగం మంది వివరాలు కూడా నమోదు చేయలేదు. ఈ క్రమంలో వివరాలివ్వనివారి జీతాల బిల్లులు నిలిపివేసింది. మిగిలిన వారు వెంటనే వివరాలు ఇవ్వాలని లేకపోతే.. ఇదే ట్రీట్మెంట్ అమలు అవుతుందని హెచ్చరించింది.

# కాంగ్రెస్‌కి తగిన బుద్ధి చెప్పాలి

- అవ్వా , తాతలకు రూ.4000 పెన్షన్ ఏది..?
- మహిళలకు ఇస్తామన్న రూ. 2500 హామీ ఎక్కడ
- ప్రచారానికి కాంగ్రెస్ నేతలు వస్తే బాకీ కార్డు చూపెట్టాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హెచ్చరించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. రెండేళ్లలో కేసీఆర్ ని తిట్టడం తప్ప సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణకు ఏమి చేశారని నిలదీశారు. శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే తాము మోసం చేసినా తమకు ఓటు వేశారని.. ఆ పార్టీ నేతలు చెబుతారని ఎద్దేవా చేశారు మాజీ మంత్రి కేటీఆర్. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులకి మధ్య సయోధ్య లేక కొట్టుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు జాదు గాళ్లు అని దెప్పిపొడిచారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో హామీలిచ్చి ఒక్క పైసా కూడా సీఎం రేవంత్‌రెడ్డి ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. ఓటు కోసం కాంగ్రెస్ నేతలు ప్రమాణం చేస్తారని.. ఆ తర్వాత పట్టించుకోరని ఎద్దేవా చేశారు. మళ్లీ కేసీఆర్‌ని అధికారంలోకి తెచ్చుకోవటానికి.. జూబ్లీహిల్స్ నుంచే జైత్రయాత్ర ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు మాజీ మంత్రి కేటీఆర్.
అన్ని మతాల వారిని, అన్నివర్గాల వారిని కాంగ్రెస్ మోసం చేసిందని ఆక్షేపించారు. మైనార్టీ సబ్ ప్లాన్ పెడతామన్నారని.. అది కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఓటు అడగటానికి కాంగ్రెస్ నేతలు వస్తే బాకీ కార్డు చూపెట్టాలని సూచించారు. అవ్వా, తాతలకు రూ.4000 పెన్షన్ ఇస్తామని అన్నారని.. ఇచ్చారా అని నిలదీశారు. మహిళలకు రూ. 2500 ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మా జోలికి వస్తే తాట తీస్తాం

### బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్, బీజేపీ నాయకులు చిల్లర గా మాట్లాడొద్దని.. తమ జోలికి వస్తే తాట తీస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం కౌశిక్‌రెడ్డి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఓ గురుకుల పాఠశాలలో విద్యార్థిని సూసైడ్ చేసుకొని చనిపో యిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై మంత్రులు ఒక్కరైనా స్పదించారా..? అని ప్రశ్నించారు. తెలంగాణ వ్యాప్తంగా ఇప్పటి వరకు గురుకులాల్లో 110మంది విద్యార్థులు చనిపోయారని వా పోయారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన గురుకుల పాఠ శాలలపై రేవంత్‌రెడ్డికి అంత కోపం ఎందుకని ప్రశ్నించారు.

## అప్రమత్తమైన రవాణా శాఖ

- హైదరాబాద్‌లో ప్రైవేటు బస్సుల విస్తృత తనిఖీలు
- నిబంధనలు పాటించని 5 బస్సులపై కేసులు నమోదు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: కర్నూలు బస్సు ప్రమాద ఘటనతో తెలంగాణ రవాణా శాఖ అప్రమత్తమైంది. ప్రైవేటు బస్సులను అధికారులు తనిఖీ చేస్తున్నారు. విజయవాడ హైవే, బెంగళూరు హైవేపై ఆర్టీఏ బృందాలు విస్తృత తనిఖీలు చేపట్టాయి. రాజేంద్రనగర్ పరిధి గగన్ పహాడ్ వద్ద సోదాలు చేశారు. ఏపీ నుంచి వస్తున్న ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేశారు. వాహనాల్లోని ఫైర్ సేఫ్టీ, మెడికల్ కిట్లను పరిశీలించారు. నిబంధనలు పాటించని 5 ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేశారు. బస్సు అద్దం పగిలినా అలాగే నడుపుతున్న ట్రావెల్స్ బస్సును సీజ్ చేశారు. జడ్చర్ల వద్ద ఈ వాహనం రోడ్డుప్రమాదానికి గురైందని ప్రయాణికులు తెలిపారు. ఎల్బీ నగర్‌లోని చింతలకుంట వద్ద ఆర్టీఏ అధికారులు తనిఖీలు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన ట్రావెల్స్ బస్సును సీజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై తిరుగుతున్న మరో 4 బస్సులపై కేసులు నమోదు చేశారు.

## మంత్రి కొండా సురేఖతో ఎండోమెంట్ డైరెక్టర్ హరీష్ భేటీ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ ఎండోమెంటు డైరెక్టర్‌గా హరీష్, ఐఏఎస్, బాధ్యతలు స్వీకరించిన(అడిషనల్ చార్జ్) తర్వాత రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మంత్రి సురేఖ, హరీష్కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖకు హరీష్ కృతజ్ఞతలు చెప్పారు.

## తెలంగాణలో ఇంటర్ పరీక్షల తేదీలు ఖరారు

- ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు
- ఇంటర్ మొదటి సంవత్సరంలో కూడా ల్యాబ్స్, ప్రాక్టికల్ ఎగ్జామ్స్
- ఇంటర్ సిలబస్‌లోనూ మార్పులు
- ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ విద్యా విధానంలో మార్పులతో పాటు పరీక్షల తేదీలను ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య విడుదల చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో కూడా ల్యాబ్స్ , ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఉంటాయి.. అలాగే, ఇంటర్ సిలబస్ లోనూ మార్పులు చేసినట్లు ప్రకటించారు. 12 సంవత్సరాల తర్వాత మ్యాథ్స్, ఫిజిక్స్ కెమిస్ట్రీ, బొటనీ, జువాలాజీలో సిలబస్ లో మార్పులు జరిగాయని ప్రకటించారు. హ్యూమానిటీస్ సబ్జెక్టుల్లో యాక్టివిటీ బేస్డ్ సిలబస్ ఏప్రిల్ మొదటి వారంలో బుక్స్ అందుబాటులోకి వస్తాయని ఇంటర్ బోర్డు సెక్రటరీ వెల్లడించారు. అలాగే, కొత్త కోర్స్( హెచ్ఈసీ, సీఈసీ లాగానే) ఏసీఈ కోర్స్ ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య చెప్పుకొచ్చారు. ఇంగ్లీష్ లో ఉన్నట్టు గానే మిగతా లాంగ్వేజెస్ లోనూ ప్రాక్టికల్స్ ఉంటాయి. ఇకపై 80 మార్కులు ఎక్స్‌టర్నల్, 20 మార్కులు ఇంటర్నల్ మార్కులుగా ఉంటాయన్నారు. ల్యాబ్ ప్రాక్టికల్స్ ప్రతి సంవత్సరం 15 మార్కుల చొప్పున నిర్వహించనున్నారు. అంతేకాకుండా, ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నట్లు ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు.

## కవిత వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ వెంకట్ ఫిర్యాదు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మాజీ ఎమ్మెల్సీ కవిత గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై చేసిన ఆరోపణల విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ నారాయణగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సెప్టెంబర్ 2న కవిత చేసిన ఆరోపణలపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని కోరుతూ ఆయన ఈ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు అనంతరం ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మీడియాతో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అవినీతి జరిగినట్లు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె అయిన ఎమ్మెల్సీ కవిత స్వయంగా ఆరోపించారని గుర్తు చేశారు. ఓ నలుగురు వ్యక్తులు కేసీఆర్‌కు తెలియకుండానే రాష్ట్ర సంపదను రాబందుల్లా దోచేశారని కవిత ఆధారాలతో ఆరోపించారు అని వెంకట్ పేర్కొన్నారు. ఇదే అంశంపై నారాయణగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని చెప్పాం. గత ప్రభుత్వంలో దోచుకున్న సొమ్మును రాబట్టి వాటితో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తాము అని బల్మూర్ వెంకట్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు బాకీ పడినట్లు బీఆర్ఎస్ 'బాకీ కార్డుల' ఆరోపణలతో ప్రచారం చేస్తుండటంపై వెంకట్ మండిపడ్డారు. నిజానికి రాష్ట్రాన్ని పదేళ్లు దోచుకుతిన్నది అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. వారు దోచుకున్న ఆ అవినీతి సొమ్ము వెలికి తీస్తే రాష్ట్ర ప్రజలకు మేలు చేయవచ్చు అని ఆయన స్పష్టం చేశారు. కవిత ఆరోపణలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## గుండాలకి రక్షణ కల్పిస్తున్న ప్రభుత్వం




### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫైర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో గుండాలకు కాంగ్రెస్ ప్రభుత్వం రక్షణ కల్పిస్తోందని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ నేత బాబా ఫసీయుద్దీన్‌కు ఇద్దరు గన్‌మెన్‌లను ఎందుకు ఇచ్చారు..? అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ర్యాలీలో వ్యభిచార గృహం నడిపిన అఖిల్ ఫైల్వాన్ ఎందుకు ఉన్నారని నిలదీశారు. శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. ఐఏఎస్ అధికారి రిజ్వీ విషయం అసదుద్దీన్ ఒవైసీ, అక్బరుద్దీన్ ఒవైసీలకు పట్టదా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. దయచేసి ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అక్రమ ఆదేశాలని పాటించవద్దని సూచించారు. అధికారులు చట్టప్రకారం నడుచుకోవాలని కోరారు. ఓ గురుకుల పాఠశాలలో అమ్మాయి చనిపోతే కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అసలు మానవత్వం లేదని ఫైర్ అయ్యారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ మంత్రులు జోరుగా తిరుగుతున్నారని.. గురుకులాల్లో ఉండే పిల్లల పరిస్థితి ఏంటి.. వారి సమస్యలను పట్టించుకోరా..? అని ప్రశ్నించారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. గురుకులాల్లో ఇప్పటివరకు 110 మంది పిల్లలు చనిపోతే వాళ్ల కుటుంబాల వద్దకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెళ్లే బాధ్యత లేదా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలన గాలికి వదిలేశారని మండిపడ్డారు. గురుకులాల్లోని 110మంది విద్యార్థుల సమస్యలని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఓ జూవైనల్ హోమ్‌లో 10మంది చిన్నారులపై అత్యాచారం జరిగితే మంత్రి సీతక్క ఎందుకు స్పందించలేదని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నలవర్షం కురిపించారు.

## హైదరాబాద్ ఓఆర్ఆర్‌పై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా..

- పలువురికి గాయాలు, ఆస్పత్రికి తరలింపు..
- మియాపూర్ నుంచి గుంటూరు వెళ్తుండగా ప్రమాదం



తెలంగాణ బ్యూరోప్రతినిధి: హైదరాబాద్ లో మరో ప్రైవేట్ బస్సు బోల్తా పడింది. పెద్ద అంబర్‌పేట్ ఔటర్ రింగ్ రోడ్డు దగ్గర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడగా, ప్రమాద సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తుంది. మియాపూర్ నుంచి గుంటూరు వెళ్తుండగా నియో గో ట్రావెల్స్ బస్సు (ఏపి 39 యుపి 1963) ఔటర్ రింగ్ రోడ్డుపై నుంచి సర్వీస్ రోడ్డుపై నుంచి కిందకు దిగుతుండగా బోల్తా పడింది. అయితే, పఠాన్‌చెరువు దగ్గర ఔటర్ రింగ్ రోడ్డు ఎక్కి, పెద్ద అంబర్‌పేట్ వద్ద కిందికి దిగుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఇక, ఈ ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, స్థానికులు, ఔటర్ రింగ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులను సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, శేరిలింగంపల్లి సర్కిల్-20, ఎస్ఎల్‌పి జోన్:GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.32/EE/CIR-20/SLPZ/GHMC/1-4/2025-26, తేది: 25-10-2025
పని పేరు: సివిల్ పనులు. అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 100.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం : 27-10-2025 మ॥ 3.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 01-11-2025 ఉ॥ 11.30 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ - 20, ఎస్ఎల్‌పి జోన్, GHMC, సెల్: 900115410.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-20, GHMC
DIPR.RO.No.9738-PP/CL/Advt/1/2025-26 , Dt: 25-10-2025

# బబుల్ భూతం' ప్రపంచాన్ని కబళించబోతుందా?

ఆర్థిక చరిత్రలో ప్రతిసారి పెద్ద మార్పు వచ్చినప్పుడు, దాని వెనుక ఒక పెద్ద బబుల్ ఉండి తీరుతుంది. 1990లలో డాట్ కామ్ బబుల్ వచ్చినప్పుడు, సరైన వ్యాపారం, లాభాలు లేని ఇంటర్నెట్ కంపెనీల షేర్లను కొనేందుకు పెట్టుబడిదారులు పిచ్చిగా పరుగులు పెట్టారు. ఆ తర్వాత 2008లో, సబ్ ప్రైమ్ లోన్ బబుల్ ,ఇళ్ల ధరలు పెరుగుతాయనే అంచనాతో స్తోమత లేనివారికి కూడా ఇచ్చిన అప్పుల వల్ల రియల్ ఎస్టేట్ బబుల్ పగిలి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైంది. ఈ రెండు సందర్భాలలో జరిగిన తప్పు ఒకటే: వాస్తవ విలువకు మించి ఆశతో పెట్టుబడులు పెట్టడం. ఇప్పుడు, అదే అతి నమ్మకం మరియు అతి విలువ కృత్రిమ మేధస్సు రంగంలో కేంద్రీకృతమవుతోందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం అమెరికా స్టాక్ మార్కెట్ను నడిపిస్తున్నది కొద్ది సంఖ్యలో ఉన్న అతిపెద్ద టెక్నాలజీ సంస్థలే. వీటిని 'మ్యాగ్నిఫిసెంట్ సెవెన్'అని పిలుస్తున్నారు. ఈ సంస్థలలో ఎన్విడియా, ఆపిల్, మైక్రోసాఫ్ట్ వంటివి ఉన్నాయి. ఈ కంపెనీలలో కొన్నింటి మార్కెట్ విలువ అసాధారణంగా పెరిగి మూడు ట్రిలియన్ డాలర్ల (సుమారు 250 లక్షల కోట్ల రూపాయలు) స్థాయిని కూడా దాటింది. అమెరికాలోని ప్రముఖ స్టాక్ సూచీలో (ఎస్ అండ్ పి 500) ఈ కొన్ని కంపెనీల వాటా 30 శాతం కంటే ఎక్కువగా ఉంది. ఈ సంస్థల షేర్ల ధరలు పెరిగితే మార్కెట్ పెరుగుతుంది, అవి తగ్గితే మార్కెట్ మొత్తం పడిపోతుంది. అందుకే అమెరికా ఆర్థిక వ్యవస్థ ఈ కొన్ని సంస్థల లాభాలపైనే ఆధారపడి ఉందనే అభిప్రాయం బలపడుతోంది. ఈ ఏడు సంస్థలు (ఆపిల్, మైక్రోసాఫ్ట్, ఎన్విడియా వంటివి) కలిసి సుమారు 13 ట్రిలియన్ డాలర్లకు పైగా మార్కెట్ విలువను కలిగి ఉన్నాయి. అంటే, అమెరికా స్థూల దేశీయోత్పత్తి (జిడిపి ) $30 ట్రిలియన్ డాలర్లలో సగానికి దగ్గరగా ఈ కొన్ని కంపెనీల వాటానే ఉంది. ఇంత పెద్దస్థాయిలో ఆర్థిక శక్తి కేంద్రీకృతం కావడం చరిత్రలో అరుదు. ఈ సంస్థల మార్కెట్ విలువ అమాంతం పెరగడం వెనుక కేవలం వినియోగదారుల డిమాండ్ మాత్రమే కాకుండా, కొంత కృత్రిమ డిమాండ్ (సహజమైనది కాని డిమాండ్) కూడా ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధస్సు) రంగంలో పెట్టుబడులు భారీగా పెరిగాయి. దీనికి ఉదాహరణ ఏమిటంటే, ఒక పెద్ద టెక్నాలజీ కంపెనీ, తాను తయారుచేసే చిప్లను (మైక్రోప్రాసెసర్లను) కొనుగోలు చేసేందుకు మరొక ఏఐ స్టార్టప్లో పెట్టుబడి పెట్టడం. ఆ స్టార్టప్ అదే డబ్బును తిరిగి ఆ పెద్ద కంపెనీకి చిప్ల కొనుగోలుకు ఉపయోగిస్తుంది. ఇలా, ఫండ్ మేనేజర్లు (పెట్టుబడిని నిర్వహించేవారు), మ్యూచువల్ ఫండ్స్ (ఉమ్మడి నిధులు) వంటి సంస్థల ద్వారా లేదా కంపెనీల మధ్య పరస్పర పెట్టుబడుల (ఒకరిలో ఒకరు పెట్టుబడి పెట్టుకోవ డం) ద్వారా కృత్రిమంగా డిమాండ్ సృష్టించబడుతోంది. ఇది పాత డాట్ కామ్ బుడగ సమయంలో జరిగిన 'వెండర్ ఫైనాన్సింగ్' (ఉత్పత్తిదారులే కొనుగోలుదారులకు అప్పు ఇవ్వడం) పద్ధతిని గుర్తుచేస్తుంది. అమెరికా ఆర్థిక వృద్ధిలో ఈ టెక్ దిగ్గజాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇవి అధిక సంఖ్య లో ఉద్యోగాలను కల్పిస్తూ, భారీ స్థాయిలో పరిశోధన మరియు అభివృద్ధి లో పెట్టుబడులు పెడుతున్నాయి. ఫలితంగా, దేశం యొక్క సాంకేతిక ఆవి ష్క రణలలో (టెక్ ఇన్నోవేషన్లో) ముందుంటున్నాయి. అయితే, ఈ సంస్థల ఆధిపత్యమే సమీప భవిష్యత్తులో ఇంకో బబుల్ కి కారణమయ్యే పరిస్థితులు కనబడుతున్నాయి. ఈ కంపెనీల మధ్య జరుగుతున్న పరస్పర పెట్టుబడుల ద్వారా సృష్టించబడుతున్న కృత్రిమ డిమాండ్ కారణంగా, వాటి ఆదాయ గణాం కాలు (రెవెన్యూ ఫిగర్స్) భారీగా కనిపిస్తున్నాయి. ఈ గణాంకాలను చూసి, మ్యూచు వల్ ఫండ్స్ వంటి పెట్టుబడి సంస్థలు తమ వేల కోట్ల డబ్బును ఈ కొన్ని షేర్లలోనే పెడుతు న్నాయి.కంపెనీలు ఇలా చేయడం వెనుక ముఖ్య ఉద్దేశం తమ ఆదాయ గణాంకాలను భారీగా చూపించుకోవడమే. ఈ అద్భుతమైన ఆదాయ వృద్ధిని చూసి, మ్యూచువల్ ఫండ్స్ వంటి పెద్ద పెట్టుబడి సంస్థలు తమ ఖాతాదారుల వేల కోట్ల డబ్బును ఈ టెక్ షేర్లలోకే మళ్లిస్తాయి. ఈ భారీ కొనుగోళ్ల వల్లే షేర్ల ధరలు వాటి నిజమైన సంపాదన కంటే విపరీతంగా పెరిగిపోయి బుడగలా ఉబ్బుతాయి. డాట్ కామ్ బుడగ సమయంలో, నష్టాల్లో ఉన్న కంపెనీల పరిస్థితిలా కాకుండా, ఇప్పుడు ఈ పెద్ద సంస్థలకు ఇతర వ్యాపారాల ద్వారా బలమైన ఆదాయం ఉన్నప్పటికీ, ఏఐ ద్వారా రాబోయే లాభాలపై అతిగా అంచనా వేయడం వల్లే ఈ అతి విలువ ఏర్పడింది. ఒకవేళ ఈ ఏఐ టెక్నాలజీపై పెట్టిన భారీ పెట్టుబడుల నుంచి ఆశించినంత వేగంగా లేదా విస్తృతంగా లాభాలు రాకపోతే, లేదా ఈ సాంకేతికత అన్యాయం నెమ్మదిస్తే, ఈ బుడగ పగిలిపోయే ప్రమాదం ఉంటుంది. ఈ బుడ గ పగిలితే, అమెరికా స్టాక్ మార్కెట్లో భారీ పతనం సంభవిస్తుంది. ఇది అమెరికాలోని సామా న్య పౌరుల పెన్షన్ ఫండ్స్, పొదుపు ఖాతాలపై తీవ్ర ప్రభావాన్ని చూపి, వారి ఆర్థి క పరిస్థితిని దెబ్బతీస్తుంది. కొనుగోలు శక్తి తగ్గడం వల్ల దేశంలో మాంద్యం రావొచ్చు, అలాగే, అమెరికన్ మార్కెట్ పడిపోతే, ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు ఉపసంహరించు కోవడం మొదలై, ఇది ఇతర దేశాల మార్కెట్లను కూడా కుదిపేస్తుంది. కాబట్టి, ప్రస్తుత మార్కెట్ ఉత్సాహం వెనుక ఉన్న కృత్రిమ డిమాండ్ ప్రమాదాన్ని మనం అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.

డాట్ కామ్ బబుల్ తో పోలిస్తే, ప్రస్తుత పరిస్థితి కొంచెం భిన్నంగా ఉంది. అప్పట్లో నష్టాల్లో ఉన్న చిన్న స్టార్టప్ కంపెనీలు విలువలు ఆకాశానికి చేరాయి. కానీ, ఎన్విడియా, ఆపిల్ వంటి ప్రస్తుత అతిపెద్ద టెక్నాలజీ సంస్థలు అత్యధిక లాభాలను ఆర్జిస్తున్నాయి, వాటికి బలమైన ఆర్థిక పునాదులు ఉన్నాయి. అయితే, వాటి స్టాక్ (వాటా) విలువలు మాత్రం వాటి వాస్తవ సంపాదన కంటే చాలా ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఒకవేళ ఏఐ నుండి ఆశించినంత వేగంగా లేదా విస్తృతంగా లాభాలు రాకపోతే, లేక ఏఐపై పెట్టుబడులు పెట్టిన కంపెనీల నుంచి నిరాశ ఎదురైతే, ఈ అధిక విలువలు పడిపోవడానికి ఎక్కువ అవకాశం ఉంది.

ఈ బబుల్ తీవ్రమైన ప్రభావం అమెరికా ఉద్యోగ రంగంపై పడుతుంది. షేర్ల ధరలు ఆకస్మికంగా పడిపోయి, కంపెనీలు ఆర్థిక ఒత్తిడికి లోనైనప్పుడు, అవి మొదటగా తమ పెట్టుబడులను మరియు కొత్త నియామకాలను నిలిపివేస్తాయి. ఆ తర్వాత, తమ ఖర్చులను తగ్గించుకునే క్రమంలో పెద్ద ఎత్తున ఉద్యోగుల తొలగింపులు జరుగుతాయి. గత సంక్షోభాల మాదిరిగానే, ఈసారి కూడా టెక్నాలజీ మరియు దాని అనుబంధ రంగాలలో నిరుద్యోగం విపరీతంగా పెరుగుతుంది. ఈ ఉద్యోగాల కోత ప్రజల కొనుగోలు శక్తిని తగ్గించి, ఇది చిల్లర వ్యాపారం, సేవల వంటి ఇతర రంగాలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.

అంతేకాకుండా, ఈ సంక్షోభం అమెరికా పౌరుల పొదుపు మరియు పదవీ విరమణ నిధులపై (వృద్ధాప్య నిధులపై) తీవ్ర ప్రభావం చూపుతుంది. చాలా మంది అమెరికన్లు తమ భవిష్యత్తు కోసం దాచుకునే డబ్బును ఉమ్మడి నిధుల ద్వారా ఈ అతి విలువైన టెక్నాలజీ షేర్లలోనే పెట్టుబడి పెట్టి ఉంటారు. ఈ షేర్ల విలువ ఒక్కసారిగా పడిపోతే, నిమిషాల్లో వారి జీవితకాల పొదుపులో ఎక్కువ భాగం కోల్పోతారు. ఆర్థిక స్థిరత్వం దెబ్బతినడం వల్ల, ప్రజలు తమ ఖర్చులను తగ్గించుకుంటారు. అమెరికా జీడీపీలో అధిక భాగం వినియోగంపైనే ఆధారపడి ఉంది కాబట్టి, ఈ వినియోగం తగ్గడం మొత్తం ఆర్థిక వృద్ధిని తీవ్రంగా దెబ్బతీసి, దేశాన్ని ఆర్థిక మాంద్యం దిశగా నడిపిస్తుంది.

ఈ ప్రభావం ప్రపంచవ్యాప్తంగా కూడా విస్తరిస్తుంది. అమెరికన్ మార్కెట్లో అస్థిరత ఏర్పడితే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెద్ద పెట్టుబడి సంస్థలు భయంతో తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటాయి. దీనినే విదేశీ సంస్థాగత పెట్టుబడుల ఉపసంహరణ అంటారు. ఈ ప్రభావంతో భారతదేశం వంటి ఇతర దేశాల స్టాక్ మార్కెట్లు కూడా భారీగా పడిపోతాయి. మరోవైపు, అమెరికాలో వినియోగం తగ్గడం వల్ల, ఇతర దేశాలు అమెరికాకు చేసే ఎగుమతులు తగ్గిపోతాయి. దీంతో ఆయా దేశాల ఉత్పత్తి రంగం దెబ్బతిని, వారి ఆర్థిక వృద్ధి రేట్లు తగ్గుతాయి. అంతర్జాతీయంగా డాలర్ విలువ పెరిగి, ఇతర దేశాల కరెన్సీల విలువ పడిపోతుంది. దీనివల్ల ఆయా దేశాలకు దిగుమతులు మరియు అప్పుల చెల్లింపులు మరింత భారమవుతాయి, ఇది ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక కష్టాలకి దారి తీస్తుంది.

ఈ బబుల్ గనుక పగిలితే,అమెరికా ఆర్థిక వ్యవస్థకు మరియు ప్రపంచ మార్కెట్లకు ఒక పెను ప్రమాదం. కొన్ని టెక్ దిగ్గజాల అత్యధిక విలువ, కృత్రిమ డిమాండ్లో పెరిగినప్పుడు, అది ఎప్పుడో ఒకప్పుడు కుప్పకూలడం ఖాయం. ఆ పతనం సంభవించినప్పుడు, ఉద్యోగాల కోత, పదవీ విరమణ పొదుపుల నష్టం వంటి తీవ్ర పరిణామాలు తప్పవు. కాబట్టి, ప్రభుత్వాలు, ఆర్థిక సంస్థల మరియు పెట్టుబడిదారులు... అందరూ అతి నమ్మకాన్ని వీడి, వివేకవంతమైన నియంత్రణలు మరియు జాగ్రత్తతో కూడిన పెట్టుబడుల వైపు దృష్టి సారించడమే ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ఏకైక మార్గం. వాస్తవ విలువ ఎప్పుడూ తాత్కాలిక ఉత్సాహం కంటే బలంగా ఉంటుందనే సత్యాన్ని గుర్తించాలి.ప్రభుత్వాలు మరియు ఆర్థిక నియంత్రణ సంస్థలు ఈ అతి విలువపై కఠినమైన నిఘా ఉంచి, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. వ్యక్తిగత పెట్టుబడిదారులు కూడా అత్యాశను విడిచిపెట్టి, తమ సంపదను కాపాడుకోవడానికి సురక్షితమైన ప్రణాళికలతో ముందుకు సాగడం తప్పనిసరి. లేదంటే, గతంలో లాగే ఈ బబుల్ పతనం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దారుణంగా కుదిపే ప్రమాదం ఉంది.

# పెట్టుబడులు సరే... పాలనపై దృష్టి ఏది?

- పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధి, విదేశీ భాగస్వామ్యాలు రాష్ట్ర అభివృద్ధికి కీలకం
- అంతర్జాతీయ టెక్ దిగ్గజాలను ఆకర్షించడం ద్వారా ట్రిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులు
- భద్రతా ప్రమాణాల లోపం, రోడ్డు నియంత్రణ లోపాలపై కనిపించని శ్రద్ధ
- ప్రమాద సమయంలో సానుభూతి సందేశాలతో,నష్ట పరిహారాలతో సరిపెట్టుకోవడంతో సరి
- సమస్యలు, భద్రతా సమస్యలు, న్యాయ అమలు లోపాలపై ప్రజల ఆందోళనలు




తేజస్వి
హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్లో రాజకీయ దృశ్యం మరోసారి విమర్శల మయం అయింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యూఏఈలో పెట్టుబడుల యాత్రలో ఉండగా, ఆయన కుమారుడు నారా లోకేష్ ఆస్ట్రేలియాలో ఉన్నారు. పెట్టుబడుల కోసం తిరగడం ప్రభుత్వానికి అవసరమే. పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధి, విదేశీ భాగస్వామ్యాలు రాష్ట్ర అభివృద్ధికి కీలకమైనవే. కానీ అదే సమయంలో, ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న సంఘటనలు, ప్రజల సమస్యలు, భద్రతా సమస్యలు, న్యాయ అమలు లోపాలు ఈ ప్రభుత్వ చర్యలతో పోలిస్తే తక్కువ శ్రద్ధతో జరుగుతున్నాయని భావించబడుతోంది.

కర్నూల్ జిల్లాలో జరిగిన బస్ అగ్నిప్రమాదంలో ఇరవైకి పైగా ప్రాణాలు బలయ్యాయి. బస్ లో ఉన్న ప్రయాణికులు నిద్రలో ఉండగా, ఒక బైక్ ఢీకొని బస్ పూర్తిగా మంటల్లో కాలి బూడిదైంది. భద్రతా ప్రమాణాల లోపం, రోడ్డు నియంత్రణ లోపంలే ఇటువంటి ఈ ఘటనను మరింత విషాదంగా మార్చాయి. ఇలాంటి ప్రమాదాల సమయంలో ప్రభుత్వ యంత్రాంగం తక్షణ చర్యల కంటే సానుభూతి సందేశాలతో,నష్ట పరిహారాలతో సరిపెట్టుకోవడం ప్రజలలో అసంతృప్తిని పెంచుతోంది.

తునిలో ఒక మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటన రాష్ట్రాన్ని కుదిపేసింది. పోలీసులు పట్టుకున్న నిందితుడు నారాయణరావు కస్టడీలో ఉండగానే చెరువు లోకి దూకి చనిపోయాడు. ఈ ఘటన విచారణ, భద్రతా వ్యవస్థ, మహిళా రక్షణ వంటి అంశాలపై ప్రభుత్వం మౌనం పాటించడం ఆందోళన కలిగిస్తోంది.ప్రతీ ఘటన తర్వాత ఆగ్రహం వెల్లువెత్తుతుంది, కానీ మార్పు మాత్రం జరగడం లేదు.బీసీ ప్రజల మనసుల్లో నిలిచిపోయిన ప్రధాన ప్రశ్న కడప, నెల్లూరు, విశాఖ వంటి జిల్లాల్లో కూడా ఇటీవల చిన్నారులపై అత్యాచారాలు, కుటుంబ హత్యలు, స్త్రీలపై దాడులు చోటుచేసుకున్నాయి. నేరాలపై కఠిన చర్యలు తీసుకోవడంలో పోలీసులు, ప్రభుత్వం రెండూ వెనుకబడి ఉన్నట్లు కనిపిస్తోంది.పాలకులు విదేశాల్లో పెట్టుబడులు వెతికేటప్పుడు రాష్ట్ర ప్రజలు భద్రత కోల్పోతున్నారనే ఇది ప్రభుత్వ ప్రాధాన్యతలపై పెద్ద ప్రశ్న.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరోసారి పెట్టుబడుల ఆకర్షణలో వేగం పుంజుకుంది. ఆయన విదేశీ పర్యటనలు మరియు అంతర్జాతీయ సమావేశాల ద్వారా రాష్ట్రానికి ముఖ్యంగా టెక్నాలజీ రంగంలో భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. ఈ పర్యటనల ఫలితంగా, విశాఖపట్నం (వైజాగ్) నగరం త్వరలో భారతదేశ డేటా సెంటర్ రాజధానిగా ఎదగడానికి మార్గం సుగమం అవుతోంది. ఇక్కడ వస్తున్న ట్రిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులు, అంతర్జాతీయ టెక్ దిగ్గజాలను ఆకర్షించడం ద్వారా వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చనున్నాయి. ఏపీని టెక్నాలజీ మరియు పారిశ్రామిక హబ్గా మార్చాలనే ప్రభుత్వలక్ష్యం నెరవేరుతుందనే ఆశాభావం కనిపిస్తోంది.ప్రభుత్వం యొక్క క్రియాశీలక విధానాలు, సులభతర వాణిజ్య విధానాల మెరుగుదల మరియు మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టడం వల్ల విదేశీ కంపెనీలు ఏపీ వైపు చూస్తున్నాయి. డేటా సెంటర్లు అంటే, వేలాది సర్వర్లు మరియు క్లౌడ్ కంప్యూటింగ్ సౌకర్యాలను నిర్వహించే భారీ కేంద్రాలు. ఇవి కేవలం సాంకేతిక పెట్టుబడులు మాత్రమే కాకుండా, విద్యుత్ సరఫరా, నెట్వర్క్ కనెక్టివిటీ, భద్రత వంటి అనుబంధ రంగాల అభివృద్ధికి కూడా తోడ్పడతాయి. ఈ పెట్టుబడులు రావడం అనేది, కేవలం కొన్ని రోజుల్లో సాధించిన విజయం కాదు, ప్రభుత్వ దీర్ఘకాలిక విజన్ మరియు నిరంతర ప్రయత్నాలకు నిదర్శనం. ఆర్థికంగా రాష్ట్రం నిలదొక్కుకోవడానికి, ఉద్యోగ అవకాశాలను పెంచడానికి ఈ సానుకూల వాతావరణం ఎంతగానో దోహదపడుతుంది.

పెట్టుబడుల ఆకర్షణలో సాధించిన విజయంతో సంతృప్తి చెందకుండా, రాష్ట్ర నాయకత్వం ప్రజల భద్రత మరియు అంతర్గత పాలనా వ్యవస్థలపై అదే స్థాయిలో దృష్టి సారించాలి. కేవలం ఆర్థిక వృద్ధిపైనే కాకుండా, పౌరుల ప్రాణాలకు రక్షణ కల్పించే వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన తక్షణ అవసరం ఉంది. ముఖ్యమంత్రి విదేశీ పర్యటనల్లో ఉన్నప్పుడు రాష్ట్రంలో కీలక పరిణామాలను ఎప్పటికప్పుడు సమీక్షించడానికి, బలమైన సమన్వయ యంత్రాంగాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలి. ఈ సమయంలో రాష్ట్ర పాలన వ్యవహారాల పగ్గాలు పట్టుకోవడానికి మరియు తక్షణ నిర్ణయాలు తీసుకోవడానికి క్యాబినెట్లో కొంతమంది మంత్రులకు అత్యవసర నిర్వహణకు ప్రత్యేక బాధ్యత ల

> ఆంధ్రప్రదేశ్లో రాజకీయ దృశ్యం మరోసారి విమర్శల మయం అయింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యూఏఈలో పెట్టుబడుల యాత్రలో ఉండగా, ఆయన కుమారుడు నారా లోకేష్ ఆస్ట్రేలియాలో ఉన్నారు. పెట్టుబడుల కోసం తిరగడం ప్రభుత్వానికి అవసరమే. పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధి, విదేశీ భాగస్వామ్యాలు రాష్ట్ర అభివృద్ధికి కీలకమైనవే. కానీ అదే సమయంలో, ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న సంఘటనలు, ప్రజల సమస్యలు, భద్రతా సమస్యలు, న్యాయ అమలు లోపాలు ఈ ప్రభుత్వ చర్యలతో పోలిస్తే తక్కువ శ్రద్ధతో జరుగుతున్నాయని భావించబడుతోంది.

అప్పగించాలి. ఈ ఏర్పాటు ద్వారా, నాయకత్వం రాష్ట్రంలో లేనప్పటికీ, పరిపాలనలో ఎటువంటి నిలిపివేత లేదా అలసత్వం ఉండకుండా నిరంతరం కొనసాగేలా చూడవచ్చు.పెట్టుబడుల రావడం రాష్ట్ర అభివృద్ధికి అవసరమే. కానీ అదే సమయంలో పాలనా బాధ్యతలను మరవడం ప్రమాదకరం. పెట్టుబడి దారులకు సురక్షిత వాతావరణం కావాలంటే ముందుగా ప్రజలకు భద్రత, న్యాయం, శాంతి అవసరం.రాష్ట్రం అభివృద్ధి దిశగా వెళ్లాలంటే పాలన ప్రజల దగ్గర ఉండాలి, కేవలం దౌత్య యాత్రల్లో కాదు.

2024 లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కూటమి ప్రభుత్వం విమర్శలు ఎదుర్కొంటూనే ఉంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీల ను అమలు చేయడంలో జరుగుతున్న జాప్యం ప్రధాన విమర్శగా మారింది. ముఖ్యంగా, నిత్యావసరాల ధరలను మరియు ఇంధన ధరలను తక్షణమే తగ్గిస్తామనే హామీలు ఆచరణలో నెరవేరకపోవడంతో, సామాన్య మరియు మధ్య తరగతి ప్రజల్లో తీవ్ర నిరాశ నెలకొంది. అలాగే, మహిళలకు ఆర్థిక సాయం వంటి కీలక సంక్షేమ పథకాల ప్రారంభానికి, వాటికి సంబంధించిన మార్గదర్శకాలపై స్పష్టత ఇవ్వడానికి సమయం తీసుకోవడం పట్ల కూడా ప్రజల్లో అసహనం వ్యక్తమవుతోంది.

ప్రస్తుత ప్రభుత్వంపై ఉన్న మరో బలమైన విమర్శ శాంతిభద్రతల నిర్వహణ మరియు రాజకీయ ప్రతీకారంపై అధిక దృష్టి పెట్టడం. ప్రతిపక్ష నాయకులు, మాజీ అధికారులు మరియు వ్యాపారవేత్తలపై పాత కేసులను తిరగదోడటం లేదా కొత్త కేసులు నమోదు చేయడం వంటి చర్యలు, ప్రభుత్వాన్ని ప్రతీకార రాజకీయాల వైపు మళ్లిస్తున్నాయనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ కారణంగా, పాలనా యంత్రాంగం ప్రజా సమస్యల కంటే, రాజకీయపరమైన అంశాలపైనే ఎక్కువ సమయం వెచ్చిస్తుందనే అభిప్రాయం ఉంది. దీనికి తోడు, కర్నూలు బస్సు ప్రమాదం, తుని అత్యాచార ఘటన వంటి కీలక ప్రజా భద్రతా సమస్యలు తలెత్తినప్పుడు పోలీసు మరియు పరిపాలనా యంత్రాంగం యొక్క చర్యలలో దురుకుదనం లోపించడం, ప్రభుత్వాన్ని విమర్శలకు గురి చేసింది. పౌర భద్రతకు తగినంత ప్రాధాన్యత ఇవ్వకుండా, రాజకీయ అంశాలపై దృష్టి పెట్టడం పట్ల ప్రజల్లో అసంతృప్తి ఉంది.

పాలన మెరుగుపరచడం పేరుతో ప్రభుత్వం తీసుకున్న కొన్ని నిర్ణయాలు కూడా అధికార యంత్రాంగంలో అస్థిరతను సృష్టించాయనే విమర్శ ఉంది. ఉన్నతాధికారుల బదిలీలు మరియు నియామకాలు విపరీతంగా పెరగడం వల్ల, కీలక ప్రభుత్వ విభాగాల్లో తాత్కాలికంగా నిర్ణయాలు తీసుకునే ప్రక్రియ మందగించిందనే అభిప్రాయం ఉంది. దీనివల్ల అభివృద్ధి పనులు మరియు పాలనా కార్యక్రమాలు వేగం పుంజుకోవడానికి బదులు, కొంత ఆలస్యం అవుతున్నాయి. అదే విధంగా, గత ప్రభుత్వంలో అమలు చేసిన కొన్ని ప్రజాకర్షక పథకాలను రద్దు చేయడం లేదా వాటిని నిలిపివేయడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ చర్యలను రాజకీయనిర్ణయంగానే చూస్తున్నప్పటికీ, ప్రజా సంక్షేమకోణంలో చూడటం లేదనే విమర్శలు ప్రతిపక్షాల నుంచి ఎదురవుతున్నాయి.చివరికి, అమరావతిని ఏకైక రాజధానిగా అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, రాజధాని నిర్మాణానికి అవసరమైన భారీ నిధుల సమీకరణ మరియు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక విషయంలో ఇప్పటికీ అస్పష్టత నెలకొని ఉంది. దీంతో రాజధాని ప్రాంతంలో అభివృద్ధి పనులు ఆశించిన వేగాన్ని అందుకోవడం లేదనే నిరాశ అమరావతి రైతులు మరియు స్థానిక ప్రజల నుంచి వ్యక్తమవుతోంది. మొత్తం మీద, ఆర్థిక పెట్టుబడులను ఆకర్షించడంలో ప్రభుత్వం కొంత సానుకూలత చూపినప్పటికీ, సంక్షేమం, పౌర భద్రత, శాంతిభద్రతల నిర్వహణ, మరియు పాలనా స్థిరత్వం వంటి అంతర్గత అంశాలపై కఠినమైన మరియు తక్షణ దృష్టి పెట్టడంలో ప్రభుత్వం విఫలమైందనే అభిప్రాయం ప్రజల్లో బలంగా ఉంది.

శాంతిభద్రతల బలోపేతం అనేది నిరంతర ప్రక్రియగా ఉండాలి. తుని అత్యాచార ఘటన వంటి దారుణ నేరాలకు ఏమాత్రం తావు లేకుండా ఉండేందుకు, మహిళలు మరియు మైనర్ల భద్రత కోసం పోలీసు వ్యవస్థను ఆధునీకరించడం అత్యవసరం. నిఘా వ్యవస్థను మెరుగుపరచడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం మరియు నిత్యం పటిష్టమైన గస్తీని ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను అదుపు చేయాలి. అలాగే, కర్నూలు బస్సు ప్రమాదం వంటి విషాదాలు పునరావృతం కాకుండా, రవాణా రంగంలో కఠినమైన చర్యలు తీసుకోవాలి. ప్రైవేట్ (ట్రావెల్స్) బస్సులలో అగ్ని ప్రమాద నివారణ పరికరాలు మరియు అత్యవసర ద్వారాల విషయంలో రవాణా శాఖ తరచూ తనిఖీలు నిర్వహించి, నిబంధనలు పాటించని వాహనాలపై కఠినంగా వ్యవహరించాలి. ప్రయాణీకుల భద్రతకు ఏమాత్రం లోపం వచ్చినా, సంబంధిత యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ వ్యవస్థల్లో పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని పెంచడం అత్యంత కీలకం. ఏదైనా విపత్తు సంభవించినప్పుడు లేదా పాలనా వైఫల్యాలు బయటపడినప్పుడు, కేవలం విచారణకు ఆదేశించి ఊరుకోకుండా, అధికారుల వైఫల్యాలపై తక్షణమే పూర్తిస్థాయి విచారణ జరిపించాలి. వీధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా, వ్యవస్థలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యత పట్ల మరింత అప్రమత్తంగా ఉండేలా చూడాలి. ఈ నిజాయితీతో కూడిన చర్యల ద్వారానే ప్రభుత్వ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం పెరుగుతుంది. పెట్టుబడులను ఆకర్షించే దృష్టితో పాటు, ప్రజలకు సురక్షితమైన మరియు సక్రమమైన పాలన అందించడం అనేది ఏ ప్రభుత్వానికైనా పరమ కర్తవ్యం.

# బీసీలకి మిత్రులు ఎవరు? శత్రువులు ఎవరు?




బి పుల్లెంల గణేష్
9553041549

- అతిపెద్దది కుల గణనతో కూడిన జన గణన సమస్య
- శాశ్వత పరిష్కారం మార్గం చూపించకుండా ఎత్తులు వేస్తున్న పాలకులు
- బీసీ కులాల అభివృద్ధి వ్యతిరేకులుగా మారుతున్న రాజకీయ పక్షాలు
- 50% రిజర్వేషన్స్ మించకూడదన్న వాదన ఆధునిక అనాగరిక చర్య
- సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్త రంగాల్లో సమాన వాటా ఇవ్వాల్సిందే

భారతీయ పౌర సమాజంలో ప్రస్తుతం అంతర్గతంగా దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యల్లో అతిపెద్దది కుల గణనతో కూడిన జన గణన. మరి ముఖ్యంగా చెప్పాలంటే బీసీ కులాల సమస్యలే నేడు దేశ సమస్య మరి ఇంత పెద్ద సమస్యకి శాశ్వత పరిష్కార మార్గం చూపించకుండా, అగ్రకుల పాలకవర్గాల తరతరాలుగా బీసీ ల స్థితిగతులను మార్చడానికి పాటుపడడం లేదు, అంటే ఉద్దేశపూర్వకంగానే ఆయా రాష్ట్రాలను, కేంద్రాన్ని పాలిస్తున్న అగ్రకుల పాలకవర్గాల పార్టీలకతీతంగా బీసీ కులాల అభివృద్ధి వ్యతిరేకులుగా నిరూపించుకుంటున్నారు కదా. ప్రస్తుతం తెలంగాణ రాజకీయ సమీకరణ అంశాల్లో బీసీ కులాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు కల్పించాలనే అంశం విపరీతంగా చర్చకు వస్తున్నది, అందుకు ప్రధాన కారణం 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి కమిటీ తీర్మానంతో భాగంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తదనంతరం బీసీ కులాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్స్ కల్పిస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. అందులో భాగంగా ముందుగా వివిధ సామాజిక వర్గాల వారీగా కుల గణన చేపట్టి 56% బీసీ కులాలు,18% ఎస్సీ కులాలు,12% ఎస్టీ కులాలు,15% అగ్రకులాలు ఉన్నాయని లెక్కించడం జరిగింది.జనాభా ప్రాతిపదికన ఉండాల్సిన రిజర్వేషన్స్ సుప్రీం కోర్టు 50% పైబడి రిజర్వేషన్లు దాటకూడదని ఎక్కడ లేనప్పటికీ ఇందిరా సహాని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా తీర్పులో(1992) ప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో 50% రిజర్వేషన్లు మించకూడదని తీర్పునివ్వగా, నేడు స్థానిక సంస్థల్లో కూడా 50% రిజర్వేషన్లు మించకూడదని ఆధునిక అనాగరిక చర్యకు నిదర్శనం.ఎందుకంటే భారతదేశం అంటేనే వివిధ సంస్కృతుల సమ్మేళనం కాబట్టి జనాభా దామాషా ప్రకారం ప్రతి కులానికి వారి జనాభా ప్రకారం సామాజిక, రాజకీయ,ఆర్థిక ఇలా సమస్త రంగాల్లో సమాన వాటా దక్కాలి అదే స్వేచ్ఛ సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య పాద్ధతుల్లో ప్రభుత్వంలో కూడిన స్వాతంత్ర్య, గణతంత్ర రాజ్యానికి నిదర్శనం..! కాబట్టి భారతీయ కుల, మత అసమానత సమాజంలో సామాజిక రుగ్మతలని రూపు మాపడానికి సమ సమాజ నిర్మాణంలో భాగంగా భారత రాజ్యాంగంలో రిజర్వేషన్స్ పొందుపర చబడం వాటి ఉద్దేశం తప్ప, ఆర్థికంగా వెనుకబడ్డారని నెపంతో రిజర్వేషన్లు ఇవ్వడం రాజ్యాంగ మౌలిక సూత్రానికి విరుద్ధం, అయినప్పటికీ బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల్లో భాగంగా అగ్రకులాలని ఆకర్షించడానికి 5% కూడా లేని అగ్రకుల పేదల కోసం ఆర్థిక అంశాల పేరుతోన్ని జోడించి ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకురావడం అంటే ఒక రకంగా దేశంలో తరతరాలుగా ఏ ఆధారం లేక కడు పేదరికంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్ల అద్దుకుంటున్నారు.అగ్రకులాల నుండి ఎలాంటి సామాజిక రాజకీయ పోరాటాలు జరగనప్పటికీ కేంద్ర బీజేపీ ప్రభుత్వం రెండవ సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తదనంతరం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తీసుకొచ్చి, ఒక విధంగా అణగారిన వర్గాల రిజర్వేషన్స్ పెంచకుండా అగ్రకులాల అభివృద్ధికి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు మరింత ఉపయోగకరంగా ఉండడం గమనార్హం.

ఇకపోతే నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం 42% రిజర్వేషన్స్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకి ఇస్తామని జీవో.9ను తీసుకురావడం గమనార్హం.కానీ ఈ ఒక్క జీవో హైకోర్టులో టెక్నికల్ గా బలపడలేక కోర్టు ఈ ఒక్క అంశంపై స్టే ఇవ్వడం జరిగింది.ఈ తీర్పును వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లినా అక్కడ కూడా హైకోర్టు తీర్పును సమర్థించడం అంటే, తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ బీసీ ల 42% రిజర్వేషన్స్ పట్ల నిబద్ధతతో లేదని నిరూపించుకుంది. నిజంగా కాంగ్రెస్ పార్టీకి, అగ్ర నాయకత్వం ఐన రాహుల్ గాంధీ, రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ ల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి, నిబద్ధత ఉంటే కేంద్ర ప్రభుత్వంపై సామాజిక, రాజకీయ పోరాటం చేసి పార్లమెంటు చట్టం ద్వారా 9 వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్ల అంశాన్ని పెట్టించి శాశ్వత పరిష్కార మార్గం చూపే పక్షకవచం లాంటి రక్షణ చట్టాన్ని తేవాల్సి ఉండే, కానీ కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం, రాష్ట్ర నాయకత్వం బీసీ ల అభివృద్ధి పట్ల నిబద్ధతతో లేదని స్పష్టంగా నిరూపించిన అంశాలు. అదేవిధంగా రాష్ట్రంలో సామాజిక, రాజకీయ పోరాటం చేసే బీసీ సంఘాలు మరియు నాయకులు కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకి 42% రిజర్వేషన్స్ ఇవ్వాలనే అంశంపై దృష్టి పెడుతున్నారు తప్ప, విద్యా, ఉద్యోగ అంశాల్లో కూడా సమాజంలో 56% ఉన్న బీసీ లకు కనీసం 42% ఐన విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు ఇవ్వాలనే అంశంపై పోరాటం చేయకపోవడం ద్వారా రాష్ట్రంలో బీసీ సమాజంలో సరైన అవగాహన, చైతన్యం లేదని చెప్పడానికి నిదర్శనం. నాడు స్వాతంత్ర పోరాటంలో భాగంగా అంబేద్కర్ వెంట ఎస్సీ, ఎస్టీ లు ఉండబట్టే రాజ్యాంగబద్ధ విద్యా, ఉద్యోగ,రాజకీయ అంశాల్లో ఎస్సీ, ఎస్టీ లకు రిజర్వేషన్లు దక్కాయి.కానీ అంబేద్కర్ వెంట నడవకుండా, అగ్రవర్ణ నాయకుల పెత్తనం ఉండే కాంగ్రెస్ లోని గాంధీ, నెహ్రూల నాయకత్వం వైపే నాడు బీసీ లు విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లను సాధించుకోలేకపోయారు. తర్వాత మండల కమిషన్ ఉద్యమంలో బీసీలు అధికారం పొందని జనతా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు సాధించుకోలేక పోయారు. గతంలో మండల కమిషన్ సిఫార్సులని అమలు చేయాలని మాన్య శ్రీ కాన్షీరాం దాదాపు రెండు నెలల పాటు పార్లమెంట్ ముందు టెంట్ వేసుకొని ధర్నా చేయడం మూలంగా వి.పి.సింగ్ ప్రభుత్వం ఓబీసి లకి విద్య, ఉద్యోగాల్లో 27% రిజర్వేషన్లు ఇవ్వడానికి చర్య చేయడం గమనించడం. అందులో భాగంగానే ఆయా రాష్ట్రాల్లో ఉన్న బీసీ కులాలకు తగిన విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను ఇవ్వగలుగుతున్నాయి. కానీ ఒక తమిళనాడు రాష్ట్రంలో మాత్రం ఆ రాష్ట్రంలో ఉన్న సామాజిక, రాజకీయ చైతన్య మూలంగా పార్టీలకతీతంగా నాటి ముఖ్యమంత్రి జన జయలలిత కేంద్ర ప్రభుత్వంతో పోరాటి బీసీల కోసం 69% రిజర్వేషన్స్ సాధించుకొని రక్షణ కవచం లాంటి 9వ షెడ్యూల్లో పెట్టడం చూపించడం గమనార్హం. తమిళనాడు రాష్ట్రం మాదిరిగా తెలంగాణలో కూడా 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్స్ అంశాన్ని పెట్టించి బలమైన రక్షణ కవచం తీసుకురావాలని రిటైర్డ్ జడ్జి మరియు జాతీయ బీసీ కమీషన్ మాజీ చైర్మన్ జస్టిస్. ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ &గ్రూప్ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు టి. చిరంజీవులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డా. విశారదన్ మహారాజ్ బీసీ 42% రిజర్వేషన్స్ సాధన సమితి పేరుతో బలమైన సామాజిక, రాజకీయ పోరాటాలు చేస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

కానీ విచిత్రం ఏంటంటే "బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బంద్ కి రాష్ట్రంలోని బీజేపీ,బీఆర్ఎస్, ప్రభుత్వాన్ని నడిపే కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు వామపక్ష పార్టీల మద్దతు ఇవ్వడం జరుగుతుంది. డి.కానీ ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే రాష్ట్రంలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ఓట్లు, సీట్లు పెంచుకోవడానికి ఎన్ని రాజకీయ పోరాటాలు ఐన చేస్తారు. కానీ బీసీ ల విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో 42% రిజర్వేషన్స్ సాధించడం కోసం పార్టీలకి అతీతంగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడం కోసం పోరాటం అంటే అగ్రకుల పార్టీలలో ఉండే అధినేత పాలక వర్గాల మద్దతు ఉండే సామాజిక రాజకీయ అగ్రకుల సామాజిక వర్గాల స్వార్థ సుస్వార్థ ఏ విధంగా ఉంటుంది అభిప్రాయంగా నిరూపణ ఐయిందుకుంది.

కానీ రాష్ట్ర కాంగ్రెస్ నాయక లకి, బీఆర్ఎస్ నాయకులకు, బీజేపీ నాయకులకు బీసీల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి, నిబద్ధత ఉంటే ఎందుకు కేంద్ర ప్రభుత్వంపై బలమైన సామాజిక రాజకీయ పోరాటాలు చేసి బీసీ లకు 42% విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్స్ సాధించ లేకపోతున్నారు. ఇందులో ఉన్న సత్యాన్ని గ్రహించి 56% ఉన్న బీసీ సమా జం అగ్రకుల నాయకులకు అభిముఖంగా స్వతంత్ర, స్వార్థంతో స్వీయ రాజ కీయ వేదికతో పోరాటం చేసి బీసీ సమాజమే తమ హక్కులను సాధించుకోవాలి తప్ప, అగ్రకుల పార్టీ నాయకుల పై ఆధారపడడం అంటే, బలమైన జన బలా న్ని కలిగి ఉండి, తమ శక్తిని తామే తెలుసుకోలేకపోవడం అంటే బీసీ లు స్వీయ పరీక్ష చేసుకోవాలి..? మరి రేపు(18.10.2025) జరగబోయే రాష్ట్ర బంద్ కి రాష్ట్రంలోని అన్ని పార్టీలు మద్దతిస్తున్నాయంటే ఇక్కడ దోషి ఎవరు..? నిర్దోషి ఎవరు? బీసీ లకి శత్రువు ఎవరు.. మిత్రువు ఎవరు..? బీసీ సమాజం గ్రహించాలి.! కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి పైగా రాష్ట్రంలో ఉన్న బీజేపీ నాయకులు కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తీసుకురారు..? బీసీ ల 42% రిజర్వేషన్ల కల్పించ దంలో భాగంగా అదే విధంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వం పై పోరాడిఎందుకు పార్లమెంట్ చట్టంద్వారా 42% రిజర్వేషన్లు బీసీ సమా జం కోసం సాధించలేకపోతున్నారు. అంటే రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకి బీసీ లకు 42% రిజర్వేషన్స్ స్థానిక సంస్థలలో కాదు విద్యా, ఉద్యోగ అంశాల్లో కూడా సాధించాలనే నిబద్ధత లేదని నిరూపణ అవుతున్నది. కానీ రేపు జరగబోయే రాష్ట్ర బంద్ లో అన్ని పార్టీల నాయకులు పాల్గొంటున్నారు అంటే ఎవరికి వ్యతిరేకంగా..? ఇక్కడ బీసీ రిజర్వేషన్స్ అంశాన్ని 9 వ షెడ్యూల్లో పెట్టాలనేది కేంద్ర ప్రభుత్వమే కదా..! మరి కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని శత్రువుగా చూపించడంలో రాష్ట్రంలోని కాంగ్రెస్, బీఆర్ఎస్ వివిధ కుల సంఘాలు విఫలమవుతున్నట్లుగా నిరూపణ అవుతున్నది. మరి రాష్ట్ర బంద్ దేనికి వ్యతిరేకంగా పరిగణించాలి..? హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులకి అభిముఖంగానా..? రాజ్యాంగబద్ధమైన కోర్టుల తీర్పులకి అంశాలు బలంగా లేనప్పుడు రాజ్యాంగానికి లోబడే న్యాయబద్ధమైన తీర్పులు ఇస్తాయి కదా..! కోర్టు పరిశీలనకి నిలబడే బలమైన చట్టం తీసుకురావల్సిన బాధ్యత వివిధ రాజకీయ పార్టీలపైన, ప్రభుత్వాలపై ఉంటది కదా..!

కాబట్టి ఇకనైనా బీసీ సమాజం ఈ అగ్రకుల పాలక వర్గాలైన రెడ్డి,వెలమ,కమ్మ భూస్వామ్య రాజకీయ, పెట్టుబడిదారుల క్షుద్ర రాజకీయాలను గమనిస్తూ స్వీయ రాజకీయ పార్టీ వేదికగా స్వతంత్ర,స్వార్థ రాజకీయాలు చేస్తూ... ఉత్తరప్రదేశ్, బీహార్, తమిళనాడు వంటి బీసీ నాయకత్వం కలిగిన ప్రభుత్వాల ఆధర్యంలో మాదిరిగా తెలంగాణలో కూడా బీసీ కులాల ఆధ్వర్యంలో బలమైన నాయకత్వాన్ని నడిపిస్తూ, రాష్ట్రంలో అగ్రకులాలకి అభిముఖంగా బీసీ ల సామాజిక, రాజకీయ, సాంస్కృతిక చైతన్యాన్ని, ఐక్యతని ప్రదర్శించి రాష్ట్రం, కేంద్రంలో బీసీ ల నాయకత్వాన్ని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడే ఒక్క బీసీ లకే కాదు, ఎస్సీ, ఎస్టీల అణగారిన వర్గాల తరతరాల సకల సమస్యలకి శాశ్వత పరిష్కార మార్గం చూపబడుతాది అనే చారిత్రక సత్యాన్ని నేడు అణగారిన వర్గాల నాయకులు, అగ్రకుల ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, విద్యావంతులు, సామాన్య ప్రజలు సైతం గ్రహించాలనే చారిత్రక సత్యం.


పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గాని సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఇక రైళ్లలో డయాబెటిక్ ఆహారం



**రైల్వే బోర్డు కీలక నిర్ణయం: తక్షణమే అమల్లోకి..**

దేశంలో పెరుగుతున్న మధుమేహ రోగుల సంఖ్యకు దృష్టిలో ఉంచుకుని.. రైల్వే బోర్డు ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై రాజధాని, శతాబ్ది, దురంతో, వందే భారత్ ఎక్స్‌ప్రెస్ వంటి ప్రీమియం రైళ్లకు టిక్కెట్లు బుక్ చేసుకునేటప్పుడు, మీకు డయాబెటిక్ ఆహారం అవసరమని ముందుగానే సూచించవచ్చు. ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని రైల్వే బోర్డు వెల్లడించింది. రైల్వే బోర్డు సీనియర్ అధికారి దీని గురించి మాట్లాడుతూ, అన్ని ప్రీపెయిడ్ రైళ్లు ఇప్పుడు ఐదు రకాల ఆహార ఎంపికలను అందిస్తాయని తెలిపారు. అవి శాఖాహారం, మాంసాహారం, జైన్ భోజనం, డయాబెటిక్ శాఖాహారం, డయాబెటిక్ మాంసాహారం. దీని అర్థం డయాబెటిస్ ఉన్నవారికి శాఖాహారం %ఢ% మాంసాహారం రెండూ ఉంటాయి. భారతదేశంలో.. ప్రతి సంవత్సరం సగటున 1.6 మిలియన్ల మంది డయాబెటిస్ కారణంగా మరణిస్తున్నారు. ఈ నేపథ్యంలో.. రాజధాని ఎక్స్‌ప్రెస్, శతాబ్ది ఎక్స్‌ప్రెస్, దురంతో ఎక్స్‌ప్రెస్.. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లలో ఆహార ఎంపికలను విస్తరించాలని రైల్వే బోర్డు నిర్ణయించింది.

మధుమేహ రాజధానిగా భారత్!

భారతదేశం ప్రస్తుతం ప్రపంచ మధుమేహ రాజధానిగా గుర్తింపు పొందుతోంది. ఇక్కడ దాదాపు 220 మిలియన్ల మంది టైప్ 2 డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. కాగా ఈ సంఖ్య క్రమంగా పెరుగుతోంది. గతంలో వృద్ధులు మాత్రమే ఈ వ్యాధితో బాధపడేవారు. కానీ ఇప్పుడు యువకులు కూడా పెద్ద సంఖ్యలో దీనికి బలైపోతున్నారు. ది లాన్సెట్ 2023 నివేదిక ప్రకారం.. భారతదేశంలో 212 మిలియన్ల మంది డయాబెటిక్ రోగులు ఉన్నారు. ఈ సంఖ్య చైనాలో 149 మిలియన్లు, యునైటెడ్ స్టేట్స్‌లో కేవలం 42 మిలియన్లు మాత్రమే. దీని అర్థం చైనా %ఢ% యునైటెడ్ స్టేట్స్ రెండింటి సంఖ్యలను కలిపినా, మొత్తం ఇప్పటికీ 191 మిలియన్లుగానే ఉంది.

## హెచ్‌సిఎల్‌టెక్ వాతావరణ చర్య గ్రాంట్‌తో అమెరికాస్‌లో మార్పు

హెచ్‌సిఎల్‌టెక్ సంస్థ అమెరికాస్ ప్రాంతంలో వాతావరణ మార్పు వ్యతిరేక చర్యలను ప్రోత్సహించేందుకు ప్రారంభించిన "హెచ్‌సిఎల్‌టెక్ క్లైమేట్ యాక్షన్ గ్రాంట్" కార్యక్రమం మూడవ ఎడిషన్‌ను ప్రకటించింది. ఈ ఏడాది మొత్తం ఒక మిలియన్ అమెరికన్ డాలర్లను మూడు లాభాపేక్ష లేని సంస్థలకు ప్రదానం చేయనుంది. అర్జెంటీనా, బ్రెజిల్, కెనడా, కొలంబియా, కోస్టారికా, గ్వాటెమాలా, మెక్సికో, పానామా, పెరూ మరియు అమెరికా వంటి పది దేశాల్లో జీవ వైవిధ్య పునరుద్ధరణ, స్థిరమైన పరిష్కారాలపై కృషి చేసే సంస్థలకు ఈ నిధులు అందించబడతాయి. ఈ కార్యక్రమం 2023లో ఐదేళ్ల కాలానికి ఐదు మిలియన్ డాలర్ల కట్టుబాటుతో ప్రారంభించబడింది. మొదటి రెండు సంవత్సరాల్లో ఇప్పటికే రెండు మిలియన్ డాలర్లు ఆరు సంస్థలకు మంజూరు చేయబడ్డాయి. ఈ ప్రాజెక్టులు 1,400కుపైగా యువత మరియు ఉపాధ్యాయులను శక్తివంతం చేసి, 88 ఎకరాల పొడవైన ప్రైన్స్ అడవులను పునరుద్ధరించి, 50,000కుపైగా చెట్లు నాటాయి. అదేవిధంగా, 1,000కుపైగా విద్యార్థులను స్థిరమైన సమాజాల రూపకల్పనలో ప్రేరేపించాయి. హెచ్‌సిఎల్‌టెక్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా తన స్థిరత్వ కృషికి గుర్తింపు పొందింది. ఎకోవాడిస్ సంస్థచే గోల్డ్ రేటింగ్, ఎస్‌అండ్‌పి గ్లోబల్ సస్టైనబిలిటీ ఇయర్‌బుక్ 2024లో వరుసగా మూడో సంవత్సరం స్థానం, మరియు గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ ద్వారా 98 శాతం స్థాయిలో ప్లాటినం రేటింగ్ వంటి అవార్డులను సాధించింది. ఈ గుర్తింపులు సంస్థ యొక్క పర్యావరణ బాధ్యత మరియు సాంకేతిక నూతనత పట్ల అంకితభావాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఇప్పటి నుండి 2026 జనవరి 24 వరకు దరఖాస్తుల సమర్పణకు అవకాశం ఉంటుంది. విజేతల ప్రకటన 2026 జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జరుగుతుంది. వాతావరణ మార్పును ఎదుర్కొనే సృజనాత్మక, స్థానిక పరిష్కారాలను ప్రోత్సహించే ఈ కార్యక్రమం ద్వారా హెచ్‌సిఎల్‌టెక్, అమెరికాస్‌లో సమాజాల స్థిర అభివృద్ధికి దోహదం చేయాలని లక్ష్యం పెట్టుకుంది.

## కొటక్ మహీంద్రా బ్యాంక్ రెండో త్రైమాసిక ఫలితాలు విడుదల




కొటక్ మహీంద్రా బ్యాంక్ బోర్డు అక్టోబర్ 25, 2025న సమావేశమై, 2025 సెప్టెంబర్ 30తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధవార్షిక ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను ఆమోదించింది. సమీకృత స్థాయిలో పన్నుల తర్వాత లాభం ₹4,468 కోట్లు నమోదైంది, గత సంవత్సరం ఇదే త్రైమాసికంలో ₹5,044 కోట్లు లాభంగా ఉన్నది. బ్యాంకు యొక్క స్వతంత్ర లాభం ₹3,253 కోట్లు కాగా, కొటక్ సెక్యూరిటీస్ ₹345 కోట్లు, కొటక్ అసెట్ మేనేజ్‌మెంట్ ₹258 కోట్లు, మరియు కొటక్ లైఫ్ ఇన్సూరెన్స్ ₹49 కోట్ల లాభాన్ని సాధించాయి. మొత్తం కస్టమర్ ఆస్తులు ₹5,76,339 కోట్లకు పెరిగి 13% వార్షిక వృద్ధిని చూపాయి. అలాగే, మొత్తం నిర్వహణలో ఉన్న ఆస్తులు ₹7,60,598 కోట్లకు పెరిగాయి, ఇది 12% వృద్ధిని సూచిస్తుంది. దేశీయ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ ఆస్తులు 14% పెరిగి ₹3,62,694 కోట్లుగా నమోదయ్యాయి. పుస్తక విలువ ప్రతి షేరుకు ₹844కి పెరిగింది. సమీకృత స్థాయిలో రిటర్న్ ఆన్ ఆసెట్స్ (ఆర్‌ఓఏ) 1.97% కాగా, రిటర్న్ ఆన్ ఈక్విటీ (రో) 10.65%గా ఉంది. క్యాపిటల్ అడిక్వసీ రేషియో 22.8%, సి.ఇ.టి.1 రేషియో 21.8%గా నమోదయ్యాయి. బ్యాంకు స్వతంత్ర ఫలితాలలో మొత్తం రుణాలు 16% పెరిగి ₹4,62,688 కోట్లుగా ఉన్నాయి. మొత్తం డిపాజిట్లు 14% పెరిగి ₹5,10,538 కోట్లుగా నమోదయ్యాయి. కాసా నిష్పత్తి 42.3%గా ఉంది. నికర వడ్డీ ఆదాయం ₹7,311 కోట్లకు పెరిగింది, వడ్డీ మార్జిన్ 4.54%గా ఉంది. ఆపరేటింగ్ లాభం ₹5,268 కోట్లకు చేరి 3% వృద్ధి చూపింది. స్థూల చెడు రుణాలు (జిఎన్‌పిఎ) 1.39%కి, నికర చెడు రుణాలు (ఎన్‌ఎన్‌పిఎ) 0.32%కి తగ్గాయి. ప్రొవిజన్ కవరేజ్ రేషియో 77%గా ఉంది. స్వతంత్ర స్థాయిలో ఆర్‌ఓఏ 1.88%, రో 10.38%గా నమోదయ్యాయి. బ్యాంకు క్యాపిటల్ అడిక్వసీ రేషియో 22.1%, సి.ఇ.టి.1 రేషియో 20.9%గా ఉంది. మొత్తం మీద, కొటక్ మహీంద్రా బ్యాంక్ రెండో త్రైమాసికం స్థిరమైన వృద్ధి, బలమైన ఆస్తుల నాణ్యత మరియు సమర్థవంతమైన మూలధన నిర్వహణను ప్రదర్శించింది, భారతీయ బ్యాంకింగ్ రంగంలో తన స్థాయిని మరింత బలపరిచింది.

## హైదరాబాద్‌లో దుబాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పోతో పెట్టుబడిదారుల దృష్టి



హైదరాబాద్‌లో అక్టోబర్ 25 మరియు 26 తేదీల్లో ఐటీసీ కోహినూర్ హోటల్‌లో "దుబాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పో 2.0"ను ఏఎక్స్ ప్రీమియం ప్రాపర్టీస్ సంస్థ దుబాయ్ ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ డామాక్‌తో భాగస్వామ్యంగా నిర్వహిస్తోంది. ఈ ప్రదర్శన ద్వారా భారతీయ పెట్టుబడిదారులకు పన్ను రహిత వాతావరణం, అధిక రాబడి మరియు పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలతో ప్రసిద్ధి చెందిన దుబాయ్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో పెట్టుబడి అవకాశాలను పరిచయం చేయడం లక్ష్యం. ₹1.5 కోట్ల నుండి ప్రారంభమయ్యే పెట్టుబడి అవకాశాలు, తక్కువ వడ్డీ రేట్లతో మార్ట్‌గేజ్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. దుబాయ్ రియల్ ఎస్టేట్ మార్కెట్ భారతీయ పెట్టుబడిదారులకు ప్రాధాన్యత గల గమ్యస్థానంగా మారింది. ప్రస్తుతం విదేశాల్లోని భారతీయ రియల్ ఎస్టేట్ పెట్టుబడులలో 60 శాతం దుబాయ్ వైపే మళ్లుతున్నాయి. దీర్ఘకాల నివాస అనుమతి, గోల్డెన్ వీసా ద్వారా కుటుంబ సభ్యులు మరియు గృహ సిబ్బందిని స్పాన్సర్ చేయగల సౌకర్యం వంటి అంశాలు ఈ నగర ఆకర్షణను మరింత పెంచుతున్నాయి. ఏఎక్స్ ప్రీమియం ప్రాపర్టీస్ సేల్స్ డైరెక్టర్ సమీక్షా దావులూరి తెలిపిన ప్రకారం, "దుబాయ్ ప్రపంచంలో అత్యంత సురక్షితమైన, పారదర్శకమైన రియల్ ఎస్టేట్ మార్కెట్లలో ఒకటి. సగటు రాబడి 8.5% నుండి 10% వరకు ఉండి, ఆస్తి పన్ను లేని ప్రత్యేకతను కలిగి ఉంది" అన్నారు. దక్షిణ దుబాయ్‌లోని ఈ ప్రాజెక్టులు ప్రపంచంలోనే అతిపెద్ద విమానాశ్రయానికి సమీపంగా ఉండి, 2030 నాటికి పూర్తి కానున్నాయి. 10.7 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతం భవిష్యత్ పెట్టుబడులకై ప్రధాన కేంద్రంగా మారనుంది. దుబాయ్‌లో అగ్ర మూడు రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఒకటైన ఏఎక్స్ ప్రీమియం ప్రపంచవ్యాప్తంగా 2 లక్షలకుపైగా పెట్టుబడిదారుల క్లయింట్ బేస్‌ను కలిగి ఉంది. యూఎస్, యూకే, ఆఫ్రికా, జింబాబ్వే, భారతదేశం వంటి దేశాలలో విజయవంతమైన ప్రదర్శనల తర్వాత, సంస్థ ఇప్పుడు ఆస్ట్రేలియాలో విస్తరణకు సిద్ధమవుతోంది. డామాక్ సంస్థ 40 సంవత్సరాల అనుభవంతో, ప్రపంచవ్యాప్తంగా 10కి పైగా దేశాలలో 100కు పైగా ప్రాజెక్టులు పూర్తి చేసిన దుబాయ్ లగ్జరీ రియల్ ఎస్టేట్ రంగంలో అగ్రగామిగా నిలిచింది.

## ఇఫాట్ ఇండియా 2025లో స్థిరత్వం, ఆవిష్కరణల నూతన ఉత్సాహం




భారతదేశంలోని నీటి, మురుగునీటి, ఘన వ్యర్థాలు మరియు రీసైక్లింగ్ పరిష్కారాలకు అతి పెద్ద ప్రదర్శన "ఇఫాట్ ఇండియా 2025" ముంబైలో మూడు రోజుల పాటు విజయవంతంగా ముగిసింది. మెస్సే మ్యూన్చెన్ ఇండియా నిర్వహించిన ఈ ప్రదర్శన అక్టోబర్ 14 నుండి 16 వరకు జరిగింది. 30కి పైగా దేశాల నుండి 560కుపైగా ప్రదర్శన సంస్థలు, 18,000కుపైగా సందర్శకులు పాల్గొనగా, మొత్తం 45,000 చదరపు మీటర్ల ప్రదర్శన స్థలంలో సాంకేతిక పరిష్కారాలు, వ్యాపార అవగాహన, మరియు అంతర్జాతీయ సహకారం ప్రధాన ఆకర్షణలుగా నిలిచాయి. ఈ కార్యక్రమం భారతదేశం స్థిరమైన సాంకేతిక పరిజ్ఞానాల కేంద్రంగా ఎదుగుతున్నదనే సంకేతాన్ని ఇచ్చింది. ఇఫాట్ ఇండియా 2025లో జర్మనీ, కెనడా, నెదర్లాండ్స్, దక్షిణ కొరియా, హంగేరీ మరియు ఆస్ట్రియా దేశాల అంతర్జాతీయ పెవిలియన్లు ప్రత్యేకంగా ఆకర్షించాయి. యునైటెడ్ నేషన్స్ గుడ్‌విల్ అంబాసడర్ దియా మిర్జా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, వాతావరణ సంక్షోభాన్ని ఎదుర్కోవటంలో సహకారం ముఖ్యమని సూచించారు. ఐఎఫ్‌ఏటీ ఇండియా కాన్ఫరెన్స్‌లో ఐదు వేదికలపై 400కుపైగా నిపుణులు 40కు పైగా సమావేశాలు నిర్వహించారు. నీటి పునర్వినియోగం, వ్యర్థాల చక్రాకార పరిష్కారాలు, పట్టణ శుభ్రత వ్యూహాలు, విద్యార్థుల పర్యావరణ ఆవిష్కరణ పోటీలు వంటి అంశాలు చర్చించబడ్డాయి. ఇక "చీఫ్ ఇంజనీర్స్ ఫోరమ్ ఫర్ స్వచ్ఛ భారత్" అనే జాతీయ వేదికను ముంబైలో స్థాపించడం ఈ సంవత్సరం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేదిక ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ ఇంజనీర్లు పీర్ లెర్నింగ్ మరియు సాంకేతిక విధానాలపై చర్చించేందుకు అవకాశం పొందనున్నారు. ఈ కార్యక్రమం భారత ప్రభుత్వం గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించబడింది. ఇదే సమయంలో వ్యర్థ నిర్వహణ, నీటి శుద్ధి, మరియు చక్రాకార ఆర్థిక వ్యవస్థలపై సాంకేతిక సమావేశాలు కూడా నిర్వహించబడ్డాయి. ఈ ఏడాది ప్రదర్శనలో అల్ఫా లావల్, ఫోర్బ్స్, ఆల్ఫాఫ్యూయెల్, ఆక్వాటెక్ ఇంటర్నేషనల్, డాన్‌ఫోస్ వంటి ప్రముఖ సంస్థలు తమ తాజా పర్యా సాంకేతిక పరిష్కారాలను ఆవిష్కరించాయి. ఈ ప్రదర్శన ద్వారా భారతీయ పరిశ్రమలు స్థిరమైన అభివృద్ధి, డిజిటల్ సామర్థ్యాలు, మరియు పునర్వినియోగ పరిష్కారాల వైపు ముందడుగు వేస్తున్నాయి. మొత్తం మీద, ఇఫాట్ ఇండియా 2025 ప్రదర్శన భారతదేశ పర్యావరణ సాంకేతిక రంగానికి ఒక కొత్త దిశను చూపుతూ, సుసంపన్నమైన, వృత్తాకార ఆర్థిక వ్యవస్థ వైపు దేశాన్ని దూసుకెళ్లించే వేదికగా నిలిచింది.

## ఐటీసీ హోటల్స్ లాభాల్లో కొత్త గరిష్ఠాలు నమోదు

ITC HOTELS LIMITED

ఐటీసీ హోటల్స్ 2025-26 ఆర్థిక సంవత్సర రెండవ త్రైమాసికంలో అత్యధిక ఆదాయం మరియు లాభాలను సాధించింది. వివాహాల తక్కువ తేదీలు, వర్షాల కారణంగా ప్రయాణం తగ్గినప్పటికీ సంస్థ యొక్క స్థిరమైన వ్యాపార నమూనా మరియు ప్రీమియం హాస్పిటాలిటీ ప్రమాణాలు వృద్ధికి దారితీశాయి. సంస్థ యొక్క సమీకృత ఆదాయం ₹839 కోట్లు (8% వృద్ధి), ఈబిట్డా ₹246 కోట్లు (16% వృద్ధి), మరియు పన్నుల తర్వాత లాభం ₹133 కోట్లు (74% వృద్ధి) నమోదయ్యాయి. సార్వత్రిక స్థాయిలో ఈబిట్డా 22% పెరిగింది.

సంస్థ యొక్క మొత్తం హోటల్ పోర్ట్‌ఫోలియో ఇప్పుడు 207 హోటళ్లకు పెరిగింది వీటిలో 146 ఆపరేషన్‌లో ఉండగా, 61 నిర్మాణ దశలో ఉన్నాయి. మొత్తం 5,900 కీలు ఉన్న ఈ ప్రాజెక్టలలో, కొత్త బ్రాండ్ "ఎపిక్ కలెక్షన్ %-% మెంబర్ ఐటీసీ హోటల్స్ గ్రూప్"ను ప్రారంభించడం ద్వారా సంస్థ ప్రీమియం సెగ్మెంట్‌లో వేగవంతమైన విస్తరణకు సిద్ధమవుతోంది. ఈ కొత్త బ్రాండ్ కింద పూరీ మరియు తిరుపతిలో హోటళ్లు నిర్మాణంలో ఉన్నాయి. సంస్థ గత ఆరు నెలల్లో 15 కొత్త హోటల్ ఒప్పందాలు కుదుర్చుకోగా, నాలుగు హోటళ్లు ప్రారంభమయ్యాయి.

ఐటీసీ రత్నదీప, కొలంబోలోని మొదటి అంతర్జాతీయ హోటల్, తన రెవ్‌పార్ పరంగా మార్కెట్‌లో అగ్రస్థానంలో కొనసాగి, ఈ త్రైమాసికంలో ఈబిట్డా లాభదాయకంగా మారింది. అలాగే, చెన్నైలోని ఐటీసీ గ్రాండ్ చోళ "సస్టైనబిలిటీ మ్యాగజైన్" ర్యాంకింగ్స్‌లో భారతదేశంలో అత్యంత స్థిరమైన హోటల్‌గా నిలిచింది. ఢిల్లీ ఐటీసీ మౌర్య ప్రపంచంలోనే మొదటి బిఆర్‌ఐ-వెరిఫైడ్ బిల్డింగ్‌గా ఎఎం రేటింగ్ పొందింది. ఐటీసీ హోటల్స్‌కు ప్రపంచవ్యాప్తంగా 23 లీడ్ ప్లాటినం సర్టిఫికేషన్లు ఉన్నాయి మరియు "జీరో కార్బన్" మరియు "జీరో వాటర్" సర్టిఫికేట్ పొందిన తొలి హోటల్ బ్రాండ్‌గా గుర్తింపు పొందింది.

స్థిరమైన కార్యకలాపాల దిశగా సంస్థ గుజరాత్‌లో 3.3 మెగావాట్ విండ్‌మిల్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది, ఇది పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని పెంచుతుంది. అంతేకాక, కొత్తగా పునర్నిర్మించబడిన "క్లబ్ ఐటీసీ" లోయల్టీ ప్రోగ్రామ్‌ను ప్రారంభించి, కస్టమర్లకు సౌకర్యవంతమైన డిజిటల్ అనుభవం, తక్షణ బహుమతులు, మరియు మెరుగైన కులినరీ ప్రోగ్రామ్‌ను అందిస్తోంది. మొత్తంగా, ఐటీసీ హోటల్స్ ఈ త్రైమాసికంలో బలమైన వృద్ధి, విస్తృత విస్తరణ, మరియు స్థిరత్వ నిబద్ధతతో భారతీయ అతిథి సేవల రంగంలో తన ఆధిపత్యాన్ని మరింత బలపరిచింది.

## జీవన నాణ్యత ప్రధానంగా సీఎంఎల్ చికిత్సలో కొత్త దిశలు



క్రానిక్ మైలోయిడ్ లుకేమియా (సిఎంఎల్) చికిత్సలో గత రెండు దశాబ్దాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. ఒకప్పుడు ప్రాణాపాయంగా ఉన్న ఈ వ్యాధి, ఇప్పుడు ఔషధాల ద్వారా దీర్ఘకాలం నియంత్రించదగిన స్థితిగా మారింది. గతంలో కేవలం "ఎంతకాలం బ్రతకగలము?" అనేది ప్రధాన ప్రశ్న అయితే, ఇప్పుడు "ఎంత మెరుగైన జీవితాన్ని గడపగలము?" అనేది చికిత్స యొక్క కేంద్ర లక్ష్యంగా మారుతోంది. భారతదేశంలో సీఎంఎల్ రోగులు పశ్చిమ దేశాలకంటే చాలా చిన్న వయసులోనే (సగటు వయసు 35%-%40 సంవత్సరాలు) నిర్ధారణ పొందుతున్నారు. ఈ వయసులో కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ ఒత్తిడులు, వ్యక్తిగత లక్ష్యాలు అన్నీ సమాంతరంగా ఉంటాయి. హైదరాబాదులోని ఎంఎన్‌జే ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్‌లో డాక్టర్ పి.కృష్ణ చైతన్య తెలిపినట్లు, 30%-%40% రోగులు మొదటి దశ చికిత్సను ఐదు సంవత్సరాలలో వదిలివేస్తున్నారు, ఇది కొత్త మరియు తక్కువ దుష్ప్రభావాలతో కూడిన చికిత్సా ఎంపికల అవసరాన్ని స్పష్టంగా చూపిస్తుంది. మునుపటివరకు మెజర్ మాలిక్యులర్ రెస్పాన్స్ సాధించడమే ప్రధాన లక్ష్యంగా ఉండేది. ఇప్పుడు వైద్యులు దీని కంటే లోతైన డీప్ మాలిక్యులర్ రెస్పాన్స్ సాధించడంపైన దృష్టి సారిస్తున్నారు. ఎందుకంటే డిఎంఆర్ సాధించిన రోగులు "ట్రీట్మెంట్ ఫ్రీ రిమిషన్" అంటే చికిత్సను నిలిపినా వ్యాధి నియంత్రణలోనే ఉండే దశ సాధించే అవకాశముంది. ఇది కేవలం వైద్యపరమైన విజయమే కాదు, రోగికి తక్కువ మందులు, తక్కువ దుష్ప్రభావాలు, ఎక్కువ స్వేచ్ఛ అనే కొత్త జీవనాధారాన్ని అందిస్తుంది.

ప్రస్తుతం కొత్త తరహా ఔషధాలు చికిత్సా ప్రభావాన్ని కొనసాగిస్తూ, దుష్ప్రభావాలను తగ్గించే విధంగా రూపొందించబడుతున్నాయి. దీని ఫలితంగా రోగులు ఇప్పుడు కేవలం వ్యాధిని నియంత్రించడం కాకుండా, తమ జీవన నాణ్యతను కూడా పరిరక్షించుకునే అవకాశాన్ని పొందుతున్నారు. వైద్యులు మరియు రోగులు కలిసి చికిత్సా లక్ష్యాలను నిర్ధారించుకుంటూ, డిఎంఆర్ మరియు టిఎఫ్ఆర్ వంటి దశలపై స్పష్టమైన చర్చలు జరపడం ద్వారా, సీఎంఎల్ చికిత్స భవిష్యత్తు మరింత ప్రగతిశీల దిశలో సాగుతోంది. ఇక సీఎంఎల్ కథనం కేవలం బతికే దిశలో కాకుండా, "పూర్తిగా జీవించే దిశలో" అడుగులు వేస్తోంది.

## రూ.855 కోట్లతో 'రిలయన్స్ ఏఐ వెంచర్'

**అందులో ఫేస్‌బుక్ వాటా 30 శాతం-రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడి**




ఇండియన్ బిలియనీర్ ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ఇప్పుడు కృత్రిమ మేధ సేవల (ఏఐ సర్వీసులు)పై దృష్టి కేంద్రీకరించింది. అందులో భాగంగా త్వరలో రిలయన్స్ ఏఐ వెంచర్‌ను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. రిలయన్స్ ఎంటర్ ప్రైజెస్, మెటాకు చెందిన అనుబంధ సంస్థ ఫేస్‌బుక్ ఓవర్సీస్, ఐఎన్‌సీ కలిసి ఈ జాయింట్ వెంచర్‌ను ప్రారంభించనున్నాయి. ఈ విషయాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది.

రూ.855 కోట్ల పెట్టుబడితో ప్రారంభించనున్న ఈ జాయింట్ ఏఐ వెంచర్‌లో- రిలయన్స్ ఎంటర్ ప్రైజెస్ వాటా 70 శాతం, మెటా అనుబంధ సంస్థ అయిన ఫేస్‌బుక్ ఓవర్సీస్ ఇంక్ 30 శాతం వాటాను కలిగి ఉంటాయని రిలయన్స్ ఇండస్ట్రీస్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది.

రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన అనుబంధ సంస్థ రిలయన్స్ ఇంటెలిజెన్స్ లిమిటెడ్. ఇది 2025 అక్టోబర్ 24న రిలయన్స్ ఎంటర్‌ప్రైజ్ ఇంటెలిజెన్స్ లిమిటెడ్ (ఆర్‌ఈఐఎల్) అనే కొత్త కంపెనీని ప్రారంభించింది. ఈ ఆర్‌ఈఐఎల్ అనేది ఎంటర్‌ప్రైజ్ ఏఐ సేవలను అభివృద్ధి చేస్తుంది. మార్కెట్ చేస్తుంది. పంపిణీ చేస్తుంది. అయితే ఈ జాయింట్ వెంచర్ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి గానీ, నియంత్రణ సంస్థల నుంచి గానీ ఎలాంటి అనుమతులు అవసరం లేదని రిలయన్స్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది.

**లక్ష్యం ఇదే!**

రిలయన్స్-ఫేస్‌బుక్ జాయింట్ ఏఐ వెంచర్ ప్రధాన లక్ష్యం- భారత్‌లోని వ్యాపారాల కోసం, అలాగే అంతర్జాతీయ మార్కెట్లో కోసం ఎంటర్‌ప్రైజ్ స్థాయి ఏఐ సొల్యూషన్స్ అభివృద్ధి చేయడం. మెటాకు చెందిన ఓపెన్-సోర్స్ లామా మోడల్స్ ఆధారంగా ఈ ఏఐ వెంచర్ పనిచేస్తుంది. సింపుల్‌గా చెప్పాలంటే, మెటాకు చెందిన అధునాతన ఏఐ మోడళ్లను, రిలయన్స్‌కు చెందిన డిజిటల్ మౌలిక సదుపాయాలతో కలిపి, వ్యాపారాల కోసం శక్తివంతమైన ఏఐ టూల్స్‌ను అభివృద్ధి చేస్తారు. ప్రధానంగా సేల్స్, మార్కెటింగ్, ఐటీ, కస్టమర్ సర్వీస్, ఫైనాన్స్ వంటి వ్యాపార విభాగాల కోసం కస్టమైజ్డ్ ఏఐ మోడల్స్‌ను తయారు చేస్తారు.

**అందుబాటు ధరలోనే!**

సాధారణంగా ఎంటర్‌ప్రైజ్ స్థాయి ఏఐ సాధనాలు చాలా కాస్ట్‌లీగా ఉంటాయి. కానీ రిలయన్స్, ఫేస్‌బుక్ - చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు సైతం ఉపయోగపడేలా అందుబాటు ధరలోనే తమ ఏఐ సెల్యూషన్స్‌ను అందించాలని నిర్ణయించాయి.

గూగుల్‌తో రిలయన్స్ భాగస్వామ్యం

ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ఓ వైపు మెటాతో కలిసి ఏఐ వెంచర్ ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తోంది. మరోవైపు గూగుల్‌తోనూ భాగస్వామ్యం కుదుర్చుకుంది. దీని ద్వారా ఏఐ-రెడీ డేటా సెంటర్ల ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

**ప్రతి రంగంలోనూ రిలయన్స్ హవా!**

భారత్‌లో అంబానీల వ్యాపార ప్రపంచం చాలా ప్రత్యేకమైనది అని చెప్పుకోవచ్చు. ముకేశ్ అంబానీ హయాంలో అయితే ఈ కంపెనీ విభిన్న రంగాల్లోకి విస్తరించింది. ముకేశ్ అంబానీ 'జియో' పేరుతో డిజిటల్ సర్వీసులు, టెలికమ్యునికేషన్ సేవలు ప్రారంభించారు. అలాగే రిటైల్, ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ, మీడియా, ఎంటర్‌టైన్మెంట్, ఫైనాన్షియల్ సేవలు, మాన్యుఫాక్చరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రెక్చర్ వ్యాపారాల్లోనూ దూసుకుపోతున్నారు. ఇప్పుడు రిలయన్స్ ఇంటెలిజెన్స్, యాడ్‌వెర్బ్ టెక్నాలజీస్, స్కై ట్రాన్, ఇండియావిన్ స్పోర్ట్స్ లాంటి వాటిని కూడా నడిపిస్తున్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో ఎస్ బిఐకి గుర్తింపు




స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక ప్రధాన అంతర్జాతీయ అవార్డును అందుకుంది. న్యూయార్క్‌లోని గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ 2025 నాటికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాని ప్రపంచంలోని ఉత్తమ వినియోగదారుల బ్యాంకుగా ఎంపిక చేసింది. ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి వార్షిక సమావేశంలో ఈ అవార్డును ప్రకటించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా భారతదేశంలోని ఉత్తమ బ్యాంకుగా ఎంపికైంది. అంతర్జాతీయ అవార్డు అందుకున్న తర్వాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ సల్లా శ్రీనివాసులు చెట్టి ఈ అవార్డుపై స్పందించారు. ఎస్‌బీఐ చైర్మన్ ఈ గుర్తింపును బ్యాంక్ రోజువారీ నిబద్ధతకు గౌరవంగా అభివర్ణించారు. ప్రస్తుతం స్టేట్ బ్యాంక్ 520 మిలియన్ల కస్టమర్లకు సేవలందిస్తున్నదని సల్లా శ్రీనివాసులు చెట్టి అన్నారు. అదనంగా, ప్రతిరోజూ 65,000 మంది కొత్త కస్టమర్లు స్టేట్ బ్యాంక్‌కు చేరుతున్నారని ఆయన అన్నారు.

## పెట్టుబడుల విషయంలో ఒత్తిళ్లు లేవు

**వాషింగ్టన్ పోస్టు ఆరోపణలు- తోసిపుచ్చిన ఎల్ఐసీ**

LIC
भारतीय जीवन बीमा निगम
LIFE INSURANCE CORPORATION OF INDIA

అదానీ గ్రూప్ కంపెనీల్లో తమ సంస్థ పెట్టుబడుల వెనుక ప్రభుత్వ హస్తం ఉందని వాషింగ్టన్ పోస్ట్ చేసిన ఆరోపణలను ఎల్ఐసీ తోసిపుచ్చింది. పెట్టుబడులపై తమది స్వతంత్ర నిర్ణయమని, ఇందులో ఎవరి ఒత్తిళ్లూ లేవని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎక్స్ మాధ్యమంలో ఎల్ఐసీ వివరణాత్మకంగా పోస్ట్ చేసింది. పెట్టుబడుల అంశంలో ఆర్థిక మంత్రిత్వ శాఖ గానీ, ఇతర శాఖల ప్రమేయం గానీ లేదని స్పష్టం చేసింది. ఎల్ఐసీ బోర్డు ఆమోదించిన విధానాలు అనుసరించి పెట్టుబడులపై స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటామని ఎల్ఐసీ పేర్కొంది. వాటాదారుల ప్రయోజనాలకు అనుగుణంగా అత్యుత్తమ ప్రమాణాలు ఎల్ఐసీ పాటిస్తూ వస్తోందని, అలాంటి సంస్థపై బురద చల్లే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికింది ఓవైపు అప్పులు, మరోవైపు అమెరికా సంస్థల నుంచి ఒత్తిళ్లు ఎదుర్కొంటున్న వేళ ఈ ఏడాది మొదట్లో అదానీ గ్రూప్ కంపెనీల్లో ఎల్ఐసీ పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టిందని వాషింగ్టన్ పోస్ట్ తాజాగా ఓ కథనం వెలువరించింది. ప్రభుత్వ అధికారుల నుంచి ప్రణాళిక మేరకే ఎల్ఐసీ భారీ మొత్తంలో పెట్టుబడులు పెట్టిందని ఆరోపించింది. అయితే ఈ ఆరోపణలు నిరాధారమని ఎల్ఐసీ పేర్కొనడం గమనార్హం.

**ఎల్ఐసీ పెట్టుబడులు**

జీవిత బీమా కంపెనీ అయిన ఎల్ఐసీ ఒక ప్రభుత్వ సంస్థ. మన దేశంలోని టాప్-500 కంపెనీల్లో ఎల్ఐసీ పెట్టుబడులు పెట్టింది. 2014లో దీని మొత్తం పెట్టుబడులు రూ.1.56 లక్షల కోట్లు. కాగా ఇది ప్రస్తుతం రూ.15.6 లక్షల కోట్లకు పెరిగింది. అంటే కేవలం పదేళ్లలో 10 రెట్లు పెరిగింది. ఎల్ఐసీకి అదానీతోపాటు రిలయన్స్, ఐటీసీ, టాటా గ్రూపు కంపెనీల్లోనూ పెద్ద మొత్తంలో వాటాలు ఉన్నాయి. అయితే ఎల్ఐసీకి అదానీ గ్రూపులో 4 శాతం వాటా (రూ.60వేల కోట్ల పెట్టుబడి) ఉండగా, రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో 6.94 శాతం వాటా (రూ.1.34 లక్షల కోట్లు)బీ ఐటీసీలో 15.86 శాతం (రూ.82,800 కోట్లు)బీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో 4.89 శాతం (రూ.64,725 కోట్లు)బీ ఎస్‌బీఐలో 9.50 శాతం (రూ.79,361 కోట్లు) మేర పెట్టుబడులు ఉన్నాయి. టాటా గ్రూప్‌నకు చెందిన ప్రముఖ ఐటీ సేవల సంస్థ టీసీఎస్‌లోనే ఎల్ఐసీ 5.02 శాతం (రూ.5.7 లక్షల కోట్లు) పెట్టుబడులు ఉన్నాయి.

**హిండెన్‌బర్గ్ ఆరోపణలపై సెబీ క్లీన్‌చిట్**

గౌతమ్ అదానీపై, అతని కంపెనీలపై ఇలాంటి ఆరోపణలు రావడం ఇదే మొదటిసారి కాదు. హిండెన్‌బర్గ్ సంస్థ 2023 జనవరిలో అదానీ ఎంటర్‌ప్రైజెస్‌తో పాటు ఆ గ్రూప్‌నకు చెందిన ఇతర కంపెనీలపైన తీవ్ర ఆరోపణలు చేసింది. అదానీ పవర్ లిమిటెడ్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ వంటి లిస్టెడ్ కంపెనీల్లో నిధుల మళ్లింపునకు అడికార్ప్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్, మైల్‌స్టోన్ ట్రేడ్‌లింక్స్ ప్రైవేట్ లిమిటెడ్, రెహ్వార్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలను అదానీ గ్రూప్ వినియోగించిందని హిండెన్‌బర్గ్ పేర్కొంది. ఈ ఆరోపణలపై సుదీర్ఘమైన దర్యాప్తు చేపట్టిన సెబీ, మదుపర్లను తప్పుదోవ పట్టించేలా ఎలాంటి నిబంధనల ఉల్లంఘనా జరగలేదని స్పష్టం చేసింది. ఇన్‌సైడర్ ట్రేడింగ్, మార్కెట్ మ్యానిపులేషన్, పబ్లిక్ షేర్ హోల్డింగ్ నిబంధనల ఉల్లంఘన జరగలేదని పేర్కొంటూ, అదానీ కంపెనీలకు క్లీన్‌చిట్ ఇచ్చింది.

## వెండిపై లోన్ ఇస్తాం అని ఆర్‌బీఐ కీలక ప్రకటన



బంగారం ధరల మాదిరిగానే.. వెండి ధరలు కూడా అమాంతంగా పెరిగిపోయాయి. కేజీ వెండి రేటు రూ. 2 లక్షలు దాటిన సందర్భం కూడా ఉంది. ప్రస్తుతం దేశంలో సిల్వర్ రేటు రూ. 1.70 లక్షల (కేజీ) వద్ద ఉంది. ఈ తరుణంలో రిజర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక కీలక ప్రకటన జారీ చేసింది. గోల్డ్ మాదిరిగానే.. సిల్వర్ మీద కూడా లోన్ ఇవ్వడానికి సన్నద్ధమైంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త మార్గదర్శకాలు.. 2026 ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వస్తాయి. వెండి నగలు, కాయిన్స్ వంటి వాటిని తాకట్టు పెట్టుకుని లోన్ మంజూరు చేయాలని వాణిజ్య బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలకు ఆర్‌బీఐ ఆదేశాలు జారీ చేసింది. వెండి కడ్డీలు, ఈటీఎఫ్‌లను తాకట్టుపెట్టడానికి అవకాశం లేదు. వీటిపై లోన్ లభించదు.

ఒక వ్యక్తి గరిష్టంగా 10 కేజీల వరకు వెండిని తాకట్టుపెట్టుకోవచ్చు. 500 గ్రాముల వరకు బరువున్న సిల్వర్ కాయిన్స్ కూడా బ్యాంకులో తాకట్టు పెట్టుకోవచ్చు. ఇంతకంటే ఎక్కువ బరువున్న వెండిని తాకట్టు పెట్టుకోకూడదని కొత్త మార్గదర్శకాలు చెబుతున్నాయి. మొత్తం మీద వెండిపై రూ. 10 లక్షల వరకు లోన్ తీసుకోవచ్చని స్పష్టం చేసింది. బంగారం మాదిరిగానే.. వెండి మార్కెట్ విలువ ఆధారంగా బ్యాంకులు లోన్ మంజూరు చేయడం జరుగుతుంది.

**వెండి రేటు పెరగడానికి కారణాలు**

వెండిని కేవలం అలంకారానికి మాత్రమే కాకుండా.. పూజ సామాగ్రిగా కూడా ఉపయోగిస్తారు. పారిశ్రామిక రంగంలో కూడా సిల్వర్ డిమాండ్ భారీగా పెరగడం చేత.. వెండి రేటుకు రెక్కలొచ్చేశాయి. సోలార్ ప్యానెల్స్, విద్యుత్ బ్యాటరీలు, ఎలక్ట్రానిక్స్, కండక్టర్లు, ఉత్ప్రేరకాలు, నీటి శుద్ధి, వైద్య రంగం, ఫొటోగ్రఫీ వంటి వాటిలో వెండిని విరివిగా ఉపయోగిస్తారు. దీనివల్ల సిల్వర్ రేటు గణనీయంగా పెరిగింది.

## క్రెడిట్ లిమిట్ పెంచుకుంటే ప్రయోజనాలే కాదు ఇబ్బందులూ ఉన్నాయ్




క్రెడిట్ కార్డును వినియోగించేవారికి బ్యాంకులు కార్డు లిమిట్‌ను పెంచుకునే ఆప్షన్ ఇస్తుంటాయి. క్రెడిట్ కార్డును బాధ్యతాయుతంగా వాడుతున్నందుకుగాను బ్యాంకులు ఇచ్చే ప్రశంసలా దీన్ని భావిస్తుంటారు. బ్యాంకు ఆఫర్ చేసే లిమిట్ పెంచుకోవాలా? తిరస్కరించాలా? అనేది కార్డుదారుని ఇష్టం. ఈ లిమిట్‌ను పెంచుకోవడం వల్ల కొన్ని ప్రయోజనాలతో పాటు కొన్ని ఇబ్బందులూ ఉన్నాయి. అవేంటో చూద్దాం..

క్రెడిట్ స్కోర్ విషయంలో ప్రధాన పాత్ర పోషించేది క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో (సీయూఆర్). అంటే క్రెడిట్ కార్డు పరిమితిలో ఎంత శాతం క్రెడిట్‌ను వాడుకున్నామో దాన్నే సీయూఆర్ అంటారు. ఇది 30 శాతం ఉండేలా చూసుకోవాలని నిపుణులు సూచిస్తారు. ఉదాహరణకు మీ కార్డు లిమిట్ రూ.లక్ష అయితే.. నెలకు రూ.30 వేలు వాడినట్లయితే మీ యుటిలైజేషన్ రేషియో 30 శాతం అన్నమాట. ఒకవేళ మీ బ్యాంకు ఆ లిమిట్‌ను రూ.2 లక్షలకు పెంచితే.. మీరు అదే రూ.30 వేలు వాడినట్లయితే సీయూఆర్ 15 శాతానికి తగ్గుతుంది.

ఇది మీ క్రెడిట్ స్కోర్ పెరగడానికి దోహదపడుతుంది. దీని వల్ల హోమ్‌లోన్ లేదా పర్సనల్ లోన్ కోసం దరఖాస్తు చేసే సమయంలో ఈ స్కోరు ఉపయోగపడుతంది. లిమిట్ పెరిగితే క్రెడిట్ స్కోర్‌కు ఎంత ప్రయోజనం ఉంటుందో అంతే ప్రమాదమూ ఉంటుంది. క్రెడిట్ లిమిట్ పెరిగితే ఆ మేర ఖర్చు చేసే వెసులుబాటూ లభిస్తుంది. దీంతో చాలామంది ఖర్చు విషయంలో వెనుకాడరు. ఖర్చులపై నియంత్రణ లేకపోతే బకాయిలు పెరిగిపోవడం, వాటిపై వడ్డీ, బిల్లు చెల్లింపుల కోసం కొత్తగా అప్పులు చేయాల్సి రావడం వంటి పరిస్థితులు తలెత్తొచ్చు. స్థాయికి మించి ఖర్చు చేసినప్పుడు పేమెంట్లు మిస్ అయ్యి క్రెడిట్ స్కోర్ పడిపోవడానికి కారణం అవుతుంది. స్కోరు పెరగాల్సిన చోట మొదటికే మోసం వస్తుందన్నమాట. మీరు సమయానికి బిల్లులు చెల్లించే వారైతే, బకాయిలు లేకపోయినట్లయితే లిమిట్‌ను పెంచుకోవచ్చు. ఆ మేర క్రెడిట్ యుటిలైజేషన్ రేషియోను తగ్గించుకోవడంతో పాటు అత్యవసర సమయాల్లోనూ పెరిగిన మొత్తం ఉపయోగపడుతుంది. తరచూగా కనీస పేమెంట్ చెల్లించేవారైతే లిమిట్ పెంపు జోలికెళ్లకపోవడం మంచిది. పెంపును అంగీకరించే ముందు మీ చెల్లింపు అలవాట్లను సరిచేసుకోవాలి.

## ఇన్ఫోసిస్ నారాయణ మూర్తిని కలిశాక.. దశ తిరిగిపోయింది!



నందన్ నీలేకని.. ఈ పేరు వినగానే మనకు రెండు విషయాలు గుర్తుకొస్తాయి. ఒకటి ఇన్ఫోసిస్. రెండు ఆధార్. ఎన్.ఆర్. నారాయణ మూర్తి, క్రిస్ గోపాలకృష్ణన్ సహా ఇతరులతో కలిసి నీలేకని ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్‌ను ప్రారంభించారు. ఇది భారత్‌లో ఇప్పుడు మార్కెట్ విలువ పరంగా రెండో అతిపెద్ద ఐటీ కంపెనీగా ఉంది. రెండోది ఆధార్. 2009లో భారత ప్రభుత్వ ఆహ్వానం మేరకు.. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. ఆయన ఆధ్వర్యంలోనే ఆధార్ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంది. ఇది ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద బయోమెట్రిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్‌గా రూపుదిద్దుకుంది. ఇప్పుడు ఈ ఆధార్ ద్వారా.. భారతీయులు ఒకే డిజిటల్ ఐడీతో బ్యాంకింగ్, సబ్సిడీలు, ఇతర ప్రభుత్వ సేవలు పొందగలుగుతున్నారు. దీంతో ఆధార్ పేరు చెప్పగానే ఆయన పేరే వినిపిస్తోంది. మరి.. ఇంతకీ నందన్ నీలేకనికి అసలు ఇన్ఫోసిస్‌లో ఎలా ఛాన్స్ వచ్చిందో తెలుసా.. ఎన్.ఆర్. నారాయణ మూర్తి వల్లే. అవును ఈ విషయాన్ని స్వయంగా నీలేకనినే చెప్పారు. విద్యార్థిగా ఉన్న సమయంలో.. తాను చేసిన ఒక్క పొరపాటే అనూహ్యంగా తన కెరీర్‌ను మార్చేసిందని నీలేకని చెబుతుంటారు. ఆ కారణంగానే ఇన్ఫోసిస్ వంటి దిగ్గజ సంస్థ సహ వ్యవస్థాపకుడిగా నిలబడగలిగినట్లు నీలేకని వెల్లడించారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో.. ఆయన ఇన్ఫోసిస్‌తో తన ప్రయాణం ఎలా మొదలైందో వివరించారు. ఏదైనా పరీక్ష తప్పడం లేదా అవకాశం చేజారడం అనేదాన్ని ఎప్పటికీ వైఫల్యంగా పరిగణించవద్దని.. మరో కొత్త అవకాశం ఎదురుచూస్తూనే ఉంటుందన్నారు. తన జీవితంలోనూ అదే జరిగిందని చెప్పుకొచ్చారు. నందన్ నీలేకని తన జీవిత ప్రయాణంలో ఎదుర్కొన్న ఒక చిన్న అపజయం ఆయన భవిష్యత్తును ఎలా మార్చిందో ప్రేరణాత్మకంగా చెప్పుకుంటారు. ఆయన చెప్పినదాని ప్రకారం, ఐఐటీ పరీక్షలో తాను ఆశించిన ఫలితాలు రాకపోవడం మొదట నిరాశ కలిగించిందని, కానీ అదే సంఘటన తనను భారతీయ సాంకేతిక సంస్థ బాంబే వైపు మళ్లించిందని చెప్పారు. అక్కడే తన ఆలోచనా విధానం, టెక్నాలజీ పట్ల ఆసక్తి పెరిగి, ఆ తర్వాత పుణేలోని పట్నీ కంప్యూటర్ సిస్టమ్స్‌లో పనిచేస్తూ నారాయణ మూర్తిని కలిశానని గుర్తుచేశారు. అదే పరిచయం ఇన్ఫోసిస్ స్థాపనకు దారి తీసిందని ఆయన పేర్కొన్నారు.



"తప్పు చేయడానికి భయపడవదు విఫలమవడానికి సిద్ధంగా లేకుండా మీరు సృజనాత్మకంగా ఉండలేరు."
- కెన్ రాబిన్సన్



"సృజనాత్మకత అనేది ఉనికిలో ఉన్న గొప్ప తిరుగుబాటు."
- ఓషో



"సృజనాత్మకతకు కంఫర్ట్ జోన్ గొప్ప శత్రువు."
- డాన్ స్టీవెన్స్

# త్వరలో అయోధ్య రామ మందిరంపై జెండా ప్రతిష్ఠ

● పూర్తి స్థాయిలో ఆలయ పనులు పూర్తి ● ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా జెండా ఆవిష్కరించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ
● ప్రపంచంలోనే అతిపెద్ద స్కౌట్ అండ్ గైడ్ జాంబోరీకి ప్రత్యేక ఆహ్వానం



లక్నో : ఉత్తర ప్రదేశ్ లోని అయోధ్యలో రామాలయం నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చింది. మొదటి విడత పనులు పూర్తయిన తర్వాత ట్రస్ట్ నిర్వాహకులు ప్రధాని మోడీ చేతుల మీదుగా బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అయోధ్యలో భక్తులకు దర్శనం కోసం అవకాశం కల్పించారు. అయితే ఇటీవల అయోధ్య నిర్మాణం పూర్తి స్థాయిలో కంప్లీట్ అయింది. ఆలయానికి చివరి మెరుగులు దిద్దుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ సంవత్సరం ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అయోధ్యలోని రామాలయం పైన జెండాను ప్రతిష్ఠించనున్నట్లు తెలుస్తుంది. ఈ కార్యక్రమం అయోధ్య ఆయలయంలోని బాల రాముని ప్రాణ ప్రతిష్ఠను గుర్తుచేసే వేడుకలో భాగంగా నిర్వహించనున్నారు. దీనిపై నవంబర్ 25న, అయోధ్యలో జరిగే కార్యక్రమానికి సీనియర్ బీజేపీ నాయకులతో పెద్ద సమావేశం నిర్వహించనున్నారు. ఇది పార్టీ కొత్త ప్రచారానికి నాంది కానున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఈ కార్యక్రమానికి ప్రపంచంలోనే అతిపెద్ద స్కౌట్ అండ్ గైడ్ జాంబోరీకి ప్రధాని పాల్గొనేవారిని ఆహ్వానిస్తారని, ఈ కార్యక్రమంలో 35,000 మందికి పైగా క్యాడెట్లు పాల్గొంటారని తెలుస్తుంది.
ఈ వార్తలపై ప్రస్తుతానికి ఎటువంటి క్లారిటీ లేకపోయినప్పటికి.. అతి త్వరలోనే అధికారిక ప్రకటన రానున్నట్లు తెలుస్తోంది.



# సరిహద్దుల్లో భారతఆర్మీ యుద్ధ విన్యాసాలు

● అత్యాధునిక ఆయుధాలతో ఎడారిలో డ్రిల్ ● నోటమ్ జారీ చేసిన పాకిస్థాన్

న్యూఢిల్లీ : సరిహద్దుల్లో భారత సైనిక విన్యాసాలకు పాకిస్థాన్ వణుకుతోంది. రాజస్థాన్లోని జైసల్మేర్ జిల్లాలో థార్ శక్తి పేరిట భారత ఆర్మీ ముమ్మరంగా యుద్ధ విన్యాసాలు చేపట్టింది. రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. థార్ ఎడారిలో యుద్ధ సన్నద్ధతను భారత సైన్యం ప్రదర్శించింది. ఎడారి భూభాగంలో అధునాతన పోరాట నైపుణ్యాలను, సమగ్ర యుద్ధ సామర్థ్యాలను వందలాది భారత సైనికులు ప్రదర్శించారు. ఈ డ్రిల్లో రోబోటిక్ మ్యూల్స్, డ్రోన్లు, రోబోట్ డాగ్లు, అటోర్ ఎన్ 1200 వాహనాలు, ట్యాంకులు, హెలికాప్టర్లు వంటి ఆధునిక యుద్ధ పరికరాలు పాల్గొన్నాయి. భవిష్యత్తు యుద్ధాల్లో సాంకేతికతదే పెద్దపీట కావడంతో అధునిక టెక్నాలజీకి భారత సైన్యం పెద్దపీట వేస్తోంది. మరోవైపు అక్టోబరు 30 నుంచి నవంబరు 10 వరకు పాక్ సరిహద్దులోని సర్క్రీక్ ప్రాంతంలో భారత త్రివిధ దళాలు పెద్ద ఎత్తున విన్యాసాలు చేపట్టేందుకు సిద్ధమయ్యాయి. త్రిశూల్ పేరిట ఈ విన్యాసాలు నిర్వహించనున్నారు. ఈ క్రమంలో పాకిస్థాన్ అప్రమత్తమైంది. తమ గగనతలంలో ఆంక్షలు విధిస్తూ విమానయాన సంస్థలకు నోటమ్ జారీ చేసింది. 28వేల అడుగుల ఎత్తు వరకు భారత త్రివిధ దళాలు విన్యాసాలు చేసేందుకు గగనతలాన్ని రిజర్వ్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత త్రివిధ దళాలు కలిసి ఉమ్మడిగా ఇంత పెద్ద కసరత్తు నిర్వహించడం గమనార్హం. ఉమ్మడి కార్యాచరణ సామర్థ్యాలు, స్వావలంబనను ప్రదర్శించడమే లక్ష్యంగా దీన్ని ఏర్పాటు చేసినట్లు రక్షణ మంత్రిత్వశాఖ పేర్కొంది. సర్క్రీక్ ప్రాంతంలో పాకిస్థాన్ వక్రబుద్ధి చూపిస్తే దాని ఫలితం తీవ్రంగా ఉంటుందని ఇటీవల రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ హెచ్చరించారు. సర్క్రీక్ అనేది గుజరాత్ తీరం వెంబడి ఉన్న సున్నితమైన వ్యూహాత్మక ప్రాంతం. ఇది రెండు దేశాల మధ్య వివాదాస్పదమైన ప్రాంతం కూడా. ఈ ప్రాంతంలో పాక్ తన సైనిక మౌలిక సదుపాయాలను ముమ్మరం చేసిందనే నిఘా నివేదికలు వెలువడిన తర్వాత రాజ్నాథ్ నుంచి హెచ్చరికలు వచ్చాయి. పాక్ సరిహద్దుకు దగ్గరగా ఉన్న ఈ ప్రాంతంలో భారత్ భారీ విన్యాసాలు చేయాలనుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.
అంతకుముందు అక్టోబర్ 14న భారత సైన్యానికి చెందిన నార్తన్ కమాండ్ విభాగం విద్యుత్ విధ్వంస్ పేరుతో యుద్ధ విన్యాసాలు చేపట్టింది. ఇందులో భాగంగా భారత నెట్వర్క్ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకొని సాగిన యుద్ధ విన్యాసాలను లెఫ్టినెంట్ జనరల్ ప్రతీక్ శర్మ పర్యవేక్షించారు. నెట్వర్క్-కేంద్రీకృత కార్యాచరణ సామర్థ్యాలను ప్రదర్శించే అత్యాధునిక సామర్థ్యాలను ఈ విన్యాసాలలో సైన్యం చేపట్టింది. భవిష్యత్తులో యుద్ధాల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని సైనిక అధికారులు తెలిపారు. కేవలం ఆయుధాలతో కాకుండా సైబర్ వార్, సాంకేతికత, మానవరహిత వైమానిక వాహనాలు, ఉపగ్రహ ఆధారిత నిఘా, ఆర్థికవ్యవస్థ, దౌత్యం వంటి పలు అంశాలను ఆయుధాలుగా ఉపయోగిస్తారని చెప్పారు.
అందువల్లే భారత సైన్యం బహుళ-డొమైన్ కార్యకలాపాలపై దృష్టిసారించిందని, అంతరిక్షం, సైబర్ వంటి వాటిని ఆధారంగా చేసుకొని ఆధునిక యుద్ధాలను ఎదుర్కొనేందుకు మన సైన్యం సంసిద్ధమవుతోందని వివరించారు.

# ఏఐ టూల్స్‌ను దుర్వినియోగం చేయవద్దు

● బీహార్ ఎన్నికల వేళ రాజకీయ పార్టీలకు ఈసీ హెచ్చరిక ● దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు




పట్నా: బిహార్ ఎన్నికలు జరగనున్న వేళ రాజకీయ పార్టీలకు ఎలక్షన్ కమిషన్ (ఈసీ) కీలక సూచనలు చేసింది. కృత్రిమ మేధ ఆధారిత సాధానాలు (ఏఐ టూల్స్)ను దుర్వినియోగం చేయవద్దని హెచ్చరించింది. ఎందుకంటే సింథటిక్ కంటెంట్ నిజమైన వాటిగా ప్రజలను మభ్యపెట్టే అవకాశం ఉంది. దీని వల్ల ఎన్నికల ఫలితాలు కూడా మారే ఛాన్స్ ఉంది. అందుకే ఈ ప్రమాదాన్ని అరికట్టేందుకు ఈసీ రాజకీయ పార్టీలకు ఈ కీలక సూచనలు చేసింది. ఈసీ ఇంతకు ముందే 2024లో, ఈ ఏడాది జనవరిలో మార్గదర్శకాలు జారీ చేసింది. కాగా ఇప్పుడు మరోసారి ఏఐ టూల్స్ను దుర్వినియోగం చేయవద్దని స్పష్టం చేసింది. ఏఐ ఉపయోగించి ఎన్నికలను ప్రభావితం చేసే సందేశాలు తయారు చేయడం, రాజకీయ నేతల చిత్రాలను మార్ఫ్ చేయడం లాంటివి ఇటీవల కాలంలో జరుగుతున్నాయి. దీని వల్ల ఎన్నికల ఫలితాలు తారుమారు అయ్యే ప్రమాదం ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 కింద సంక్రమించిన రాజ్యాంగ అధికారాలను ఉపయోగించి పోల్ ప్యానెల్ ఈ ప్రకటనను జారీ చేసింది. రాజకీయ పార్టీలు తమ ప్రత్యర్థులు ఏఐ సాంకేతికతను ఉపయోగించి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని ఈసీకి ఫిర్యాదులు చేశాయి. ఈ నేపథ్యంలో, ఈసీ గతంలో మే 2024, జనవరి 2025లో జారీ చేసిన మార్గదర్శకాలను పునరుద్ఘాటిస్తూ కొత్త సలహా జారీ చేసింది. ఏఐ ద్వారా రాజకీయ నాయకులు ఎన్నికలకు సంబంధించిన సున్నితమైన సందేశాలను చిత్రీకరించడం ఎన్నికల సమానత్వాన్ని దెబ్బతీస్తుందని ఈసీ తెలిపింది. సింథటిక్గా రూపొందించిన సమాచారం తీవ్రమైన సవాలని ఈసీ అభివర్ణించింది. ఎవరి సమ్మతి లేకుండా వారి గుర్తింపు, రూపం, లేదా స్వరాన్ని తప్పుగా చిత్రీకరించే ఏఐ కంటెంట్ను ప్రచురించడం లేదా పంపడం చట్టవిరుద్ధమని ఈసీ స్పష్టం చేసింది. ఇటువంటి కంటెంట్ ఓటర్లను మోసం చేసేలా లేదా తప్పుదారి పట్టించేలా ఉండకూడదని ఆదేశించింది. అధికారిక పార్టీ హ్యాండిల్స్లో గుర్తించిన లేదా నివేదించిన ఏఐ ఆధారిత తప్పుడు కంటెంట్ను మూడు గంటల్లో తొలగించాలని ఈసీ ఆదేశించింది. ఈ కంటెంట్ను రూపొందించిన వ్యక్తుల వివరాలు, సమయ గుర్తులతో సహా రాజకీయ పార్టీలు అంతర్గత రికార్డులను నిర్వహించాలని, ఈసీ అవసరమైనప్పుడు వీటిని సమర్పించాలని సూచించింది.

**ఎన్నికల సమానత్వం కాపాడేందుకు చర్యలు**

ఈసీ ఈ ఆదేశాలను భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324, సమాచార సాంకేతిక నియమాలను ఆధారంగా చేసుకుని జారీ చేసింది. ఏఐ సాంకేతికత దుర్వినియోగం ద్వారా ఎన్నికల సమానత్వం దెబ్బతినకుండా చూడటమే ఈ ఆదేశాల లక్ష్యం. బిహార్ ఎన్నికల్లో స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ తీవ్రంగా కృషి చేస్తోంది. రాజకీయ పార్టీలు ఈ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, లేనట్లయితే తగిన చర్యలు తీసుకుంటామని ఈసీ హెచ్చరించింది. ఈ ఆదేశాలు రాజకీయ పార్టీల అధ్యక్షులు, చైర్మన్లు, ప్రధాన కార్యదర్శులకు వర్తిస్తాయి. ఏఐ సాంకేతికత దుర్వినియోగం నిరోధించడంలో ఈసీ చర్య ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా పరిగణిస్తున్నారు.



# 'ఆర్జేడీలోకి తిరిగి వెళ్లడం కంటే చావడం మేలు'

## తేజ్ ప్రతాప్ యాదవ్ సంచలనం

రాష్ట్రీయ జనతా దళ్ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ పెద్ద కుమారుడు, బీహార్ మాజీ మంత్రి తేజ్ ప్రతాప్ యాదవ్ సంచలన కామెంట్లు చేశారు. ఆర్జేడీలో తిరిగి చేరడం కంటే చనిపోవడం మేలంటూ తీవ్రంగా వ్యాఖ్యానించారు. తన తండ్రి, తమ్ముడు ఉన్న పార్టీ తనకు ఎలాంటి పదవులు ఇచ్చినా తాను తిరస్కరిస్తానని చెప్పారు. తన తమ్ముడు తండ్రి పేరును వాడుకునే ఈ స్థాయికి వచ్చాడని ఆరోపించారు. అలాగే 'జనశక్తి జనతా దళ్' పేరుతో సొంత పార్టీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. పట్నాః తేజ్ ప్రతాప్ యాదవ్.. 2015లో తొలిసారి అసెంబ్లీకి ఎన్నికైన మహువా నియోజకవర్గం నుంచే ఇప్పుడు పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం రోజు మీడియా ముందుకు వచ్చారు. ఈ సందర్భంగానే మాట్లాడుతూ.. తన రాజకీయ భవిష్యత్తు, కుటుంబ సంబంధాలపై సూటిగా మాట్లాడారు. 'మీరు తిరిగి ఆర్జేడీలో చేరుతారా?' అన్న ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. ఆ పార్టీలో తిరిగి చేరే బదులు చావడం మంచిదని చెప్పారు. తనకు అధికారంపై ఎలాంటి ఆశ లేదన్నారు. ప్రజలకు సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. నైతిక విలువలు, స్వీయ గౌరవమే తన దృష్టిలో అత్యున్నతమైనవి అని తీవ్రంగా వ్యాఖ్యానించారు. తాను నిజాయితీగా పని చేస్తున్నానని.. అందుకే ప్రజలు తనను ప్రేమిస్తారని, విశ్వసిస్తారని చెప్పారు. మరోవైపు ప్రతిపక్ష కూటమి అయిన 'ఇండియా' బ్లాక్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా తన సోదరుడు తేజస్వి యాదవ్ను ప్రకటించడంపై కూడా తేజ్ ప్రతాప్ స్పందించారు. అధికార పీఠం దక్కించుకోవడానికి కేవలం ప్రకటనలు సరిపోవని, ప్రజల సంపూర్ణ ఆశీర్వాదం తప్పనిసరి అని తేల్చి చెప్పారు. రాజకీయ నాయకులు రకరకాల ప్రకటనలు చేస్తుంటారని.. కానీ ప్రజల ఆశీర్వాదం ఎవరికి ఉంటే వారే అధికారాన్ని పొందుతారని అన్నారు. తమ తండ్రి పేరు చెప్పుకుని మాత్రమే తేజస్వీ ఈ స్థాయికి వచ్చాడని కూడా అన్నారు. ఈ ఎన్నికల్లో తాను ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోనని.. ఒకవేళ ఆర్జేడీ నుంచే ఏదైనా పదవి ఆఫర్ చేసినా తాను తిరస్కరిస్తానని చెప్పారు. అలాగే మహువా నియోజకవర్గంతో తనకు రాజకీయాల్లోకి రాకముందే అనుబంధం ఉందని, అక్కడి ప్రజలు తననే తమ ఎమ్మెల్యేగా కోరుకుంటున్నారని తేజ్ ప్రతాప్ తెలిపారు. ఈ ఎన్నికల్లో గెలవబోయేది తానేనన్న తేజ్ ప్రతాప్ యాదవ్.. ఎమ్మెల్యే అయ్యాకా మహువాలో క్రికెట్ స్టేడియం కట్టిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా తాను కట్టించబోయే మహువా క్రికెట్ స్టేడియంలో భారత్-పాకిస్థాన్ మ్యాచ్ కూడా జరుగుతుందని తాను హామీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.



# భారత ప్రజాస్వామ్యం - ప్రపంచానికి ఆదర్శం

● భారత్‌పై నోబెల్ గ్రహీత మరియా కొరినా మచాడో ప్రశంసలు.. ● త్వరలో స్వేచ్ఛాయుత వెనిజులాకు మోడీని ఆహ్వానిస్తా
● తప్పక రావాలంటూ ప్రధానికి మచాడో ప్రత్యేక విజ్ఞప్తి!

న్యూఢిల్లీ : 2025 నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మరియు భారత ప్రజాస్వామ్యంపై ప్రశంసలు కురిపించారు. వెనిజులాలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం 20 సంవత్సరాలుగా కృషి చేస్తున్న కార్యకర్త మరియా కొరినా మచాడో. భారతదేశాన్ని గొప్ప ప్రజాస్వామ్యం, ప్రపంచానికి ఆదర్శంగా అభివర్ణించారు. ఒక టీవీ ఛానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో, భారతదేశం వెనిజులాకు ఒక ముఖ్యమైన భాగస్వామిగా మారగలదని అన్నారు. వెనిజులాలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ తర్వాత రెండు దేశాలు అనేక రంగాలలో కలిసి పనిచేయగలవని మచాడో అశాభావం వ్యక్తం చేశారు. "భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో మాట్లాడి త్వరలో స్వేచ్ఛాయుత వెనిజులాకు ఆహ్వానించాలనుకుంటున్నాను" అని మచాడో అన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య పాత్రను ఆమె ప్రశంసించారు. ప్రజాస్వామ్యాన్ని బలంగా ఉంచడం చాలా ముఖ్యం అని అన్నారు. మహాత్మా గాంధీ అహింసా పోరాటం నుండి ప్రేరణ పొందడం గురించి మచాడో గొప్పగా చెప్పారు. "శాంతి బలహీనత కాదని మహాత్మ గాంధీ మొత్తం ప్రపంచానికి చూపించారు" అని ఆమె అన్నారు. 2024లో వెనిజులాలో జరిగిన అధ్యక్ష ఎన్నికలను ప్రస్తావిస్తూ, ప్రతిపక్షం అఖండ విజయం సాధించిందని, కానీ నికోలస్ మదురో ప్రభుత్వం ఆ ఎన్నికలను రద్దు చేసిందని ఆమె అన్నారు. మదురోకు శాంతియుతంగా అధికారాన్ని వదులుకోవాలని వారు ప్రతిపాదించారని, కానీ మదురో నిరాకరించి దేశంపై కఠినమైన అణిచివేతను ప్రారంభించారని ఆమె అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన కీలక మిత్రులలో ఒకరని మచాడో అన్నారు. అంతర్జాతీయ మద్దతుతో, మదురో తన సమయం ముగిసిందని అర్థం చేసుకుంటారని, అతను శాంతియుతంగా అధికారాన్ని వదులుకోవాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. వెనిజులాలో ప్రజాస్వామ్యం పునరుద్ధరించిన తర్వాత, భారత కంపెనీలు ఇంధనం, మౌలిక సదుపాయాలు, టెలికమ్యూనికేషన్లలో పెట్టుబడులు పెట్టవచ్చని మచాడో భారతదేశానికి చెప్పారు.

**భారతదేశం-వెనిజులా సంబంధాలు**

ప్రజాస్వామ్యం, మానవ హక్కులను సమర్థించే దేశాల జాబితాలో చేరాలని మచాడో భారతదేశాన్ని ఆహ్వానించారు. ప్రజాస్వామ్యం పునరుద్ధరించిన తర్వాత, భారతీయ కంపెనీలు ఇంధనం, మౌలిక సదుపాయాలు, టెలికమ్యూనికేషన్ రంగాలలో పెట్టుబడులు పెట్టవచ్చని ఆమె పేర్కొన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య బలం, అనుభవం వెనిజులా ప్రజాస్వామ్య పునర్నిర్మాణానికి మార్గనిర్దేశం చేయగలవని మచాడో పేర్కొన్నారు.
ప్రజాస్వామ్యాన్ని ఎప్పుడూ తేలికగా తీసుకోకూడదని, భారతదేశం వంటి పెద్ద ప్రజాస్వామిక దేశంలో బాధ్యత చాలా పెద్దదని, ఎందుకంటే ప్రపంచం మొత్తం ఇటువంటి ఉదాహరణల నుండి నేర్చుకుంటుందని మచాడో చివరకు సందేశం ఇచ్చారు.

# ఎల్ఐసీని ముంచే ప్రయత్నం

● అదానీ గ్రూప్‌నకు ప్రయోజనం చేకూర్చేందుకు కేంద్రం నిర్ణయం ● 30 కోట్ల మంది ఎల్ఐసీ పాలసీదారుల సేవింగ్స్ దుర్వినియోగం ● కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ ఆరోపణలు
● పార్లమెంట్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీతో దర్యాప్తుకు డిమాండ్



ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం 30 కోట్ల మంది లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ పాలసీదారుల సేవింగ్స్ను దుర్వినియోగం చేసిందని కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్నకు ప్రయోజనం చేకూర్చేందుకు సామాన్య పౌరుల జీవితకాల సేవింగ్స్ను కేంద్రం దుర్వినియోగం చేసిందని మండిపడింది. ఎల్ఐసీతో అదానీ గ్రూప్లో బలవంతంగా పెట్టుబడులు పెట్టించారని ఆరోపిస్తూ.. దీనిపై పార్లమెంట్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీతో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేసింది. అయితే ఈ ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం లేదా అదానీ గ్రూప్ నుంచి ఎటువంటి స్పందన రాలేదు. "30 కోట్ల మంది ఎల్ఐసీ పాలసీదారుల పొదుపు మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం అదానీ గ్రూప్లో పెట్టుబడులుగా పెట్టించి.. ఎలా దుర్వినియోగం చేసిందనే విషయానికి సంబంధించిన పలు విషయాలు ఇప్పుడే వెలుగులోకి వచ్చాయి. 2025 మేలో వివిధ అదానీ గ్రూప్ కంపెనీలలో సుమారు రూ.33 వేలకోట్ల ఎల్ఐసీ నిధులను పెట్టుబడి పెట్టడానికి భారత అధికారులు ప్రతిపాదనను రూపొందించి, ముందుకు తీసుకెళ్లారని అంతర్గత పత్రాలు వెల్లడిస్తున్నాయి" అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఓ ప్రైవేటు సంస్థను సమస్యల నుంచి బయట పడేసేందుకు ఎల్ఐసీ నిధులను వినియోగించడానికి ఆర్థిక మంత్రిత్వశాఖ, నీతి ఆయోగ్లకు ఏ అధికారం ఉందని ఆయన ప్రశ్నించారు. 2024 సెప్టెంబర్లో అమెరికాలో గౌతమ్ అదానీ, అతడి సహచరులు అధికారులకు లంచాలు ఇవ్వజూపడమే గాక.. ఆ కంపెనీ గురించి ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి వారి నుంచి నిధుల సేకరణకు పాల్పడినట్లు అభియోగం మోపడంతో అమెరికాలో వారిపై కేసు నమోదైన విషయాన్ని జైరాం రమేష్ గుర్తు చేశారు. ఆ సమయంలో కేవలం నాలుగు గంటల ట్రేడింగ్లో ఎల్ఐసీ రూ.7,850 కోట్ల నష్టాన్ని చవిచూసిందని జైరాం రమేష్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రజాధనాన్ని వారి మిత్రులకు పంచడం వల్లే అప్పట్లో ఈ సమస్య తలెత్తిందన్నారు. అదానీ గ్రూప్ ప్రయోజనం కోసమే విమానాశ్రయాలు ఓడరేవులు వంటి కీలకమైన మౌలిక సదుపాయాల ఆస్తులను కేంద్రం ప్రైవేటీకరించిందని ఆరోపించారు. అంతేకాకుండా విదేశాల్లో అదానీ గ్రూప్నకు కాంట్రాక్టులు ఇప్పించడానికి దౌత్య వనరులను కూడా దుర్వినియోగం చేశారని ఆరోపించారు.

# అభివృద్ధా? ఆటవిక పాలనా?

● ఏది కావాలో తేల్చుకోండంటూ బీహార్ ఓటర్లకు అమిత్ షా సూచన ● ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' వ్యతిరేకించిన 'ఇండియా' కూటమి ● చొరబాటుదారులను కాపాడేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ యాత్రలు ● ఎన్ని యాత్రలు ఎవరు చేసిన చొరబాటు దారులను గుర్తించి అరెస్టు చేస్తాం
● ఖగడియా జిల్లాలో హోంమంత్రి ఎన్నికల ప్రచారం



పట్నా: బిహార్లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఖగడియా జిల్లాలో అధికార, ప్రతిపక్ష నేతలు నేడు పోటాపోటీ ప్రచార సభలు నిర్వహించారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ'ను వ్యతిరేకించిందంటూ 'ఇండియా' కూటమిపై కేంద్రమంత్రి అమిత్ షా విరుచుకుపడ్డారు. ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తించి, వారి స్వదేశానికి తరలిస్తామన్నారు. బిహార్లో జంగల్రాజ్ (ఆటవిక పాలన) తిరిగి వస్తుందా? లేదా రాష్ట్రం అభివృద్ధి మార్గంలో కొనసాగుతుందా? అనేది ఈ ఎన్నికలు నిర్ణయిస్తాయన్నారు. "చొరబాటుదారులను కాపాడేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్ని యాత్రలైనా నిర్వహించనివ్వండి. ఏం చేసినా.. వారిని ఆయన రక్షించలేరు. ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తిస్తాం. ఓటరు జాబితా నుంచి పేరును తొలగిస్తాం. వారి స్వదేశానికి పంపిస్తాం" అని అమిత్ షా స్పష్టం చేశారు. ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కేవలం తన కుటుంబ ప్రయోజనాలపైనే దృష్టి సారించారని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నీతీశ్కుమార్ మాత్రం రాష్ట్ర సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఆర్జేడీ పాలనలో హత్యలు, దోపిడీలు తదితర అనేక నేరాలు యథేచ్ఛగా జరిగాయని, కానీ.. ఎన్డీయే హయాంలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని చెప్పారు. జంగల్రాజ్ తిరిగి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకోవడం లేదన్నారు. కేవలం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకే ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, బిహార్ (Bihar News) నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తెలిపారు. ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే.. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు 20 రోజుల్లోపు చట్టం తీసుకొస్తామన్నారు. 20 నెలల్లో నియామకాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఖగడియాలోని గోగ్రీలో నిర్వహించిన ప్రచార సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. బిహార్ను నంబర్ వన్గా మార్చేందుకు.. పెట్టుబడులు తీసుకురావడం, విద్యను ప్రోత్సహించడం, వైద్య సౌకర్యాలను మెరుగుపర్చడం అవసరమని పేర్కొన్నారు.

# థాయ్లాండ్ మాజీ రాణి సిరికిట్ కన్నుమూత



థాయ్ : థాయ్లాండ్ మాజీ రాణి సిరికిట్ 93 ఏళ్ల వయస్సులో కన్నుమూశారు. గత కొంత కాలంగా దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె అక్టోబర్ 24 శుక్రవారం రాత్రి 9.21 గంటలకు చులాలాంగ్కోర్న్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆమె మృతిని థాయ్లాండ్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. రక్త సంక్రమణ (బ్లడ్ ఇన్ఫెక్షన్) కారణంగా ఆమె ఆరోగ్యం క్రమంగా క్షీణించిందని అధికారులు తెలిపారు. వైద్య బృందం తీవ్ర ప్రయత్నం చేసినప్పటికీ పరిస్థితి మరింత దిగజారడం తో ఆమె తన చివరి శ్వాస విడిచింది. 1932 ఆగస్టు 12న జన్మించిన సిరికిట్ 18 ఏళ్ల వయసులో చక్రి వంశానికి చెందిన భూమిబోల్ అదుల్యాదేజ్ను వివాహం చేసుకున్నారు. ఆమె ప్రపంచంలోనే అత్యంత కాలం సేవలందించిన రాణి గా పేరు పొందారు. 2016లో భర్త భూమిబోల్ మరణం తర్వాత వారి కుమారుడు మహా వజిరాలొంగ్కోర్న్ రాజుగా బాధ్యతలు స్వీకరించారు. ఆమె బౌద్ధ సంస్థలకు మద్దతు ఇవ్వడం, గ్రామీణ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం 'సపోర్ట్ ఫౌండేషన్'ను స్థాపించడం వంటి సేవా కార్యక్రమాలకు ప్రసిద్ధి చెందారు. తన శైలీ, సొగసుతో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఆమె 1960లలో నాలుగుసార్లు "ఇంటర్నేషనల్ బెస్ట్ డ్రెస్డ్ లిస్ట్"లో చోటు దక్కించుకున్నారు. ఆమె మరణవార్తతో థాయ్ లాండ్ ప్రజలు ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖులు ఆమె మృతికి సంతాపం తెలుపుతున్నారు.

# చిరంజీవి గౌరవానికి రక్షణ ఇవ్వాల్సిందే

● పేరుతో సహా బికెదెలె వాడుకోవటంపై కోర్టు అభ్యంతరం
● వాణిజ్య ప్రయోజనాల కోసం చిరు పేరు వినియోగించడంపై నిషేధం ● వ్యక్తిత్వ హక్కులకు హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు ● ఏఐతో మార్ఫింగులు చేస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరికలు



హైదరాబాద్ : ప్రముఖ నటుడు కొణిదెల చిరంజీవి వ్యక్తిత్వ హక్కులకు అడ్-ఇంటరిమ్ ఇంజంక్షన్ (మధ్యంతర ఉత్తర్వులు)ను హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు శనివారం మంజూరు చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం పిటిషన్లో పేరు పొందిన పలువురితోపాటు ఎవరైనా వ్యక్తి లేదా సంస్థ అయినా చిరంజీవి వ్యక్తిత్వ, ప్రచార హక్కులను ఉల్లంఘించే విధంగా ఆయన పేరు, ఫొటోలు, వాయిస్ తదితర గుర్తించిన వాటిని అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగించడాన్ని న్యాయస్థానం నిషేధించింది. తన పేరు లేదా చిత్రం లేదా ప్రసిద్ధ సినీ శీర్షికలను అనుమతి లేకుండా వాడుకోవడం, ఆన్లైన్ ప్లాట్ఫార్మ్ మొదలైన వేదికలపై వినియోగించడం, అలాగే కృత్రిమ మేథస్సు ద్వారా రూపాంతరం చేసిన (మార్ఫ్ చేసిన) చిత్రాలు, వీడియోలను ప్రచారం చేయడాన్ని ఆపివేయాలని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు చిరంజీవి. భారతీయ చలనచిత్ర రంగంలో అగ్ర హీరోగా ఉన్నత స్థాయిలో ఉన్న చిరంజీవి స్థానాన్ని గుర్తిస్తూ.. ఆయన పేరుపెట్టి, చిత్రాలు తీసుకొని, వీడియో-మీమ్స్ చేసి, అనుమతి లేకుండా వినియోగం, తదితర చర్యల ద్వారా ప్రతివాదులు చేసిన ఉల్లంఘనలు ఆయన ఖ్యాతి, గౌరవానికి నష్టం కలిగిస్తున్నాయని చిరంజీవి తరఫు న్యాయవాదులు కోర్టులో ప్రస్తావించారు. ముఖ్యంగా డిజిటల్, ఏఐ వేదికల ద్వారా జరిగే వాణిజ్యపు దోపిడి, తప్పుడు ప్రతిరూపణలతో అపరిమిత నష్టం సంభవించే ప్రమాదాన్ని కోర్టు గమనించింది. ఈ నిషేధాజ్ఞ ప్రకారం చిరంజీవి పేరు, స్టేజ్ టైటిల్స్ ( మెగాస్టార్, చిరు, అన్నయ్య ), స్వరం, చిత్రం లేదా ఆయనకు మాత్రమే ప్రత్యేకమైన ఇతర వ్యక్తిత్వ లక్షణాలను ఏ రూపంలోనైనా, ఏ మాధ్యమంలోనైనా, వ్యక్తిగత లేదా వాణిజ్య లాభం కోసం నేరుగా గానీ పరోక్షంగా గానీ ఉపయోగించవద్దని న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు అందరూ ప్రతివాదులకు తక్షణమే నోటీసులు జారీ చేయాలని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను 27 అక్టోబర్ 2025కు న్యాయస్థానం వాయిదా వేసింది. వ్యక్తిత్వ లేదా ప్రచార హక్కుల ఉల్లంఘనలు, పరువు నష్టం చర్యలు జరిగితే, సంబంధిత పౌర, ఫౌజ్దారీ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సిటీ సివిల్ కోర్టు స్పష్టం చేసింది. టెలివిజన్ ఛానళ్లు, డిజిటల్ ప్లాట్ఫార్మ్లు, మీడియా సంస్థలు తదితర అన్నిరకాల వ్యక్తులు లేదా సంస్థలు, టీఆర్పీలు పెంచడం, వీక్షణలను లేదా లాభాలను పొందడం వంటి ఉదేశ్యాలతో, చిరంజీవి పేరు, చిత్రం, స్వరం, లైక్నెస్ లేదా ఇతర వ్యక్తిత్వ లక్షణాలను అనుమతి లేకుండా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని న్యాయస్థానం వార్నింగ్ ఇచ్చింది. ఈ ఉత్తర్వులు అమల్లో ఉన్న సమయంలో ఎవరైనా వ్యక్తి లేదా సంస్థ ద్వారా జరిగే ట్రోలింగ్, మార్ఫింగ్, అభ్యంతరకర కంటెంట్ ప్రచారం, లేదా అనుమతి లేని వాణిజ్య వినియోగంపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు హెచ్చరించింది.



"మీరు జీవించి ఉంటే, మీరు సృజనాత్మక వ్యక్తి."
-ఎలిజబెత్ గిల్బర్ట్



"సృష్టించాలనే కోరిక విశ్వాన్ని ఉనికిలోకి తెచ్చిన అదే స్ఫూర్తి."
-రూమి



"ఊహ అనేది ప్రతిచోటా బంగారు మార్గం."
- టెరెన్స్ మెక్కెన్నా

# కవిత వేరే కుంపటి పెట్టుకుంది

● హరీష్ రావు కొత్త పార్టీ కోసం చూస్తున్నాడు ● బీఆర్ఎస్ నేతల ఫ్రెస్టేషన్ మాటలు వింటుంటే జాలేస్తోంది
● వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపణలపై మంత్రి కోమటి రెడ్డి ఫైర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హ్యామ్ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే రోడ్లలో 8వేల కోట్ల స్కాం జరుగుతుందని మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రశాంత్ రెడ్డి ఆరోపణలపై మంత్రి తన దైన శైలిలో సమాధానమిచ్చారు. ఇటీవల బిఆర్ఎస్ నేతల ఫ్రెస్టేషన్ మాటలు వింటుంటే జాలేస్తుందన్నారు. గతంలో రోడ్లు వేయాలంటే మనసు రాలేదు.ఇప్పుడు అద్దం లాంటి రోడ్లు వేస్తామంటే బిఆర్ఎస్ వాళ్ల గుండెలు అదురుతున్నాయనీ అన్నారు. పచ్చకామెర్లోడికి లోకమంతా..పచ్చగానే కనిపిస్తుందన్నట్లు..అన్నిట్లోస్కాం లు చేసిన మీకు ఏది చూసిన స్కామే కన్పిస్తుందనీ ఎద్దేవా చేశారు. కాళేశ్వరం స్కాం,యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం స్కాం,ధరణి స్కాం,గొర్రెల స్కాం ఇలా చెప్పుకుంటూ పోతే పదేళ్ల కాలంలో మీరు చేసిన స్కాంలకు అంతే లేదని మండిపడ్డారు. కవిత వేరే కుంపటి పెట్టుకుంది..ఇవాళ్టి నుండి జనాల్లోకి అంటూ వెళ్తున్నది..మరోవైపు హరీష్ రావు కొత్త పార్టీ కోసం చూస్తున్నట్లు తెలుస్తోంది అని మంత్రి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గ్రాఫ్ రోజు రోజుకు పెరుగుతుండడం..ఆ పార్టీ నేతలు చెట్టుకొకరు,పుట్టకొక్కరు అవడం చూసి చోటా..మోటా బిఆర్ఎస్ నేతలు అయోమయంలో పడి.. ఆగం ఆగం అవుతున్నారనీ విమర్శించారు. మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి ఆరోపణలకు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సూటిగా సమాధానం చెప్పారు.."మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రుడే..కానీ ఇవాళ ఆయన మాట్లాడిన మాటలు చూస్తుంటే ఇంత అజ్ఞానా..? అని విచారం వ్యక్తం చేస్తున్న" అని అన్నారు. సీఆర్ఐఎఫ్ రోడ్లకు.. హ్యామ్ రోడ్ల విధానికి చాలా తేడా ఉంటుంది.. శాఖ మంత్రిగా పనిచేసిన ఆయనకు ఇది తెలియకపోవడం బాధాకరమన్నారు. సీఆర్ఐఎఫ్ లో కి. మీ1.75 కోట్లు అవుతుందన్నది సింపుల్ వైడెనింగ్ కోసం మాత్రమే,అదే హ్యామ్ మోడల్ లో చేస్తున్నది డబుల్ లేన్ బలోపేతం అది కూడా ఎన్‌హెచ్ఏఐ నార్మ్స్ ప్రకారం చేస్తున్నాం. కి.మీ రోడ్డు మెయింటెనెన్స్ కోసం 2కోట్లు అదనంగా ఖర్చు చేస్తున్నారు. ఒక్క కి.మీ రోడ్డు కోసం 6 కోట్లు అవుతుందని అసత్యాలు మాట్లాడాదని, నిజానికి 15 సంవత్సరాల్లో ఒక్క కి.మీ మెయింటెనెన్స్ కోసం ఖర్చు చేసేది కేవలం 20లక్షల లోపే..మొత్తం ఒక్క కి.మీ మీద మొత్తం కాలానికి 2కోట్ల90లక్షలు మాత్రమే అవుతుందని వివరించారు.

"కళ్ళద్దాలు పెట్టుకొని కూడా..0.4% ను 4% అని చదివావంటే నీ ఆరోగ్యం పై నాకు ఆందోళన కలుగుతుంది మిత్రమా" అని మంత్రి తన స్టైల్ సెటైర్ వేశారు.

మెయింటెనెన్స్ కోసం మొదటి సంవత్సరం ప్రభుత్వం ఏమి ఖర్చు చేయదనీ..రెండో సంవత్సరం నుండి ఐదు సంవత్సరాల వరకు 0.4% మాత్రమే చేస్తుందని,6వ సంవత్సరంలో 0.8%,7వ సంవత్సరంలో రోడ్ రెన్యువల్ కు 2.4%, తర్వాత 8 నుండి 12 సంవత్సరాల వరకు 0.4% శాతం,13 నుండి 0.8%శాతం అని ఇలా మొత్తం 15 సంవత్సరాల్లో మెయింటెనెన్స్ కోసం అయ్యే ఖర్చు కేవలం 20 లక్షల లోపే అని మంత్రి స్పష్టం చేశారు.

మొబైలైజేషన్ అడ్వాన్స్ అని ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు..కానీ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన హ్యామ్ మోడల్ నిబంధనల ప్రకారం ఇంట్రెస్ట్ తో కూడిన మొబైలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చి..నిర్మాణ సమయంలోనే వడ్డీతో సహా సంబంధిత నిర్మాణ సంస్థ బిల్లుల నుండే రికవరీ చేస్తామని మంత్రి తెలిపారు. "ఈ హ్యామ్ విధానం తెలంగాణలో కొత్తగా తెచ్చింది కాదు..ఇది వరకే కర్ణాటక రాష్ట్రంలో 20 ఏళ్ల నుండి అమలవుతుంది..అట్లాగే మధ్య ప్రదేశ్,మహారాష్ట్ర,రాజస్థాన్,ఉత్తర ప్రదేశ్,తమిళనాడు లాంటి రాష్ట్రాల్లో గత ఐదేళ్లుగా అమలులో ఉంది." అని తెలిపారు.ఈ టెండర్లలో చిన్న కాంట్రాక్టర్లు పాల్గొనవచ్చు అని ఇది వరకే నేను పిలుపునిచ్చాను. మీరు ఎగ్గొట్టి పోయిన బకాయిలు మేము చెల్లిస్తున్నాం. చిన్న కాంట్రాక్టర్లకు భరోసాగా నిన్ననే 100 కోట్ల పెండింగ్ బిల్లులు రిలీజ్ చేశాం" అని మంత్రి చెప్పారు. అవినీతి ఆరోపణలపై మంత్రి కోమటి రెడ్డి స్పందిస్తూ "నేను 6 సార్లు ప్రజల ఆశీర్వాదంతో చట్టసభలకు ఎన్నికైన ప్రజా ప్రతినిధిని..ఈ సుదీర్ఘ రాజకీయ జీవితంలో చిన్న మచ్చ(ఆరోపణ) కూడా నాపై లేదు.నేను అవినీతిని ప్రోత్సహించే వ్యక్తిని కాదు..అవినీతి జరిగితే చూస్తూ ఊరుకోను. తెలంగాణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేసి,ఆమరణ దీక్షతో ప్రాణ త్యాగానికి సిద్ధ పడ్డోడిని...నా చివరి శ్వాస వరకు తెలంగాణ ప్రజల మేలు కోసమే పనిచేస్తానని" మంత్రి ఎమోషనల్ అయ్యారు. మీరు ఎంత అరిచి గీ పెట్టినా.. దేశానికి రోల్ మోడల్ రోడ్లు నిర్మించి తీరుతామని తేల్చి చెప్పారు. అద్దం లాంటి రోడ్లు గనుక పూర్తయితే వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ 10 సీట్లకే పరిమితం అవుతుందనే భయం మీకు పట్టుకుందనీ, పసలేని ఆరోపణలతో పదే పదే అబద్ధాలు చెప్పి..అవి నిజం అవుతాయనుకోవడం మీ భ్రమ అన్నారు. "చింత చచ్చినా..పులుపు చావలేదన్నట్లు.." తెలంగాణ ప్రజలు మీ అహంకారాన్ని ఇంకా గమనిస్తున్నారు అంటూ బిఆర్ఎస్ కు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

# ప్రత్యేక విస్తృత ఓటరు జాబితా

● సవరణపై సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి సమీక్ష
● నిర్ణీత గడువులో అన్ని పనులు పూర్తిచేయాలని ఆదేశం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న ప్రత్యేక విస్తృత ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సన్నాహాలను ముఖ్య ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు ,నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారులు తో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఈఓ సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక విస్తృత సవరణలో భాగంగా చేపట్టాల్సిన అన్ని కార్యక్రమాలు నిర్ణీత గడువులో పూర్తిచేయాలని, ముఖ్యంగా టేబుల్‌టాప్ వ్యాయామం వంటి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గం, పోలింగ్ స్టేషన్ వారీగా పురోగతిని సమీక్షిస్తూ, ఖచ్చితమైన మరియు లోపరహిత ఓటర్ల జాబితా తయారీపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. తదుపరి సమీక్షా సమావేశం నవంబర్ 1, 2025న వీడియో కాన్ఫరెన్స్ రూపంలో నిర్వహించబడనుందని, అప్పటికి అన్ని పనులు పూర్తవ్వాలని ఆయన కలెక్టర్లను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఉప ముఖ్య ఎన్నికల అధికారి హరి సింగ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇటీవల సుధర్శన్ రెడ్డి ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన రెండు రోజుల జాతీయ సమావేశంలో పాల్గొన్నట్లు తెలిసింది. ఆ సమావేశంలో ఎన్నికల జాబితా నిర్వహణలో సాంకేతికత వినియోగం, పారదర్శకత పెంపు, ఓటర్ల సేవల మెరుగుదల మరియు ఉత్తమ పద్ధతుల అమలు వంటి అంశాలపై చర్చలు జరిగాయి. సీఈఓ సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకంగా, తప్పులేని, సమగ్ర ఓటర్ల జాబితాను సిద్ధం చేయడం ఎన్నికల శాఖ యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# వాయుగుండంగా మారిన అల్పపీడనం

● వచ్చే మూడు రోజులపాటు భారీ వర్షాలు! ● వాయువ్యదిశలో కదిలి 28 నాటికి తీవ్ర తుపానుగా మారే అవకాశం
● తుపాను తీరం దాటే సమయంలో బలమైన ఈదురు గాలులు

హైదరాబాద్ : ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగిన తీవ్ర అల్పపీడనం ఇవాళ ఉదయం అదే ప్రాంతంలో వాయుగుండంగా బలపడినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24 గంటల్లో ఈ వాయుగుండం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి మరింత బలపడి రేపు తీవ్రవాయుగుండంగానూ ఎల్లుండి ఉదయానికి తుపానుగా మారే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఇదే కాకుండా దక్షిణ అండమాన్ సముద్ర ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడినట్లు వాతావరణ కేంద్రం సూచించింది. తీవ్ర తుపానుగా మారే అవకాశం : నైరుతి బంగాళాఖాతం దాని సమీపంలోని పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ పేర్కొంది. ఈ తుపాను వాయువ్యదిశలో కదిలి మరింత బలపడి 28 అక్టోబర్ ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. కాకినాడకు సమీపంలో 28న సాయంత్రానికి తీవ్ర తుపానుగా మారి తీరాన్ని దాటే అవకాశం ఉన్నట్లు చెప్పింది. గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు : ఈ తీవ్ర తుపాను తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది. తెలంగాణలో మూడు రోజుల పాటు ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయంది. 26, 27, 28 తేదీల్లో ఉత్తర, ఈశాన్య జిల్లాల్లో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఆయా జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలు జారీ చేసింది. వాయుగుండంగా మారిన అల్పపీడనం – వచ్చే మూడు రోజులపాటు భారీ వర్షాలు! భాగ్యనగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం : హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం



కురుస్తోంది.షేక్‌పేట, గచ్చిబౌలి, రాయదుర్గం, కుత్బుల్లాపూర్, గండి మైసమ్మ, దుండిగల్, బహదూర్‌పల్లి, సూరారం, కూకట్‌పల్లి, మూసాపేట్, జేఎన్టీయూ, నిజాంపేట, ఇంద్రానగర్, శ్రీకృష్ణనగర్, శ్రీనగర్‌కాలనీ, జూబ్లీహిల్స్, అమీర్‌పేట్, ఎస్ఆర్ నగర్, సనత్ నగర్, ఎర్రగడ్డ, ఖైరతాబాద్, పంజాగుట్ట, కోఠి, పాతబస్తీ, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, అల్వాల్, ప్యాట్నీ, పారడైజ్, బేగంపేట్, మారేడుపల్లి, చిలకలగూడ, తార్నాక, ఓయూ క్యాంపస్, లాలాపేట్, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్, బహదూర్‌పల్లి, సూరారం, జీడిమెట్ల, గండిమైసమ్మ, దుండిగల్, బాలానగర్, జగద్గిరిగుట్ట, రాజేంద్రనగర్, కిస్మత్‌పురా, కాళీమందిర్, గండిపేట్, అత్తాపూర్ తదితర ప్రాంతాల్లో మోస్తరు వర్షం పడుతోంది.

## నిబంధనలను ఉల్లంఘిస్తున్న బిఆర్ఎస్‌పై చర్యలు తీసుకోవాలి

బిఆర్ఎస్ ప్రచారం చేయడంపై కాంగ్రెస్ ఫిర్యాదు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ(ఎం సి ఎం సి) నిబంధనలకు విరుద్ధంగా బి. ఆర్ ఎస్ పార్టీ తమ స్వంత పత్రికల్లో విచ్చల విడిగా ప్రచురిస్తున్న సంబంధిత వార్తలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ఎలెక్షన్ కమిషన్ నియమావళి ఉల్లంఘన కింద పరిగణిస్తూ ఇవన్నీ కూడా బి ఆర్ ఎస్ అభ్యర్థి ఖర్చుల కింద పరిగణించాలని ఫిర్యాదు చేయడం జరిగింది. మరే ఇతర పార్టీలకు సంభందించిన వార్త కథనాలను బిఆర్ఎస్ పార్టీ అనుబ%శీ%ధ ప్రసార సాధనాల్లో ప్రచురించటంలేదు.

కనీసం మీడియా విలువలను ఏమాత్రం పాటించకుండా నిస్సిగ్గుగా ఆ పత్రికలు వ్యవహరించటాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. మా ఫిర్యాదును పరిగణ లోకి తీసుకుని ఉల్లంఘనలకు పాలుపడుతున్న బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి పట్ల తగు చర్య తీసుకోవాలని జిల్లా ఎన్నికల రిటుర్నింగ్ అధికారి ఆర్. వీ. కర్ణన్ ను కలిసి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా సెల్ ఛైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి లిఖిత పూర్వకంగా ఆధారాలతో కూడిన పిర్యాదు చేయడం జరిగింది.

## హైదరాబాద్ సౌత్ ఈస్ట్ డీసీపీపై స్నాచర్ల

● కత్తితో దాడి చేసేందుకు దొంగల యత్నం
● దుండగులపై డీసీపీ కాల్పులు - ఒకరికి గాయాలు



హైదరాబాద్‌లో సౌత్ ఈస్ట్ డీసీపీ చైతన్యపై దొంగలు కత్తితో దాడి చేయడానికి యత్నించారు. ఈ క్రమంలో తోపులాట జరుగగా.. డీసీపీ గన్‌మెన్ కిందపడిపోయాడు. వెంటనే డీసీపీ చైతన్య గన్‌మెన్ వద్ద ఉన్న వెపన్ తీసుకుని తనను తాను కాపాడుకునే ప్రయత్నం చేశాడు. స్నాచర్‌పై మూడు రౌండ్ల కాల్పులు జరిపి అదుపులోకి తెచ్చారు. ఒక దొంగకు గాయాలు కాగా.. అతడిని వెంటనే నాంపల్లి ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనతో ప్రాంతంలో ఒకింత కలకలం చెలరేగింది.

తెలంగాణ రాష్ట్రంలో పోలీసు అధికారులపై దాడులు, హత్యా యత్నాలు పెరుగుతున్న నేపథ్యంలో.. హైదరాబాద్ నగరంలో జరిగిన తాజా ఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మొన్నటి నిజామాబాద్ జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్యా ఘటన మరువకముందే.. ఏకంగా డీసీపీ స్థాయి అధికారిపైనే కత్తి దాడి యత్నం జరగడం నగర భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఈ సంచలన ఘటన చాదర్‌ఘాట్‌లోని విక్టరీ ప్లే గ్రౌండ్ సమీపంలో చోటు చేసుకుంది.

చికిత్స పొందుతున్న హిమేష్‌ను పరామర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్

# మెరుగైన చికిత్సకు ఆదేశం

● ఎంతటి ఖర్చైనా వెనకాడేది లేదు
● అత్యవసర చికిత్సల నిమిత్తం ఐదు లక్షల మంజూరు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జగిత్యాల జిల్లా ధరూర్ క్యాంపు హాస్టల్ విద్యార్థి హిమేష్ ను షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ శనివారం సాయంత్రం పరామర్శించారు. చికిత్స పొందుతున్న హిమేష్ కు అందుతున్న వైద్య సేవలు గురించి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆసుపత్రి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. హిమేష్ కు మెరుగైన సేవలు అందించాలని, ఎంతటి ఖర్చైనా భరిస్తామని ఈ సందర్భంగా ఆసుపత్రి యశోద హాస్పిటల్స్ డైరెక్టర్ పవన్ కుమార్ గోరుకంటి కి మంత్రి లక్ష్మణ్ తెలిపారు. ఇదిలా ఉండగా పిడుగుపాటుతో తీవ్ర గాయాల పాలైన హిమేష్ ను మెరుగైన చికిత్స కోసం మంత్రి ఆదేశంతో సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రికి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. చికిత్స కోసం ఆస్పత్రి కి తీసుకువచ్చిన వెంటనే అత్యవసర చికిత్స నిమిత్తం యాజమాన్యానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ 5 లక్షల రూపాయలను మంజూరు చేసిన విషయం తెలిసిందే. జగిత్యాల జిల్లా ధరూర్ క్యాంపు ఎస్సీ హాస్టల్ విద్యార్థి హిమేష్ పిడుగుపాటు ప్రమాదంలో గాయపడటం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. హిమేష్ కు అండగా ఉంటామని, కలత చెందవద్దని హిమేష్ తల్లిదండ్రులకు మంత్రి లక్ష్మణ్ ధైర్యం చెప్పారు. ఎస్సీడిడి అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్, హైదరాబాద్ డిడి ప్రవీణ్ రెడ్డి, ఏడి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# వచ్చే ఏడాది నాటికి 19 వేల మెగా వాట్లకు గరిష్ట డిమాండ్

● విద్యుత్ సంస్థల సీఎండీ లతో చీఫ్ సెక్రటరి సమీక్ష ● మరి కొద్ది నెలల్లో అందుబాటులోకి యాదాద్రి పవర్ ప్లాంట్
● ఆటోమేషన్ దిశగా డీటీఆర్లు, ఫీడర్లు ● ఎలక్ట్రిక్ వెహికల్స్ పరంగా దేశానికి హైదరాబాద్ నగరం కాపిటల్ సిటీగా మారాలి
● రోజుకు 2.20 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తే సింగరేణి లక్ష్యం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రానున్న రబి, సమ్మర్ లో రికార్డు స్థాయిలో నమోదయ్యే విద్యుత్ డిమాండ్ కు తగ్గట్టు విద్యుత్ సంస్థలు సంసిద్ధంగా ఉండాలని ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ఐఏఎస్ విద్యుత్ సంస్థల యాజమాన్యాలను ఆదేశించారు. శని వారం, మింట్ కాంపౌండ్ లో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ ప్రధాన కార్యాలయం లో టీజీ ట్రాన్స్ కో చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ భాస్కర్, ఐఏఎస్, జెన్ కో చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ హరీష్, ఐఏఎస్, సింగరేణి కాలరీ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం, ఐఆర్ఎస్, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ, ఐఏఎస్, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి ఐఏఎస్ మరియు రెడ్ కో వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి అనిల తో పాటు విద్యుత్ సంస్థల డైరెక్టర్లు, చీఫ్ ఇంజినీర్లు మరియు సూపెరింటెండింగ్ ఇంజినీర్లతో నిర్వహించిన సమావేశం లో పలు అంశాలు సమీక్షించారు.

ఈ ఏడాది గరిష్ట డిమాండ్ 17162 మెగావాట్లకు చేరినా, ప్రభుత్వ ఆదేశాలతో విద్యుత్ సంస్థలు ముందస్తుగా తీసుకున్న చర్యల వలన విద్యుత్ సరఫరాలో ఎక్కడా ఓవర్ లోడింగ్ సమస్య లు తలెత్తలేదని తెలిపారు. ఇదే తరహాలో వచ్చే ఏడాది (2026) సమ్మర్/ రబి సీజన్ లో రాష్ట్ర వ్యాప్తంగా గరిష్ట డిమాండ్ 19 వేల మెగా వాట్లకు మించే అవకాశం వుండనున్నదన్నారు. ఈ నేపథ్యంలో రబి ప్రారంభానికి ముందే, తలపెట్టిన లైన్ల మరమ్మతులు, కొత్త ట్రాన్స్ ఫార్మర్ల ల ఏర్పాటుతో పాటు, ఇతర అభివృద్ధి పనులన్నీ డిసెంబర్ నాటికి పూర్తి చేయాలనీ చీఫ్ ఇంజినీర్లకు, సూపెరింటెండింగ్ ఇంజినీర్లకు దిశా నిర్దేశం చేసారు.

వచ్చే ఏడాది భారీగా డిమాండ్ పెరిగే నేపథ్యంలో దక్షిణ డిస్కం పరిధిలో 72, ఉత్తర డిస్కం పరిధిలో 31 నూతన సబ్ స్టేషన్ ల ఏర్పాటు, ట్రాన్స్ కో పరిధిలో 181 సబ్ స్టేషన్ల లో వున్నా పవర్ ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం పెంచుతున్నట్లు తెలిపారు. దీనికి తోడు అదనంగా దక్షిణ డిస్కం లో 8384, ఉత్తర డిస్కం లో 5280 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు చేయనున్నారు. దీనికి తోడు 33/11 నూతన లైన్లు, 33/132/220/400 కేవీ సబ్ స్టేషన్‌ల గల సామర్థ్యం పెంచే దిశగా చర్యలు ప్రారంభించినట్లు పేర్కొన్నారు..

తెలంగాణ జెన్ కో పరిధిలోని విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఓవర్ హాలింగ్ దాదాపు అన్ని యూనిట్లలో పూర్తయ్యింది. ప్లాంట్ల ఓవర్ హాలింగ్ త్వరలో పూర్తి చేయనున్నారు. మరి కొద్ది నెలల్లో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని అన్ని యూనిట్లు అందుబాటులోకి వస్తాయని, దీని వలన ఈ ప్లాంట్ నుండి మొత్తం 4000 మెగా వాట్ల విద్యుత్ అందుబాటులోకి వస్తుంది. థర్మల్ ప్లాంట్లకు అవసరమైన బొగ్గు అందుబాటులో



ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి సీఎండీ శ్రీ బలరాం మాట్లాడుతూ, ప్రస్తుతం 1.80 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తున్నామని, నవంబర్ నాటికి ప్రతి రోజు 2.20 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేయనున్నట్లు, రబి, సమ్మర్ నాటికి, రాష్ట్ర జెన్ కో పరిధిలోని బొగ్గు ఆధారిత ప్లాంట్లకు బొగ్గు సరఫరా లో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా తగు చర్యలు చేపడుతున్నామన్నారు.

వినియోగదారులకు మరింత మెరుగైన పారదర్శక సేవలు అందించేందుకు గాను, 11 కేవీ నెట్వర్క్ స్థాయిలో గల ట్రాన్స్‌ఫార్మర్ల, ఫీడర్ల నిర్వహణలో ఆటోమేషన్ విధానం అమలులోకి తీసుకురావాలని సీఎండీ లకు ముఖ్య కార్యదర్శి సూచించారు. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ నగరానికి మాత్రమే పరిమితమైన స్కాడా తరహా సాంకేతికను గ్రామాలకు సైతం విస్తరింపజేయాలన్నారు. దక్షిణ డిస్కం పరిధిలో నివహిస్తున్న ఫీడర్ ఔటేజ్ మేనేజ్మెంట్ మంచి ఫలితాలు ఇస్తున్నదని, ఇదే విధానం అన్ని స్థాయిల్లో అమలు చేయాలని ఆదేశించారు.పీఎం – ఈ డ్రైవ్ లో భాగంగా ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జింగ్ స్టేషన్ లకు ఇస్తున్న రాయితీలను ప్రభుత్వ సంస్థలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా అవగాహనా కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌ను హబ్‌గా మార్చడంలో విద్యుత్ సంస్థలు, రెడ్ కో సంయుక్తంగా ముందుకు వెళ్లాలన్నారు. ఇప్పటికే రాష్ట్రము లో భారీగా పెరుగుతున్న ఈ వాహనాల సంఖ్యకు తగినట్లు ఛార్జ్ స్టేషన్లు ఏర్పాటు చేసి హైదరాబాద్ ను దేశానికి ఈవీ వాహనాల రాజధానిగా మార్చాలని సీఎండీ లకు సూచించారు. దక్షిణ డిస్కం పరిధిలో ఈ డ్రైవ్ లో భాగం గా చేస్తున్న సర్వే లో అక్టోబర్ 25 నాటికి 3121 ప్రాంతాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ ల ఏర్పాటుకు స్థలాలు గుర్తించడం జరిగిందని, ఈ సంఖ్య మరింతగా పెరిగే అవకాశమున్నదని దక్షిణ డిస్కం సీఎండీ శ్రీ ముషారఫ్ ఫరూఖీ, ఐఏఎస్ తెలిపారు.ముఖ్య మంత్రి, ఉప ముఖ్య మంత్రి , విద్యుత్ సంస్థలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందన్నారు. మన కర్తవ్యంగా విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని ఉన్నతాధికారులను సూచించారు.

## జాగృతి 'జనం బాట' కు పలువురి మద్దతు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు, అమర వీరుల ఆశయాల సాధనకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని ప్రకటించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కు మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం మద్దతు ప్రకటించింది. జనం బాట కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ గన్ పార్క్ అమరుల స్థూపం వద్ద నివాళులు అర్పించే కార్యక్రమంలో పాల్గొన్న కవితకు సంఘం ప్రధాన కార్యదర్శి మల్లూరి అనిల్ కుమార్ వినతి పత్రం సమర్పించారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన 250 గజాల ఇంటి స్థలంతో పాటు రూ. 25 వేల పెన్షన్ హామీని అమలయ్యేలా చూడాలని ఆయన కోరారు. దీనిపై స్పందించిన కల్వకుంట్ల కవిత కచ్చితంగా ఉద్యమకారుల సంక్షేమ సంఘానికి అండగా ఉంటానని ప్రకటించారు. ప్రభుత్వం వారికిచ్చిన హామీలు అమలయ్యే వరకు పోరాటం చేస్తానని అన్నారు. అదే విధంగా ప్రతి జిల్లాలో ఉద్యమకారుల లిస్ట్ సిద్ధం చేసి వారికి పెన్షన్ వచ్చేలా కృషి చేస్తానన్నారు. తమ పోరాటానికి కవిత అండగా ఉంటానని ప్రకటించటం పట్ల మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లూరి అనిల్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. కవిత జనం బాట కార్యక్రమానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు.

# రాజీవ్ స్వగృహ ఓపెన్ ప్లాట్లకు ఈ-వేలం

● కుర్మల్ గుడ, బహదూర్ పల్లి, తొర్రూర్‌లలో మొత్తం 167 ప్లాట్ల విక్రయం
● అక్టోబరు 28-30 వ తేదీ వరకు వేలం నిర్వహణ ● మేనేజింగ్ డైరక్టర్ వి.పి. గౌతం వెల్లడి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఎటువంటి వివాదాలు లేని నివాసయోగ్యమైన ఓపెన్ ప్లాట్లను ఇ-వేలం ద్వారా నిర్వహించడానికి తెలంగాణ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మరోసారి నోటిఫికేషన్ ఇచ్చింది. తమ అభిరుచులకు అనుగుణంగా ఇంటిని నిర్మించేందుకు అనువుగా ఉన్న స్థలాలను (ప్లాట్లను) కొనుగోలు చేయడానికి ఇది మరో చక్కటి అవకాశం అని రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరక్టర్ వి.పి. గౌతం తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని కుర్మల్ గుడ, తొర్రూర్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని బహదూర్ పల్లి ప్రాంతాల్లోని మొత్తం 167 ప్లాట్లకు అక్టోబర్ 28 నుంచి 30 వ తేదీ వరకు 3 రోజుల పాటు ఈ-వేలం ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తొర్రూర్ లో 200-500 చదరపు గజాల విస్తీర్ణంలోని 120 ప్లాట్లకు, కుర్మల్ గుడలో 200-300 చ. గజాల విస్తీర్ణంలోని 29 ప్లాట్లు, అలాగే బహదూర్ పల్లిలో 200 -1000 చ. గజాల విస్తీర్ణంలోని 18 ప్లాట్లను ఈ-వేలం ద్వారా విక్రయిస్తున్నామన్నారు. ప్రజలకు చక్కటి వసతులతో కూడిన నివాస భూములను అందుబాటులోకి తెచ్చే ప్రక్రియలో భాగంగా పూర్తి పారదర్శకమైన విధానంలో ఈ-వేలం ద్వారా వీటిని విక్రయిస్తున్నామని ఆయన వివరించారు. ఈ ప్రాంతాల్లోని ప్లాట్లకు గతంలో బహిరంగ వేలం నిర్వహించగా, ప్రస్తుతం ఈ-వేలం ద్వారా విక్రయించాలని నిర్ణయించారు. ఈ వేలం ద్వారా స్థలాలను కొనుగోలు చేయాలనుకునే వారు ముందుగా ఆన్ లైన్ లో పోర్టల్ లో రిజిస్టర్ చేయించుకోవాలన్నారు. ఈ వేలం పాటల్లో పాల్గొంటున్న బిడ్డర్ల వివరాలు, బిడ్డింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు ఎవరికీ తెలియవని, అందువల్ల కొనుగోలు దారులు స్వేచ్ఛగా వేలం ప్రక్రియలో పాల్గొని నచ్చిన ధరకు స్థలాలను కొనుగోలు చేయవచ్చు. ఈ ప్లాట్లన్నీ కనీస మౌలిక సదుపాయాలు కల్పించబడిన, అభివృద్ధి చెందిన లే అవుట్లలో ఉన్నాయి. తొర్రూర్ లో సుమారు 100 ఓపెన్ ప్లాట్ల విక్రయానికి గతంలో నిర్వహించిన వేలం ప్రక్రియలో చదరపు గజం భూమి ధర గరిష్టంగా రూ 67.500 వేల వరకు పలికి ప్లాట్లు హాట్ కేకుల్లా అమ్ముడుపోయాయి. అయినప్పటికీ ప్రస్తుత నోటిఫికేషన్ లో చదరపు గజానికి కనీస ధర రూ.25 వేలు గాను, కుర్మల్ గుడలో సైతం గతంలో చ.గజానికి సుమారు రూ.29 వేల ధర పలికినప్పటికీ ప్రస్తుత కనీస ధర రూ.20 వేలుగా నిర్ధారించారు. బహదూర్ పలిల్లో సైతం గతంలో ఆఫ్ సెట్ ధర కంటే చాలా అధికంగా రూ.47 వేల వరకు చ.గజం ధర పలికినా గతంలోని కనీస ధరలకే (కార్నర్ ప్లాట్లు రూ.30 వేలు, ఇతర ప్లాట్లకు రూ.27 వేలు) ప్రస్తుతం కూడా విక్రయిస్తున్నట్లు ప్రకటించారు.

ఈ-వేలం షెడ్యూల్

కుర్మల్ గుడ, బహదూర్ పల్లిలోని ని ప్లాట్లకు పోర్టర్‌లో రిజిస్ట్రేషన్ కు ఆఖరు తేదీ అక్టోబరు 27 వ తేదీ కాగా అక్టోబరు 28 వ తేదీ ఉదయం కుర్మల్ గుడ లోని 29 ప్లాట్లకు, మధ్యాహ్నం బహదూర్ పల్లి లోని 18 ప్లాట్లకు ఈ-వేలం నిర్వహిస్తారు. అలాగే తొర్రూర్ లోని 120 ప్లాట్ల కొనుగోలు దారులు 28 వ తేదీ నాటికి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. వీటికి సంబంధించి 29, 30 తేదీల్లో ఒక్కో సెషన్ లో 30 ప్లాట్లు చొప్పున మొత్తం నాలుగు సెషన్స్ లలో వేలం నిర్వహించనున్నారు. పూర్తి వివరాలు రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ వెబ్ సైట్‌లో చూడవచ్చు.

## కళలు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ లక్ష్యం

● భారతీయ సాంస్కృతిక వారసత్వానికి అంకితం
● ఐహెచ్‌సీఎల్ నేత గౌరవ్ పొఖరియాల్



తిరుపతి : కళలు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ తమ లక్ష్యమని ఇండియన్ హోటల్స్ కంపెనీ లిమిటెడ్ (ఐహెచ్‌సీఎల్) ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ (హ్యూమన్ రిసోర్సెస్) గౌరవ్ పొఖరియాల్ తెలిపారు. దేశ సంపన్నమైన సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే ప్రక్రియలో శతాబ్ద కాలంగా అంకితభావంతో పని చేస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న మా 250 పైగా హోటళ్ల ద్వారా ఉత్తరాఖండ్‌లోని ఋషికేశ్ నుంచి పశ్చిమ బెంగాల్‌లోని రాయచక్ వరకు పవిత్ర గంగా నది తీర ప్రాంతాల్లోని సంప్రదాయాలు, ఆధ్యాత్మికతను గౌరవిస్తూ దేశ సాంస్కృతిక సంపదను ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. దీని కోసం ప్రత్యేక టూర్లు అందిస్తున్నామన్నారు. తరతరాలుగా ఉన్న సంప్రదాయాలను జీవంతో చూపిస్తూ సమాజానికి తమ మూలాలను గుర్తు చేస్తున్నామని తెలిపారు. ప్రయాణికులు రాజస్థాన్‌లోని బిష్ణోయి గ్రామంలో ప్రత్యేక గిరిజన జీవనాన్ని, కర్నాటక చరిత్ర, మైసూరు దసరా ఉత్సవ వైభవాన్ని ఆస్వాదించవచ్చన్నారు. ఉదయపూర్‌లోని మోలేలా టెర్రకోట ఆర్ట్ ద్వారా టెర్రకోటలో చేతితో అచ్చువేయబడిన కథలను చూడవచ్చన్నారు. బగ్రూ హ్యాండ్ బ్లాక్ ప్రింటింగ్ ద్వారా వస్త్రాలు, డిజైన్ల రూపంలో ప్రేమ కథను తెలుసుకోవచ్చని తెలిపారు. అదే నగరంలో బ్లూ పొట్టరీ కళ ద్వారా తుర్కో- పర్షియన్ సంప్రదాయం ఎలా జీవించి ఉందో చూసి తెలుసుకోవచ్చన్నారు. కోల్‌కతాలో జరిగే దుర్గాపూజ, వారణాసిలో గంగా హారతి భక్తి, ఆధ్యాత్మికు ప్రతీకగా నిలుస్తాయన్నారు. కోల్‌కతాలోని చోటేలాల్ కి ఘాట్ చారిత్రక నదీతీరాన్ని సంరక్షించడం, పునరుద్ధరించడం కూడా ఈ పర్యటనలలో ఒక భాగం అన్నారు. పాథ్య పేరుతో అమలు చేస్తున్న ఈఎస్జీ ం కార్యక్రమం కింద దేశ సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించడం, ప్రోత్సహించడం లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు.



# రష్యా చైనాల

# వలపు వల..

**అగ్ర రాజ్యం అమెరికా విలవిల - వలపులతో మొదలు పెట్టి పెళ్లి.. పిల్లల వరకు.. అందగత్తెలు**

**బయటకు.. పోతున్న టెక్ కంపెనీల ట్రేడ్ సీక్రెట్లు - భారీ ఎత్తున నష్టాలు చవిచూడాల్సి వస్తుందంటున్న ఆర్థిక నిపుణులు**

అమెరికా సాంకేతిక రంగానికి గుండెకాయలాంటి "సిలికాన్ వ్యాలీ"లో కలకలం రేగుతోంది. "సెక్స్ వార్ఫేర్" అనే కొత్త తరహా గూఢచర్యం భయానక వాతావరణాన్ని సృష్టించింది. ప్రపంచ టెక్ ఆధిపత్యాన్ని సవాల్ చేయాలనే లక్ష్యంతో చైనా, రష్యా వంటి దేశాలు అందమైన యువతులను గూఢచారిణులుగా ఉపయోగిస్తూ అమెరికా కంపెనీల రహస్యాలను దోచుకునేందుకు యత్నించడం సర్వత్రా హాట్ టాపిక్గా మారింది. ఈ విషయంపై అగ్రరాజ్య ఇంటిలిజెన్స్ హెచ్చరికలు చేస్తుండటంతో అక్కడి ట్రంప్ సర్కారు గడగడలాడిపోతోంది. మరిన్ని వివరాలలోకి వెళితే...

*సిలికానీ వ్యాలీలో.. చైనా, రష్యా గూఢచర్యం ఎంతో అభివృద్ధి చెందిందనే రిపోర్టులు.. అమెరికాని టెన్షన్ పెడుతున్నాయ్. కోల్డ్ వార్ నిఘా నుంచి.. వెంచర్ క్యాపిటల్, టెక్ స్టార్టప్లలోకి చొరబడటం దాకా.. ఈ రెండు దేశాల స్పై ఆపరేషన్లు పెరిగాయ్. 2017లో రష్యన్ కాన్సులేట్ మూసివేసిన తర్వాత కూడా.. రష్యా హానీపాట్స్, మధ్యవర్తులను ఉపయోగిస్తోంది. ఇక.. చైనా అయితే.. టెక్నాలజీ, ఐపీ అడ్రస్ల కోసం.. ఓ భారీ వలనే విసురుతోంది. ఈ విషయంలో.. యూఎస్ కౌంటర్ ఇంటలిజెన్స్ అనేక అడ్డంకులను ఎదుర్కొంటోంది. ఎందుకంటే.. స్టార్టప్స్ తరచుగా బెదిరింపులను తక్కువగా రిపోర్ట్ చేస్తాయ్. మరోవైపు.. సిలికాన్ వ్యాలీలోని ఓపెన్ కల్చర్.. స్పై ఆపరేషన్లను సులభతరం చేస్తోంది. అందువల్లే.. చైనా, రష్యా.. హానీ ట్రాప్ పద్ధతుల్లో.. దిగ్గజ టెక్ కంపెనీల నుంచి ట్రేడ్ సీక్రెట్స్ దొంగిలిస్తున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయ్. బడా టెక్ కంపెనీల్లో.. విలువైన సమాచారాన్ని యాక్సెస్ చేయగలిగే వారిని.. ప్రేమలోకి దించడం గానీ, వలపు వల విసరడం గానీ చేసి.. తమకు కావాల్సిన సమాచారాన్ని రాబట్టుకుంటున్నారు. తమ సంబంధాలతో.. మేధో సంపత్తి, మిలటరీ టెక్నాలజీతో పాటు ఇతర రహస్య సమాచారాన్ని దొంగిలించడమే లక్ష్యంగా.. గూఢచర్యం చేస్తున్నారు.*



**స్టార్టప్లను లక్ష్యంగా చేసుకున్న కొత్త పద్ధతి :** ఇక గూఢచర్యం ఇప్పుడు కేవలం వ్యక్తిగత స్థాయిలోనే కాకుండా, స్టార్టప్ల రూపంలో కూడా జరుగుతోంది. అమెరికా స్టార్టప్లను ఆకర్షించేందుకు చైనా పెట్టుబడిదారులు, టెక్ సమ్మిట్లు, పోటీలు నిర్వహిస్తున్నారు, వాటి వ్యాపార నమూనాలు, సాంకేతిక ఆవిష్కరణలను సమగ్రంగా సేకరిస్తున్నారు. ఇంటెలిజెన్స్ నిపుణుల ప్రకారం, చైనా ప్రభుత్వం మద్దతుతో నడుస్తున్న కొన్ని ఇన్వెస్ట్మెంట్ కంపెనీలు "ఇన్నోవేషన్ ఎక్స్ఛేంజ్" పేరుతో టెక్ కంపెనీల డేటా, AI అల్గారిథమ్స్, చిప్ డిజైన్లు దోచుకుంటున్నట్లు పేర్కొన్నాయి.

**చైనాకు చెందిన వారి వీసాలను రద్దు చేస్తున్న అమెరికా :** హానీ ట్రాప్, సెక్స్ వార్ఫేర్ లాంటి గూఢచర్య పద్ధతులు.. టెక్ కంపెనీల్లో ఇంటర్నల్ టెన్షన్ని పెంచుతాయ్. సంస్థలకు తీవ్రమైన ఆర్థిక, జాతీయ భద్రతా నష్టాలను కలిగిస్తాయ్. ఇలాంటి ఎన్నో రిపోర్ట్స్, న్యూస్.. పబ్లిక్ డొమైన్లో ఉన్నప్పటికీ.. జనంలో చర్చ జరిగినప్పటికీ.. గూఢచర్యాన్ని ఆపడం కష్టమవుతుంది. ఎందుకంటే.. స్పై ఆపరేషన్లన్నీ.. చాలా సీక్రెట్గా జరుగుతుంటాయ్. దొంగిలించబడిన మేధో సంపత్తితో.. విదేశీ ప్రత్యర్థులు.. రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఖర్చు లేకుండా.. దాదాపు ఒకే తరహా ఉత్పత్తులను తక్కువ ధరకు విక్రయిస్తారు. దీనివల్ల.. అమెరికన్ కంపెనీల మార్కెట్ వాటా తగ్గిపోతుంది. మిలటరీకి సంబంధించిన సున్నితమైన టెక్నాలజీ దొంగిలించడం వల్ల.. జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లుతుంది. అందువల్ల.. ఎఫ్ బిఐతో పాటు ఇతర గూఢచార సంస్థలు.. సిలికాన్ వ్యాలీతో పాటు తమ డిఫెన్స్ పరిశ్రమలపైనా నిఘా పెంచాయి. ముఖ్యంగా.. ఈ తరహా సరికొత్త వార్ఫేర్ని నిరోధించేందుకు చురుగ్గా పనిచేస్తున్నాయ్. ఇప్పటికే.. చైనాకు చెందిన విద్యార్థులు, పరిశోధకులు గూఢచార కార్యకలాపాలు చేస్తున్నారని అనుమానం వచ్చిన వారి వీసాలను అమెరికా రద్దు చేసింది.



**ఆస్తులను కాపాడుకునేందుకు ప్రయత్నాలు :** మరోవైపు.. దిగ్గజ టెక్ కంపెనీలన్నీ.. ఉద్యోగులతో పాటు కొత్తగా జాబ్స్ కోసం అప్లై చేసిన వారికి సంబంధించి.. తనిఖీలను కఠినతరం చేశాయ్. చైనా లింకులున్న వారి పట్ల మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయ్. ముఖ్యంగా.. సైబర్ చొరబాట్లను అరికట్టేందుకు.. కంప్యూటర్ భద్రతా వ్యవస్థలను పటిష్టం చేస్తున్నాయ్. తమ సిబ్బందికి కూడా హానీ ట్రాప్ లాంటి గూఢచర్య వ్యూహాలపై అవగాహన కల్పించేందుకు.. ప్రత్యేక సెషన్స్ నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. సోషల్ మీడియాలో హనీ ట్రాప్ ప్రయత్నాలను గుర్తించేందుకు ఏఐ, మెషీన్ లెర్నింగ్ అల్గారిథమ్లను డెలవప్ చేస్తున్నారు. విదేశీ గూఢచారుల నుంచి అమెరికన్ ఆస్తులను, మేధో సంపత్తిని, టెక్నాలజీని కాపాడుకునేందుకు.. అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు.

**ఎరగా అందమైన, ఆకర్షణీయమైన మహిళలు :** చైనా, రష్యాకు చెందిన కొందరు ఆపరేటర్లు.. అమెరికా టెక్ కంపెనీల్లోకి చొరబడి, అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులను ప్రలోభపెట్టేందుకు అందమైన మహిళల్ని ఎరగా వాడుతున్నట్లు తేలింది. కొన్ని సందర్భాల్లో.. ఆ గూఢచారి మహిళలు.. తమ టార్గెట్లను పెళ్లి కూడా చేసుకుంటారు. టెక్నాలజీపరమైన రహస్యాలను దొంగిలించే క్రమంలో.. ఎక్కువ కాలం వారితో ఉండాల్సి వచ్చినప్పుడు.. పిల్లలను కూడా కంటారు. అందుకోసమే.. ఇంటలిజెన్స్ ఎక్స్పర్ట్స్ దీనిని సెక్స్ వార్ఫేర్ అని పిలుస్తున్నారు. ఇదంతా.. టెక్ ప్రపంచంలో పెరుగుతున్న అమెరికా ఆధిపత్యానికి ముప్పును సూచిస్తోందని చెబుతున్నారు. చైనాలో పెట్టుబడులు పెట్టే.. అమెరికా కంపెనీలకు సలహాలు ఇచ్చే నిపుణులు.. దీనిని గమనించారు.

**టెక్నాలజీ, ట్రేడ్ సీక్రెట్స్ టార్గెట్గా చైనా, రష్యా గూఢచర్యం :** అయితే.. సెక్స్ బేస్డ్ గూఢచర్యం ఇప్పుడున్న ముప్పులో ఓ పార్ట్ మాత్రమే. యూఎస్ బిజినెస్ ప్లాన్ని సేకరించేందుకు.. చైనా అమెరికా గడ్డపై స్టార్టప్ కాంపిటీషన్స్ నిర్వహిస్తోంది. ఈ ఆపరేషన్కి.. రష్యా, చైనా.. తమ దేశ పౌరులు, పెట్టుబడిదారులు, విద్యావేత్తలు, క్రిప్టో అనలిస్టులను.. అనధికార నిఘా ఏజెంట్లుగా వాడుతుండటం వల్ల.. ఈ కార్యకలాపాలను గుర్తించడం కష్టతరమవుతోందని నిపుణులు అంటున్నారు. మరోవైపు.. అందమైన తమ దేశపు మహిళలకు.. ఓ టార్గెట్ని సెలక్ట్ చేయడం, వారిని పెళ్లి చేసుకోవడం.. ఓ లక్ష్యంతో పిల్లల్ని కనడం, జీవితాంతం.. టెక్ సీక్రెట్స్ సేకరించే ఆపరేషన్ నిర్వహించడం లాంటివి చేస్తున్నారు. ఈ రకంగా చేయడం వల్ల.. అస్సలు అనుమానమే వచ్చే పరిస్థితి లేదంటున్నారు. ఈ విధంగా.. మేధో సంపత్తిని దొంగిలించేందుకు.. ఏడాదికి 600 బిలియన్ డాలర్ల దాకా ఖర్చవుతోంది. ఇదంతా.. ఎక్కువగా చైనా నుంచే జరుగుతోంది. స్టార్టప్లు.. చైనా ఇన్వెస్టర్లతో తమ బిజినెస్ ప్లాన్ని పంచుకుంటే.. రహస్యాలను కోల్పోయే ప్రమాదం ఉంది. లేనిపక్షంలో.. వాళ్లు చైనాకే వెళ్లాల్సి వచ్చే ప్రమాదం కూడా ఉంది.

**ఏఐ డిఫెన్స్ రంగాలపై దృష్టి. :** సిలికాన్ వ్యాలీలోని ప్రధాన లక్ష్యాలు కృత్రిమ మేధస్సు , క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, రక్షణ టెక్నాలజీలకు సంబంధించిన కంపెనీలు. ఈ రంగాల్లో అమెరికా ఆధిపత్యాన్ని దెబ్బతీయడం కోసం చైనా ప్రభుత్వం అనధికారికంగా "సాంకేతిక గూఢచర్య బృందాలను" ఏర్పాటు చేసిందని ఇంటెలిజెన్స్ రిపోర్టులు సూచిస్తున్నాయి. ఇందులో చైనా మాత్రమే కాకుండా దక్షిణ కొరియా, ఇజ్రాయిల్, ఇరాన్ వంటి దేశాలు కూడా అమెరికా టెక్ రంగంలో సైలెంట్ గా నిఘా కార్యక్రమాలు సాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ఇజ్రాయిల్ సైబర్ సెక్యూరిటీ స్టార్టప్ల ద్వారా అమెరికా డిఫెన్స్ సిస్టమ్ని పరోక్ష పర్యవేక్షణ కోసం అమెరికా అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో సిఐఏ, ఎఫ్బిఐ సంస్థలు టెక్ రంగ ఉద్యోగులకు కఠినమైన భద్రతా మార్గదర్శకాలను జారీ చేశాయి. అజ్ఞాత సోషల్ మీడియా కాంటాక్ట్ని తిరస్కరించడం, వ్యక్తిగతంగా పంచుకోకపోవడం, వ్యాపార ప్రాజెక్టుల వివరాలను రక్షించడం వంటి సూచనలు అందించారు. ఇప్పటికే 200 కంటే ఎక్కువ "హనీట్రాప్ కేసులు"ను విచారిస్తున్నట్లు సమాచారం.

**భవిష్యత్తుల్లో అమెరికా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదా? :** సిలికాన్ వ్యాలీ.. ఇప్పుడు సాఫ్ట్ ఎకనమిక్ గూఢచర్యానికి కేంద్రంగా మారింది. టెక్నాలజీతో పాటు ట్రేడ్ సీక్రెట్ని కూడా టార్గెట్గా చేసుకుంది. చైనా దీనిని.. డ్రాఫ్టా పిలుస్తోంది. యూఎస్ యాక్సెస్ని నిరోధించేందుకు.. డీవోడీ నిధులతో కూడిన స్టార్టప్లలో వాటాలు కొనుగోలు చేస్తోంది. సిలికాన్ వ్యాలీ ఓపెన్ కల్చర్ కూడా గూఢచారులు ఎంట్రీ ఇచ్చేందుకు.. రూట్ క్లియర్ చేస్తోంది. సౌత్ కొరియా, ఇజ్రాయెల్ లాంటి అమెరికా మిత్రదేశాలు కూడా.. సైలెంట్గా తమకు కావాల్సిన సమాచారాన్ని సేకరిస్తుంటాయని.. ఇంటలిజెన్స్ ఎక్స్పర్ట్స్ చెబుతున్నారు. గూగుల్, ఆపిల్, ఎన్విడియా, టెస్లా వంటి వస్తువులు కూడా తమ అంతర్గత భద్రతా వ్యవస్థలను పునరాలోచిస్తున్నాయి. "సెక్స్ వార్ఫేర్" రూపంలో జరుగుతున్న ఈ గూఢచర్యం ఇప్పుడు అమెరికా టెక్ ప్రపంచానికి కొత్త యుద్ధం లాంటిది. అని చెప్పక తప్పదు. మరి రానున్న రోజులలో ఈ విషయంపై ట్రంప్ సర్కారు ఏ నిర్ణయం తీసుకోనుందో చూడాలి మరి.

**బి.వి.రమణ**
*94407 40015*

## సెక్స్ ఆధారిత గూఢచర్యం..



అన్నింట్లో తామే ముందున్నామని విర్రవీగే అమెరికా.. ఈ విషయంలో మాత్రం చాలా వెనుకబడింది. తమ చుట్టూ ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు చాలా టైమ్ తీసుకుంది. దిగ్గజ టెక్ కంపెనీలన్నీ ఉండే.. సిలికాన్ వ్యాలీలో.. అకస్మాత్తుగా సెక్స్ వార్ఫేర్ పెరిగిపోయింది. చైనా, రష్యాకు చెందిన ఆపరేటర్లు.. టెక్ కంపెనీల్లోకి చొరబడేందుకు, అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులను ప్రలోభ పెట్టేందుకు, అక్కడి ట్రేడ్ సీక్రెట్స్ని.. దొంగిలించేందుకు అందమైన, ఆకర్షణీయమైన మహిళలను వాడుతున్నట్లు తేలింది. ఇదే.. ఇప్పుడు అందరినీ షాక్కి గురిచేస్తోంది. అంతేకాదు.. ఓ గూఢచారి మహిళ.. ఓ టెకీని పెళ్లి కూడా చేసుకుంది. ఆమెను.. అతను ఓ మీటింగ్లో కలిశాడు. ఆమె అందమైనదే కాదు.. ఎంతో తెలివైంది కూడా. అతనంటే నిజంగానే ఎంతో ప్రేమ ఉన్నట్లు, ఇష్టం ఉన్నట్లు నమ్మించింది. కొన్నేళ్ల తర్వాత.. ఆమె ఓ ఇంటలిజెన్స్ ఆపరేషన్లో భాగమని, అమెరికా వాడే టెక్నాలజీ నుంచి అనేక రహస్యాలను తెలుసుకునేందుకు వచ్చిందని.. తెలుసుకున్నాడు. ఇదే.. ఇప్పుడు సిలికాన్ వ్యాలీలో నడుస్తున్న లేటెస్ట్ స్పై ఆపరేషన్. ఈ గూఢచారిణులు టెక్ కంపెనీల సీనియర్ ఇంజనీర్లు, మేనేజర్లు, పరిశోధకులతో సన్నిహిత సంబంధాలు పెంచుకుని, వ్యక్తిగతంగా సేకరించడం ప్రారంభిస్తారు. కొంతమంది వారిని వివాహం చేసుకోవడం ద్వారా కుటుంబ స్థాయిలో సంబంధాలు పెంచుకుని.. దశాబ్దాలపాటు కంపెనీ రహస్యాలపై నియంత్రణ సాధిస్తారు. నిఘా నిపుణుల ప్రకారం ఇది గతంలో ప్రసిద్ధి చెందిన "హనీట్రాప్" విధానానికి ఆధునిక రూపంగా అభివర్ణిస్తున్నారు. ఇప్పుడు ఈ పద్ధతి సాంకేతిక రంగానికి పెద్ద ముప్పుగా మారింది. చైనా, రష్యా గూఢచార సంస్థలు ఈ వ్యూహాన్ని క్రమబద్ధంగా అమలు చేయడానికి అమెరికా ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా చైనాకు చెందిన యువత లింక్డ్ఇన్, ఎక్స్ (ట్విట్టర్), అంతర్జాతీయ బిజినెస్ కాన్ఫరెన్సులు వేదికగా టెక్ ప్రొఫెషనల్స్ని లక్ష్యంగా చేసుకున్నారు. తనకు లింక్డ్ ఇన్లో అనేక ఆకర్షణీయమైన చైనీస్ మహిళల నుంచి రిక్వెస్టులు వస్తున్నాయి. వారు టెక్ ప్రాజెక్టుల పేరుతో క్లోజ్ అవుతున్నారని చెప్పారు. వర్జీనియాలో జరిగిన ఒక సమావేశంలో ఇద్దరు చైనీస్ మహిళలు తనను నేరుగా సంప్రదించే ప్రయత్నం చేశారు.

## అమెరికాకు భారీ నష్టం..

అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ కౌన్సిల్ అంచనా ప్రకారం.. ప్రతి సంవత్సరం సుమారు $600 బిలియన్ల విలువైన మేధో సంపత్తి దొంగతనం జరుగుతోంది. ఇందులో అధిక భాగం చైనా మూలంగా జరుగుతోందని నివేదికలు చెబుతున్నాయి. ఇది కేవలం టెక్ కంపెనీలకు మాత్రమే కాకుండా, దేశ భద్రతకు కూడా తీవ్రమైన ముప్పుగా మారుతోంది. ముఖ్యంగా.. చైనా.. అమెరికన్ టెక్నాలజీని, వాణిజ్య అభివృద్ధికి ఉపయోగపడే వాటిని అక్రమంగా సంపాదించడంలో.. చైనా అత్యంత చురుకైన విదేశీ శక్తిగా కనిపిస్తోంది. విద్యార్థులు, పరిశోధకుల ముసుగులో గూఢచర్య కార్యకలాపాలు జరుపుతోందనే ఆరోపణలు ఎప్పటి నుంచో ఉన్నాయ్. ఇందుకోసం.. యూఎస్ పొలిటీషియన్స్తోనూ విస్తృతమైన సంబంధాలు ఏర్పరచుకుంటున్నారు. మరోవైపు.. రష్యా కూడా యూఎస్లో గూఢచర్యం విషయంలో సీరియస్గా కనిపిస్తోంది. వెంచర్ క్యాపిటల్ సంస్థలు, టెక్ స్టార్టప్లలోకి చొరబడటంపై ఫోకస్ పెట్టింది. టెక్నాలజీ పరమైన రహస్యాలను దొంగిలించేందుకు.. చైనా, రష్యా సిలికాన్ వ్యాలీనే సెలక్ట్ చేసుకోవడానికి ఓ రీజన్ ఉంది. ఇక్కడ.. సెమీ కండక్టర్ల నుంచి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్



దాకా.. కీలకమైన టెక్నాలజీలన్నింటినీ.. సిలికాన్ వ్యాలీ సెంటర్గా ఉంది. ఇలా.. మేధో సంపత్తి దొంగతనం ద్వారా అమెరికా ఆర్థిక వ్యవస్థకు.. ఏడాదికి కొన్ని వందల బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతోందని చెబుతున్నారు.

# ఆసీస్‌పై టీమిండియా గ్రాండ్ విక్టరీ

## చెలరేగిన రోహిత్, విరాట్ - రోహిత్ శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు
## 2-1 తేడాతో సిరీస్ దక్కించుకున్న ఆసీస్



ఆస్ట్రేలియా వన్డే సిరీస్??ను భారత్ విజయంతో ముగించింది. సిడ్నీ వేదికగా శనివారం జరిగిన మూడో వన్డేలో టీమ్ఇండియా ఆల్?రౌండ్ ప్రదర్శనతో ఘన విజయం సాధించింది. స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ (121), విరాట్ కోహ్లీ (74) చెలరేగడంతో 237 పరుగుల లక్ష్యాన్ని భారత్ 38.3 ఓవర్లలోనే ఛేదించింది. ఆసీస్ బౌలర్లలో జోష్ హేజిల్?వుడ్ 1 వికెట్ దక్కించుకున్నాడు.

సెంచరీతో కదం తొక్కిన రోహిత్ శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. 237 లక్ష్య ఛేదనను రోహిత్- గిల్? ధాటిగానే ఆరంభించారు. కెప్టెన్ శుభ్?మన్ గిల్ (24), రోహిత్ బౌండరీలు బాదడంతో జట్టు స్కోర్ 10 ఓవర్లకు 60 దాటింది. ఈ దశలో గిల్?ను హేజిల్?వుడ్ ఔట్ చేశారు. ఆ తర్వాత ఆసీస్?కు మరో వికెట్ దక్కలేదు. విరాట్ కోహ్లీతో రోహిత్ చాలా రోజుల తర్వాత భారీ పార్ట్?నర్షిప్ నిర్మించాడు. ఈ ఇద్దరూ స్వేచ్ఛగా బ్యాటింగ్ చేస్తు స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. ఈ క్రమంలోనే రోహిత్ సెంచరీ, విరాట్ హాఫ్ సెంచరీ పూర్తి చేశారు.

వన్డేల్లో హిట్?మ్యాన్?కు ఇది 33వ శతకం కావడం విశేషం. అటు విరాట్?కు ఇది 75వ వన్డే హాఫ్ సెంచరీ. సెంచరీ తర్వాత రోహిత్ స్పీడ్ పెంచాడు. మ్యాథ్యూ షార్ట్ వేసిన 38వ ఓవర్లో రోహిత్ సిక్స్, ఫోర్ బాదగా, ఆ తర్వాతి ఓవర్లో విరాట్ బౌండరీ కొట్టి మ్యాచ్?ను ముగించాడు. రో- కో జోడీ ఈ ఇన్నింగ్స్?తో అభిమానులకు ట్రీట్ ఇచ్చింది. ఈ ఇద్దరూ రెండో వికెట్‌కు 169 బంతుల్లో 168 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.

అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 46.3 ఓవర్లకు 236 పరుగులకు ఆలౌటైంది. మ్యాట్ రెన్?షా (56 పరుగులు) ఒక్కడే హాఫ్ సెంచరీ సాధించాడు. హర్షిత్ రానా 4 వికెట్లతో సత్తా చాటాడు. టీమ్ఇండియా బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ 2, అక్షర్ పటేల్, కుల్దీప్ యదవ్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.

### టాప్ స్కోరర్

కాగా ఈ సిరీస్?లో హిట్?మ్యాన్ టాప్? స్కోరర్?గా నిలిచాడు. మూడు వన్డేల్లోనూ బ్యాటింగ్?కు దిగిన రోహిత్ తొలి మ్యాచ్?లోనే విఫలమయ్యాడు. ఆ తర్వాత రెండు మ్యాచ్?ల్లో రోహిత్ వరుసగా 73, 121 స్కోర్లు నమోదు చేశాడు. దీంతో 3 మ్యాచ్?ల్లో 101.00 యావరేజ్?తో మొత్తం 202 పరుగులు చేశాడు. దీంతో రోహిత్?కే 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు కూడా దక్కింది.

### సిరీస్ ఆసీస్?s

ఇక ఈ మ్యాచ్?లో వన్డే సిరీస్ ముగిసింది. తొలి రెండు మ్యాచ్ ల్లో ఆసీస్ నెగ్గగా, మూడో వన్డేలో భారత్ విజయం సాధించింది. దీంతో 2-1 తేడాతో ఆసీస్ సిరీస్? దక్కించుకుంది.

### రోహిత్ సూపర్ రికార్డ్!

కాగా, ఈ మ్యాచ్?లో టీమ్ఇండియా సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ అరుదైన ఘనత అందుకున్నాడు. రానా బౌలింగ్?లో ఓవెన్ బాదిన బంతిని రోహిత్ క్యాచ్ అందుకున్నాడు. దీంతో వన్డే కెరీర్?లో రోహిత్ 100 క్యాచ్?లు పూర్తి చేసుకున్న అరుదైన ఘనత సాధించాడు. అలాగే నథన్ ఎల్లిస్ ఇచ్చిన క్యాచ్?ను కూడా రోహిత్ అందుకున్నాడు.






# ఆసీస్‌పై రోహిత్, విరాట్ విధ్వంసం

## దెబ్బకు వరల్డ్ రికార్డులు బద్దలు! - సిడ్నీలో రో-కో రికార్డుల మోత
## రోహిత్ 50వ సెంచరీ- రెండో అత్యధిక పరుగుల వీరుడిగా కోహ్లీ

భారత స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియాతో మూడో వన్డేలో అరుదైన రికార్డులు సాధించారు. వన్డేల్లో అత్యధిక పరుగులు సాధించిన రెండో బ్యాటర్గా కింగ్ కోహ్లీ రికార్డు నెలకొల్పాడు. మరోవైపు సెంచరీతో అదరగొట్టిన రోహిత్ శర్మ తన కెరీర్లో 50 అంతర్జాతీయ శతకాలు పూర్తి చేశాడు. దీంతో ఆస్ట్రేలియా నిర్దేశించిన 238 పరుగుల లక్ష్యాన్ని భారత్ ఈజీగా ఛేదించింది. ఈ క్రమంలోనే కోహ్లీ- రోహిత్ శర్మ అనేక రికార్డులు తమ బద్దలుకొట్టారు. ఆ రికార్డులు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఓవరాల్గా ఇది 50వ సెంచరీ

సెంచరీతో అదరగొట్టిన రోహిత్ శర్మకు ఓవరాల్గా ఇది 50వ శతకం. వన్డేల్లో అతడికిది 33వ సెంచరీ. ఈ క్రమంలోనే భారత్ తరపున ఇంటర్నేషనల్ కెరీర్లో అత్యధిక సెంచరీలు బాదిన మూడో బ్యాటర్గా నిలిచాడు. అతడి కంటే ముందు సచిన తెందూల్కర్ (100), కోహ్లీ (82) ఉన్నారు. ఇంకా ఆస్ట్రేలియాలో పర్యటిస్తూ ఆ జట్టుపై ఎక్కువ సెంచరీలు (6) చేసిన బ్యాటర్గానూ రోహిత్ శర్మ రికార్డ్ కొట్టాడు. ఆ తర్వాతి స్థానంలో విరాట్ కోహ్లీ (5 సెంచరీలు) ఉన్నాడు. వీటితో పాటు వన్డేల్లో వందో క్యాచ్ సైతం అందుకున్నాడు. ఈ మ్యాచ్లో రోహిత్ శర్మ 105 బంతుల్లోనే సెంచరీ చేసి, 125 బంతుల్లో 121 పరుగులతో నాటౌట్గా నిలిచాడు.

### రెండో అతిపెద్ద వయస్కుడిగా

భారత్ తరపున పురుషుల వన్డేల్లో సెంచరీ చేసిన రెండో అతి పెద్ద వయస్కుడిగా రోహిత్ నిలిచాడు. ఇవాల్టికి రోహిత్ వయసు 38 ఏళ్ల 178 రోజులు. ఈ లిస్టో సచిన్ టాప్లో ఉన్నాడు. అతడు 2012లో బంగ్లాదేశ్పై 38 ఏళ్ల 327 రోజుల వయసులో సెంచరీ చేశాడు. వరల్డ్వైడ్గా వన్డేల్లో సెంచరీ చేసిన అతి పెద్ద వయస్కుడిగా రికార్డ్ ఖుర్రామ్ ఖాన్ (%ఖూజు%) పేరిట ఉంది. అతడు 43 ఏళ్ల 162 రోజుల్లో ఈ ఘనత సాధించాడు.

### వన్డేల్లో రెండో అత్యధిక పరుగుల వీరుడిగా కోహ్లీ

ఇక ఈ మ్యాచ్లో హాఫ్ సెంచరీ సాధించిన విరాట్ కోహ్లీ వన్డేల్లో రెండో అత్యధిక పరుగుల వీరుడిగా నిలిచాడు.




**వన్డేల్లో అత్యధిక పరుగులు**

| పరుగులు | బ్యాటర్ పేరు | ఇన్నింగ్స్ |
|---|---|---|
| 18426 | సచిన్ తెందూల్కర్ | 452 ఇన్నింగ్స్ |
| 14255 | విరాట్ కోహ్లీ | 293 లి ఇన్నింగ్స్ |
| 14234 | కుమార సంగక్కర | 380 ఇన్నింగ్స్ |
| 13704 | రికీ పాటింగ్ | 365 ఇన్నింగ్స్ |

68 రోహిత్ శర్మ *
67 కుమార్ సంగక్కర

**150 పరుగుల పైగా భాగస్వామ్యం నెలకొల్పిన జోడీలు**

12 సచిన్ తెందూల్కర్- సౌరభ్ గంగూలీ
12 రోహిత్ శర్మ- విరాట్ కోహ్లీ
7 దిల్షాన్- సంగక్కర

## మహిళా క్రికెటర్ల వేధింపుల
# నిందితుడి అరెస్ట్!
### ఆసీస్ క్రికెటర్లకు చేదు అనుభవం
### మహిళా క్రికెటర్లను వేధించిన ఆకతాయి!



వన్డే ప్రపంచకప్?లో భాగంగా భారత్?లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్లకు చేదు అనుభవం ఎదురైంది. టోర్నీలో భాగంగా శనివారం ఇందౌర్? వేదికగా సౌతాఫ్రికా?తో ఆస్ట్రేలియా ఆడేందుకు సిద్ధమౌతోంది. ఈ క్రమంలో ఆస్ట్రేలియా జట్టుకు చెందిన ఇద్దరు మహిళా క్రికెటర్ల పట్ల ఓ ఆకతాయి దురుసుగా ప్రవర్తించాడు. హొటర్ రూమ్ నుంచి నడుచుకుంటూ వెళ్తున్న ప్లేయర్లను అకతాయి అసభ్యకరంగా తాకి ఇబ్బందులకు గురిచేశాడు. దీంతో ఆసీస్ జట్టు మేనేజర్ ఫిర్యాదు మేరకు? పోలీసులకు నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

**అసలేం జరిగిందంటే?**

ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచకప్?లో పాల్గొనేందుకు ఆస్ట్రేలియా గతనెల భారత్‌కు వచ్చింది. టోర్నీలో భాగంగా ఇవాళ సౌతాఫ్రికాతో ఇందౌర్ వేదికగా ఆసీస్ గ్రూప్ స్టేజ్ మ్యాచ్ ఆడాల్సిఉంది. ఈ నేపథ్యంలో ఆసీస్ జట్టు రీసెంట్ గా ఇందౌర్‌కు చేరుకుంది. ఈ క్రమంలోనే ఆస్ట్రేలియా జట్టు మహిళా క్రికెటర్లను ఓ ఆకతాయిలు వేధింపులకు గురి చేశాడు. గురువారం ఇందౌర్‌లోని హొటల్ నుంచి బయటకు వచ్చి కేఫ్? వైపు నడుచుకుంటూ వెళుతుండగా, మోటా ర్ సైకిల్‌పై ఉన్న ఓ ఆకతాయి వారిని ఫాలో అయ్యాడు. వారిలో ఒకరిని అనుచితంగా తాకి వెళ్లిపోయాడు. దీంతో బాధితులు జరిగిన సంఘటన గురించి తమ జట్టు మేనేజర్‌కు వివరించారు. విషయం తెలుసుకున్న మేనేజర్ ఈ వ్యవ హారాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కమిషనర్ హిమానీ మిశ్రా బాధితుల నుంచి వాంగ్మూలాన్ని సేకరిం చారు. నిందితుడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అయితే బైక్ నంబర్ ఆధారంగా నిందితుడిని పట్టుకున్నామని పోలీసులు తెలిపారు. అతడిపై గతంలో క్రిమినల్? కేసులు నమోదయ్యాయని, ఈ కేసులు దర్యాప్తు కొనసా గుతోందని అధికారులు తెలిపారు.

**ఇక వరల్డ్‌కప్ విషయానికొస్తే,** : ఇవాళ మ్యాచ్ అనంతరం సెమీస్?లో టీమ్ఇండియా ప్రత్యర్థి ఎవరో తేలిపోతుంది. ప్రస్తుతానికి పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. ఇంగ్లాండ్, భారత్ మూడు, నాలుగు స్థానాల్లో కొనసాగు తున్నాయి. నాలుగో ప్లేస్?లో ఉన్న టీమ్ఇండియా మొదటి స్థానంలో ఉన్న టీమ్?ను సెమీస్?లో ఢీకొట్టనుంది. లీగ్? స్టేజ్?లో భారత్? తన చివరి మ్యాచ్?ను ఆదివారం బంగ్లాదేశ్?తో ముంబయిలో తలపడనుంది.

**స్పందించిన బిసిసిఐ :** ఈ ఘటనపై బీసీసీఐ స్పందించింది. క్రీడాకారిణులతో అనుచితంగా ప్రవర్తించడం దురదృష్టకర మని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా అసహనం వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు దేశ గౌరవాన్ని దెబ్బతీస్తాయ న్నారు. సమాచారం అందుకున్న వెంటనే స్పందించి నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులను అభినందించారు. ఈ ఘటనపై క్రికెట్ ఆస్ట్రేలియా సైతం పోలీసులకు ఫిర్యాదు చేసింది. గురువారం తమ ప్లేయర్లు హొటల్ గది నుంచి కెఫేకు నడిచివెళ్తుండగా నిందితుడు వారితో అసభ్యంగా ప్రవర్తించినట్లు వెల్లడించింది. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరింది.

# సర్ఫరాజ్ ఖాన్ పై ధిక్కార స్వరం
### ముంబై కెప్టెన్ శార్దూల్ ఠాకూర్ సంచలన వ్యాఖ్యలు
### బీసీసీఐ ఆదేశాలు బేఖాతరు - భారత క్రికెట్ వర్గాల్లో గందరగోళం



ముంబై బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ విషయంలో భారత క్రికెట్ వర్గాల్లో గందరగోళం నెలకొంది. సౌతాఫ్రికా 'ఏ' జట్టుతో జరగనున్న అనధికార టెస్ట్ సిరీస్కు సర్ఫరాజ్ ఖాన్ను సెలెక్టర్లు ఆశ్చర్యకరంగా పక్కన పెట్టారు. అంతేకాకుండా జాతీయ జట్టులో స్థానం దక్కాలంటే ముంబై జట్టులో అతను తన కామన్ ప్లేస్ (నం. 5) కంటే పై స్థానంలో బ్యాటింగ్ చేయాలని బీసీసీఐ సూచించినట్లు సమాచారం. అయితే, ముంబై కెప్టెన్ శార్దూల్ ఠాకూర్ ఈ సూచనను దాదాపుగా తోసిపుచ్చారు. తమ బ్యాటింగ్ ఆర్డర్ పటిష్టంగా ఉందని, మార్పు అవసరం లేదని స్పష్టం చేశారు. దీంతో సర్ఫరాజ్ ఖాన్ భవిష్యత్ సెలక్షన్ల కోసం ముంబై జట్టులో ఏ స్థానంలో బ్యాటింగ్ చేయాలనే దానిపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది.

వెస్టిండీస్ సిరీస్కు సెలక్ట్ కాకపోవడంపై నిరాశ చెందిన సర్ఫరాజ్ ఖాన్, సౌతాఫ్రికా 'ఏ'తో జరగనున్న రెండు మ్యాచ్ల అనధికార టెస్ట్ సిరీస్లో కచ్చితంగా ఆశించాడని సమాచారం. అయితే, అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ అతన్ని ఈ సిరీస్కు కూడా విస్మరించింది. దీంతో సర్ఫరాజ్ రంజీ ట్రోఫీలో ముంబై తరఫున ఆడాల్సి వచ్చింది. సర్ఫరాజ్ చివరిసారిగా 2024లో న్యూజిలాండ్తో జరిగిన టెస్ట్ సిరీస్లో భారత్ తరపున ఆడాడు.

జాతీయ జట్టులోకి తిరిగి రావాలంటే, సర్ఫరాజ్ ఖాన్ తన నం.5 ప్లేస్ నుండి పై స్థానంలో బ్యాటింగ్ చేయాలని బీసీసీఐ సూచించినట్లు వార్తలు వచ్చాయి. దీనివల్ల అతను తన సామర్థ్యాన్ని మరింత ప్రదర్శించడానికి అవకాశం ఉంటుందని సెలెక్టర్లు భావించారు. అయితే, ముంబై జట్టు కెప్టెన్ శార్దూల్ ఠాకూర్ ఈ అంశంపై భిన్నంగా స్పందించారు. జమ్మూ కాశ్మీర్తో జరిగిన సీజన్ తొలి మ్యాచ్లో సర్ఫరాజ్, సీనియర్ ఆటగాళ్లు అజింక్యా రహానే, సిద్ధేష్ లాడ్ తర్వాత బ్యాటింగ్ చేశాడు. శార్దూల్ ఠాకూర్ స్పష్టం చేస్తూ.. "మా బ్యాటింగ్ ఆర్డర్ పటిష్టంగా ఉంది, మేము ఎలాంటి మార్పులు చేయాల్సిన అవసరం లేదు" అని అన్నారు.

సర్ఫరాజ్ ఖాన్ తిరిగి భారత జట్టులోకి రావడానికి ఇండియా 'ఏ' మ్యాచ్లు ఆడాల్సిన అవసరం లేదని శార్దూల్ ఠాకూర్ పేర్కొన్నారు. గాయం నుంచి కోలుకొని తిరిగి ఆడుతున్న సర్ఫరాజ్, స్థిరంగా పరుగులు సాధిస్తే, అతను నేరుగా జాతీయ టెస్ట్ జట్టులోకి తిరిగి రాగలడు అని ఠాకూర్ బలంగా చెప్పారు. "ఇండియా 'ఏ' జట్టు అంతర్జాతీయ క్రికెట్కు సిద్ధం చేయాలనుకునే ఆటగాళ్లను చూస్తుంది. అంతర్జాతీయ క్రికెట్ ఆడేందుకు సర్ఫరాజ్కు ఇండియా 'ఏ' మ్యాచ్లు అవసరం లేదని నేను భావిస్తున్నాను. అతను పరుగులు చేస్తే నేరుగా టెస్ట్ సిరీస్లో కూడా ఆడగలడు" అని ముంబై కెప్టెన్ తెలిపారు.

సర్ఫరాజ్ ఖాన్ ఏ స్థానంలో బ్యాటింగ్ చేసినా రాణించగల కెపాసిటీ ఉన్న సీనియర్ ఆటగాడని శార్దూల్ ఠాకూర్ కొనియాడారు. "అతను ఒత్తిడితో కూడిన పరిస్థితుల్లో ఎప్పుడూ మంచి ప్రదర్శన ఇచ్చే సీనియర్ ప్రొఫెషనల్. అతను ఏ స్థానంలో బ్యాటింగ్ చేసినా, స్థిరంగా భారీ స్కోర్లు చేస్తూనే ఉంటాడు. అతను నిరాశపరచని స్పెషల్ టాలెంటెడ్ పర్సన్" అని ఠాకూర్ అన్నారు.

ప్రస్తుతానికి భారత జట్టు యాజమాన్యం, సెలెక్టర్లు సర్ఫరాజ్ భవిష్యత్తుపై ఇంకా స్పష్టమైన నిర్ణయానికి రాలేదు. దీంతో ముంబై సెలెక్టర్లు, జాతీయ సెలెక్టర్ల మధ్య సమన్వయం లోపించినట్లు కనిపిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో సర్ఫరాజ్ దృష్టి కేవలం భారీ స్కోర్లు చేయడంపైనే ఉంది.

suryachitramagazine@gmail.com



# హైదరాబాదులో వరుణ్‌తేజ్



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ వరుణ్‌తేజ్15, టాలెంటెడ్ డైరెక్టర్ మేర్లపాక గాంధీ డైరెక్షన్‌లో, యు.వి. క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై భారీ బడ్జెట్‌తో గ్రాండ్‌గా రూపొందుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగు హైదరాబాదులో శరవేగంగా జరుగుతోంది మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, ముఖ్య తారాగణం పాల్గొంటున్న ఈ కృషియల్ షెడ్యూల్లో చాలా ఇంపార్టెంట్ సీన్స్ చిత్రీకరిస్తున్నారు. ఈ సినిమా వరుణ్ కెరీర్‌లోనే వెరీ స్పెషల్, ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌గా ఉండబోతోంది. హారర్ కామెడీ, ఇండియన్ & కొరియన్ బ్యాక్డ్రాప్, యూనిక్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతోంది. ఇప్పటికే ఇండియా, విదేశాల్లో మూడు మేజర్ షెడ్యూల్స్ కంప్లీట్ చేసి, గ్రాండ్ విజువల్స్‌ని క్యాప్చర్ చేశారు. ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. 'తొలిప్రేమ' తర్వాత వరుణ్ థమన్ కాంబో మరో సారి అదరగొట్టే ఆల్బమ్ ఇవ్వబోతోంది. త్వరలోనే మేకర్స్ ఎక్సైటింగ్ అప్డేట్స్‌తో అలరించబోతున్నారు.

# రశ్మికకు బెస్ట్ యాక్టర్ అవార్డ్

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా నవంబర్ 7న హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్




మాట్లాడుతూ – నేను స్టూడెంట్‌గా హాస్టల్లో ఉండే రోజుల్లో ఈ స్టోరీ ఐడియా వచ్చింది. దాన్ని కొన్నేళ్ల క్రితం స్టోరీగా రాసుకున్నా. మీరు ఇప్పుడు ట్రైలర్‌లో ఏం చూశారో అదే సినిమా. ఇంటెన్స్ ఎమోషన్‌తో ఉంటుంది. రిలేషన్ షిప్ ట్రై చేయాలనుకునే వారు ఈ సినిమాకు బాగా కనెక్ట్ అవుతారు. అమ్మాయిలైనా, అబ్బాయిలైనా "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా చూసి ఆ ఎమోషన్‌తో బయటకు వస్తారు. మూవీ రియల్‌గా, రూటెడ్‌గా, ఇంటెన్స్‌గా, ఎమోషనల్‌గా ఉంటుంది. నా టీమ్ అందరూ ప్యాషనేట్‌గా వర్క్ చేశారు. హీరో దీక్షిత్, హీరోయిన్ రశ్మిక తమ పర్ ఫార్మెన్స్ తో కథకు లైఫ్ ఇచ్చారు. ఇలాంటి యాక్టర్స్ దొరకడం ఏ దర్శకుడికైనా అదృష్టమని చెప్పాలి. నేను మానిటర్ వెనకాల కూర్చుని వీళ్ల పర్ ఫార్మెన్స్ చూస్తూ ఎంజాయ్ చేశాను. ఈ సినిమాకు నేనే ఫస్ట్ ఆడియెన్ కావడం హ్యాపీగా ఉంది. సినిమాలో నేనూ ఒక రోల్ చేశాను. ఇది రెగ్యులర్ ఫార్మేట్ లవ్ స్టోరీ కాదు. జెన్యూన్‌గా ఒక కథ చెప్పాలని మేమంతా ప్రయత్నించాం. ఇలాంటి మూవీస్ కు మీ సపోర్ట్ కావాలి అన్నారు. నిర్మాత బన్నీ వాస్ మాట్లాడుతూ – "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా నేను చూశాను. చివరి 30 నిమిషాల సినిమాను మర్చిపోలేకపోతున్నాను. రశ్మిక మా గీతా ఆర్ట్స్ గీత. ఈ సినిమాలో తను అద్భుతంగా పర్ ఫార్మ్ చేసింది. ఈ సినిమా చూశాక దీక్షిత్ ను కూడా మర్చిపోలేము. థియేటర్స్‌లో కూర్చున్న అమ్మాయిల్లో 60 పర్సెంట్ ఈ కథకు బాగా కనెక్ట్ అవుతారు. ఇది మీరు బాగా కనెక్ట్ అయ్యే కథ. తమ గర్ల్ ఫ్రెండ్ తో ఈ సినిమాకు వెళ్లే అబ్బాయిలు జాగ్రత్తగా ఉండండి. ప్రొడ్యూసర్స్ విద్యా, ధీరజ్ ఈ చిత్రంతో మంచి పేరు తెచ్చుకుంటారు. వాళ్లకు అవార్డ్స్ కూడా వస్తాయి అన్నారు.

# ఎ కప్ ఆఫ్ టీ.. వాట్ హాపెండ్ ప్రమోషనల్ సాంగ్

గీతా సుబ్రమణ్యం ఫేమ్ మనోజ్ కృష్ణ తన్నీరు హీరోగా నటిస్తోన్న లేటెస్ట్ మూవీ ఎ కప్ ఆఫ్ టీ. నేటి యువతకు నచ్చే కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రం ద్వారా ఎఫ్పీ రోజర్స్, నిఖిత రావు దర్శకులుగా పరిచయమవుతున్నారు. ఆర్టిస్ట్ క్రియేషన్స్ పతాకంపై మనోజ్ కృష్ణ, నవీన్ కృష్ణ నిర్మించారు. జయ శ్రీ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ మూవీలో నటుడు రాకేష్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ మూవీ నుండి వాట్ హాపెండ్ అనే ప్రమోషనల్ సాంగ్‌ని రిలీజ్ చేశారు. డైస్ ఆర్ట్స్ ఫిల్మ్స్ ఈ ఈవెంట్‌ని గ్రాండ్‌గా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో... హీరో మనోజ్ మాట్లాడుతూ మా సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడానికి మేము ఎంచుకున్న



మార్గమే ఈ ప్రమోషనల్ సాంగ్..ఈ పాటతో మా సినిమాని ప్రమోట్ చేసి థియేటర్స్ వరకూ తీసుకెళ్లాలి అన్నదే మా టీమ్ ఉద్దేశ్యం..పెద్ద సినిమాల వల్ల చిన్న సినిమాలు ఎలా ఎఫెక్ట్ అవుతున్నాయి అన్నది ఈ పాటలో ఫన్నీగా చూపించే ప్రయత్నం చేశాం. ఈ సినిమా ఒక యంగ్‌స్టర్ జర్నీ..ఒక కాలేజ్ యువత జర్నీ ఎలా స్టార్ట్ అవుతుంది..అది ఎలా డీవియేట్ అవుతుంది దాని వల్ల వచ్చే పరిణామాలు ఏంటి అన్నది ఈ సినిమాలో చూపించాం. నేటి యువత తప్పక చూడాల్సిన సినిమా..డైరెక్టర్ ఎఫ్పీ రోజర్స్ గారు వచ్చి ఈ కథ చెప్పగానే చాలా నచ్చింది. గీత సుబ్రమణ్యం తర్వాత మళ్లీ నాకు అంత హై ఇచ్చిన ఫిల్మ్ ఇది. ఈ సినిమా మీద నేను, మా టీమ్ అందరం చాలా కాన్ఫిడెన్స్‌గా ఉన్నాం.



# చిరంజీవి వ్యక్తిత్వ హక్కులకు ఇంటరిమ్ ఇంజంక్షన్

హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి 26 సెప్టెంబర్ 2025 తేదీ నాటి I.A. No.6275 of 2025 in O.S. No.441 of 2025లో జారీ చేసిన ఉత్తర్వుల ద్వారా, ప్రముఖ నటుడు కొణిదెల చిరంజీవిగారికి అనుకూలంగా అడ్–ఇంటరిమ్ ఇంజంక్షన్ (మధ్యం తర ఉత్తర్వులు) మంజూరు చేసింది. ఈ ఉత్తర్వు ప్రకారం పిటిషన్‌లో పేరు పొందిన పలువురితోపాటు ఎవరైనా వ్యక్తి/ఏ సంస్థైనా, చిరంజీవి వ్యక్తిత్వ, ప్రచార హక్కులను ఉల్లంఘించే విధంగా ఆయన పేరు, ఫొటోలు, వాయిస్ తదితర గుర్తించదగిన లక్షణాలను అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగించడం నిషేధించబడింది. నలభై ఏళ్లకు పైగా చలనచిత్ర రంగంలో విశిష్ట సేవలందించి పద్మభూషణ్, పద్మవిభూషణ్ వంటి గౌరవాలందుకున్న చిరంజీవి గారు, తన పేరు/చిత్రం/ప్రసిద్ధ సినీ శీర్షికలను అనుమతి లేకుండా వాడుకోవడం, ఆన్‌లైన్ ప్లాట్‌ఫార్మ్స్ మొదలైన వేదికలపై వినియోగించడం, అలాగే కృత్రిమ మేధస్సు (AI) ద్వారా రూపాంతరం చేసిన (మార్ఫ్ చేసిన) చిత్రాలు, వీడియోలను ప్రచారం చేయడం ఆపేందుకు కోర్టు జోక్యం కోరారు. భారతీయ చలనచిత్ర రంగంలో అగ్ర హీరోగా, ఉన్నత వ్యక్తిత్వంగా చిరం జీవి స్థానాన్ని గుర్తిస్తూ, పేరుపెట్టి, చిత్రాలు తీసుకొని, వీడియో–మీమ్స్ చేసి, అనుమతి లేని విక్రయాలు మొదలైన చర్యల ద్వారా ప్రతివాదులు చేసిన ఉల్లంఘనలు ఆయన ఖ్యాతి, గౌరవానికి నష్టం కలిగిస్తున్నాయని ప్రస్తావించింది. ముఖ్యంగా డిజిటల్, ఎఐ వేదికల ద్వారా జరిగే వాణిజ్యపు దోపిడి, తప్పుడు ప్రతిరూపణ వల్ల అపరిమిత నష్టం సంభవించే ప్రమాదాన్ని కోర్టు గమనించింది. ఈ నిషేధాజ్ఞ ప్రకారం ప్రతివా దులు 1 నుంచి 33 వరకు మరియు ప్రతివాది 36 (జాన్ డో)ఎవరు అయినా సరేచిరంజీవి గారి పేరు, స్టేజ్ టైటిల్స్ (ఉదా: MEGA STAR, CHIRU, ANNAYYA), స్వరము, చిత్రం లేదా ఆయనకు మాత్రమే ప్రత్యేకమైన ఇతర వ్యక్తిత్వ లక్షణాలను ఏ రూపం లోనైనా, ఏ మాధ్యమంలోనైనా, వ్యక్తిగత లేదా వాణిజ్య లాభం కోసం నేరుగా గానీ పరోక్షంగా గానీ ఉపయోగించటం నుంచి వెంటనే నిరోధిం చబడుతున్నారు. అన్ని ప్రతివాదులకు తక్షణమే నోటీసులు జారీ చేయాలని కోర్టు ఆదేశించగా తదుపరి విచారణను 27 అక్టోబర్ 2025కు నిలిపివేసింది. ఈ విజయాన్ని సాధించడంలో అమూల్యమైన కృషి చేసిన ఎస్. నాగేశ్ రెడ్డి, అడ్వకేట్‌కి, వారి న్యాయ బృందానికి చిరంజీవి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. వారి పట్టుదల, వృత్తి నైపుణ్యం, సూక్ష్మ పరిశీలన ఈ మైలురాయి రక్షణ ఉత్తర్వు సాధనకు కీలకమయ్యాయి.

# జా-డ్రాపింగ్ ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్

చార్మింగ్ స్టార్ శర్వా తన 36వ మూవీ 'బైకర్'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. స్పోర్ట్స్ ఫ్యామిలీ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి అభిలాష్ కంకర దర్శకత్వం వహిస్తుండగా, ప్రతిష్టాత్మకమైన యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. దీపావళి సందర్భంగా విడుదలైన టైటిల్ ఫస్ట్ లుక్ పోస్టర్ తో సినిమా మీద భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ప్రొఫెషనల్ మోటార్‌సైకిల్ రేసర్ పాత్రలో కనిపించబోతున్న శర్వా తన పాత్ర కోసం జా-డ్రాపింగ్ ఫిజికల్



ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు. తాజాగా విడుదలైన ఫోటోషూట్ స్టిల్స్ లో ఆయన ఫిజిక్, కాన్ఫిడెన్స్ అంతా కలిపి కొత్త శర్వా ప్రజెంట్ చేశాయి. షర్ట్‌లెస్ లుక్స్‌లో షార్ప్ అబ్స్‌తో, ఫైరీ గేజ్‌తో రేసర్ స్పిరిట్‌ను అద్భుతంగా చూపించారు. శర్వా తన పాత్రకు సరిపడేలా లీన్ అండ్ అథ్లెటిక్ బాడీని తీర్చిదిద్దుకున్నారు. నెలల తరబడి వర్కౌట్స్, డైట్, డెడికేషన్ తో ట్రాన్స్‌ఫర్మేషన్ సాధించారు. ఇంత ఫిట్‌గా, ఎనర్జీగా శర్వా కనిపించడం అభిమానులకు పండుగలా మారింది. ఈ చిత్రంలో మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బ్రహ్మాజీ, అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకి సినిమాటోగ్రఫీకి జె. యువరాజ్, మ్యూజిక్‌కు జిబ్రాన్, అనిల్ కుమార్ పి ఎడిటర్. రాజీవన్ ప్రొడక్షన్ డిజైనర్. ఎ పన్నీర్ సెల్వం ఆర్ట్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు, ఎన్ సందీప్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. శర్వా కొత్త లుక్, కథ కాన్సెప్ట్, టాప్ టెక్నికల్ టీమ్ ఇవన్నీ కలసి 'బైకర్' సినిమాను ఒక థ్రిల్లింగ్ ఎమోషనల్ రైడ్ గా మార్చబోతున్నాయి. అభిమానులు ఇప్పుడు శర్వా కొత్త అవతార్ ని థియేటర్స్‌లో చూడటానికి ఎదురుచూస్తున్నారు.

# 'జటాధర' నుంచి జో లాలి జో సాంగ్



నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ అందించే ఈ పాన్–ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. హై–ఆక్టేన్ విజువల్స్, పౌరాణిక ఇతివృత్తాలతో ఈ చిత్రం గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది. ఇటివల రిలీజ్ అయిన టీజర్, ట్రైలర్ నేషనల్ వైడ్ గా వైరల్ అయ్యింది. 'సోల్ ఆఫ్ జటాధార, ధన పిశాచి సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. తాజాగా మేకర్స్ జో లాలి జో సాంగ్ రిలీజ్ చేశారు. రాజీవ్ రాజ్ ఈ పాటని అద్భుతమైన లాలి పాటగా కంపోజ్ చేశారు. శ్రీమాన్ కీర్తి లిరిక్స్, పావని వాసా, రాజీవ్ రాజ్ వోకల్స్ ఆకట్టుకున్నాయి. ఈ చిత్రంలో దివ్య ఖోస్లా, శిల్పా శిరోధ్కర్, ఇంద్రకృష్ణ, రవి ప్రకాష్, నవీన్ నేని, రోహిత్ పాఠక్, ఝాన్సీ, రాజీవ్ కనకాల, సుభలేఖ సుధాకర్‌తో పాటు ప్రముఖ నటులు కనిపించనున్నారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరు?ణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్‌హల్, నిఖిల్ నందా నిర్మించారు. అక్షయ్ కేజ్రీవాల్, కుస్సుమ్ అరోరా సహ నిర్మాతలుగా వ్యవహరించారు. దివ్యా విజయ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా, భావిని గోస్వామి సూపర్వైజింగ్ ప్రొడ్యూసర్‌గా ఉన్నారు. సినిమాకి పవర్ ఫుల్ సౌండ్‌స్కేప్‌ను జీ మ్యూజిక్ కో అందిస్తోంది.

# ఫ్రెష్ ఎమోషనల్ లవ్‌స్టోరీ దేవ్ పారు



ఏకే ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న దేవ్ పారు చిత్రం నుంచి ఈ రోజు నా ప్రాణమంత అనే పాట విడుదల అయింది. సింగర్ కాలభైరవ పాడిన ఈ పాట డైరెక్టర్ కృష్ణ చైతన్య చేతుల మీదుగా ఈ విడుదల అయింది. ఈ పాట ఆదిత్యమ్యూజిక్ లో శ్రోతలను ఆకట్టుకుంటుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. కాలభైరవతో కలిసి పనిచేశాను. ఈ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. సినిమా గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. దేవ్ పారు మూవీ ఒక ఫ్రెష్, ఎమోషనల్ లవ్ స్టోరీ అని యూత్‌ను ఆకట్టుకుంటుందని చెప్పారు. సినిమాకు అందరూ రిలేట్ అవుతారని చెప్పారు. పాట కూడా చాలా బాగుంది. ఆడియెన్స్ సపోర్ట్ తో సినిమా పెద్ద విజయం సాధిస్తుందని చెప్పారు. దర్శకుడు అంజి మాట్లాడుతూ, ఈ చిత్రం యూత్‌ను బాగా ఆకట్టుకుంటుందని, అఖిల్ రాజు దర్శకుడిగా గొప్ప భవిష్యత్తు ఉందని ప్రశంసించారు. అందరూ కొత్తవారే అయినప్పటికీ హీరో, హీరోయిన్‌లు అద్భుతంగా నటించారని, వారి మధ్య కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని అంజి గారు తెలిపారు. కెమెరామెన్ అశ్విన్ తక్కువ బడ్జెట్‌లోనూ అద్భుతమైన క్వాలిటీని అందించారని, మ్యూజిక్ డైరెక్టర్ అద్భుతమైన సంగీతాన్ని, ధ్రువ్ అద్భుతమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌ను అందించారని ప్రశంసించారు. ప్రొడ్యూసర్ అలీ గారి పాషన్ గురించి తెలుసని ఎప్పుడూ కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించడంలో ముందుంటారని, ఎటువంటి కాంప్రమైజ్ లేకుండా ఈ సినిమాను నిర్మించారని కొనియాడారు.

# పెళ్లి విషయంలో క్లారిటీ



మలయాళ ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి దశాబ్ద కాలం పూర్తి చేసుకుంది. 2015 సంవత్సరంలో మలయాళం మూవీ ప్రేమమ్‌తో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఈ అమ్మడు తక్కువ సమయంలో ఎక్కువ సినిమాలు చేసింది. కెరీర్ ఆరంభంలో ఈ అమ్మడు మలయాళ సినిమాలకే పరిమితం అవుతుందని అంతా అనుకున్నారు. కానీ లక్కీగా ఈ అమ్మడికి మొదటగా తమిళ్‌లో కోడి అనే సినిమాలో ఛాన్స్ దక్కింది. ఆ సినిమా తర్వాత తెలుగులో అ ఆ, ప్రేమమ్ సినిమాలో నటించడం ద్వారా టాలీవుడ్ ప్రేక్షకులకు చేరువ అయింది. టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన ఏడాదిలోనే మంచి స్టార్డం దక్కించుకుంది. అ ఆ సినిమాలో అనుపమ నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఆ సినిమా సూపర్ హిట్ కావడంతో అంతా ఆమెను అభిమానించడం మొదలు పెట్టారు, ఆ తర్వాత ప్రేమమ్ సినిమా ఆమె స్థాయిని మరింతగా పెంచేసింది. అరవింద్ ప్రేమమ్‌తో టాలీవుడ్‌లో ఎంట్రీ తెలుగులో ఈమె 2017లో చేసిన శతమానం భవతి సూపర్ హిట్ కావడంతో వెనక్కి తిరిగి చూసే అవకాశం రాలేదు. ఇప్పటికీ టాలీవుడ్, కోలీవుడ్, మలయాళం ఇలా అన్ని భాషల సినిమా ఇండస్ట్రీలోనూ సినిమాలు చేస్తూ బిజీ బిజీగా ఉంది. దక్షిణాదిన అన్ని భాషల్లో నటించిన హీరోయిన్‌గా అనుపమ పరమేశ్వరన్ నిలిచింది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం కావడంతో లేడీ ఓరియంటెడ్ సినిమాలకు సైతం ఈమెకు ఆఫర్లు వస్తున్నాయి. ఇటీవల ఈమె పరదా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలో మంచి కాన్సెప్ట్‌ను చూపించినా కమర్షియల్‌గా నిరాశ పరిచింది. అయినా కూడా ఈ అమ్మడి క్రేజ్ తగ్గలేదు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044